WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం, జులై 3, 2025 | సంపుటి - 21 | సంచిక 288 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

TV3 CHANNEL

మాజీ ప్రధాని షేక్ హసీనాకు

6నెలల జైలు

- కోర్టు ధిక్కరణ కేసులో..
- విధించిన అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్

2లో..

తెలంగాణలో విస్తారంగా వర్షాలు

అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

విపత్తు నిర్వహణ సంస్థ

పునర్వ్యవస్థీకరణ

- దేశానికి మోడల్‌గా తెలంగాణ డిజాస్టర్ మేనేజిమెంట్
- నదీపరివాహక ప్రాంత నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు
- రెవెన్యూ,సమాచార పౌరసంబంధాల శాఖమంత్రి పొంగులేటి

2లో..

హైదరాబాద్,జులై 2(నినాదం):

ప్రకృతి వైపరీత్యాలను సమర్థవంతంగా ఎదుర్కొని వీలైనంత వరకు ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగ కుండా ఉండేలా తెలంగాణ డిజాస్టర్ మేనేజిమెంట్ అథారి టీని బలోపేతం చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీని వాసరెడ్డి తెలిపారు. దేశానికి ఒక మోడల్‌గా ఉండేలా వ్యవస్థను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణా సంస్థ ను పునర్వ్య స్థీకరించినట్లు వెల్లడించారు.

ఇసుక క్వారీ వద్ద ఓవర్ లోడ్ చేస్తున్న కూలీలు

లోకల్ పేరిట ఇసుక దందా

- పది రోజులైనా లోడ్ చేస్తలేరు
- ప్రశ్నిస్తే బ్లాక్ లిస్టంటూ బెదిరిస్తుండ్లు
- పైసలిచ్చిన లోడింగ్‌లో ఆలస్యం చేస్తుండ్లు
- రోజుల తరబడి రోడ్లపైనే
- బెగ్లూర్ ఇసుక క్వారీ తీరుపై లారీ డ్రైవర్ల ఆవేదన
- మహదేవ్‌పూర్ బస్టాండ్ చౌరస్తాలో ధర్నా

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/మహాదేవ్‌పూర్ (నినాదం):

ఇసుక క్వారీల కాంట్రాక్టర్‌లు, నిర్వాహాకుల తీరు లారీ డ్రైవర్లకు శాపంగా మారుతోంది. క్వారీల నిర్వాహకులు సైతం మాఫియా తరహాలో ఇసుక దందాకు తెరలేపుతున్నారు. సుదూరప్రాంతాల నుంచి ఇసుక కోసం వచ్చిన లారీలను రోజుల తరబడి ఆపుతుండ టంతో డ్రైవర్ల గోస వినేవారే కరువ య్యారు. రోజుల తరబడి లారీల డ్రైవర్లు చెట్లు, పుట్ట కిందో కాలం వెల్ల దీయాల్సి వస్తోంది. జయశంకర్ భూపాలపల్లిజిల్లా మహాదేవ్‌పూర్ మండలం బెగ్లూర్ ఇసుక క్వారీ నిర్వహణ తీరుపై లారీ డ్రైవర్లు అసహనం వ్యక్తం చేస్తున్నారు. లోకల్ పేరుతో ఇసుక దందా చేస్తూ పది రోజులైనా లోడింగ్ చేయడం లేదంటూ లారీ డ్రైవర్లు ఏకంగా రోడ్డెక్కారు.

2లో..

10

రద్దీ ఉంటే రేట్లు

పెంచుకోవచ్చు

క్యాబ్ సంస్థలకు కేంద్రం పచ్చజెండా

యాప్ ఆధారంగా క్యాబ్ సర్వీసులు అందిస్తున్న ఉబర్ , ఓలా వంటి సంస్థలకు కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పింది. రద్దీ ఉంటే రేట్లు పెంచు కునేలా వెసులుబాటు కల్పించింది. ఈమేరకు మోటార్ వెహికిల్ అగ్రిగేటర్ గైడ్‌లైన్స్‌ను కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ జారీ చేసింది.కొత్త నిబంధనల ప్రకారం నామమాత్రంగా రద్దీ ఉన్న సమయాల్లో బేస్ ఛార్జీల్లో సగం సర్‌ఛార్జీ కింద పెంచుకు నేందుకు వీలు కల్పించింది. అలాగే ఒకవేళ రద్దీ విపరీతంగా ఉంటే 200 శాతం పెంచుకు నేందుకు అనుమతిచ్చింది. అంతకుముందు ఈ వెలుసుబాటు 150 శాతంగా ఉండేది. ఇక, మూడు కిలోమీటర్ల లోపు ప్రయాణానికి ఎలాంటి అదనపు ఛార్జీలు విధించకూడదన్న షరతు విధించింది.

డిమాండ్‌కు అనుగుణంగా పంటలకు

ప్రోత్సాహం ఏదీ

- వ్యవసాయానుబంధ రంగాలకు దక్కని ఊరట
- నిపుణుల సలహాలు పట్టించుకోని పాలకులు

దేశంలో వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలను అభివృద్ధి చేయ లేనంతకాలం ఈ దేశం ఆర్థికంగా పురోగమించదని నిపుణులు పదేపదే సూచిస్తున్నా..అందుకు అను గుణంగా అడుగులు వేయడం లేదు. వ్యవసా యాధారిత పరిశ్రమలను ప్రోత్సహించాలన్న సూచనలు పెడచెవిన పెడుతున్నారు. ఈ క్రమంలో వ్యవసాయానుబంధ రంగాలను బలోపేతం చేయడం మినహా మరో గత్యంతరం లేదు.

4లో..

డ్రాపవుట్స్ తగ్గాలి

ప్రతి విద్యార్థి ఇంటర్ పూర్తి చేయగలగాలి

- డ్రాపవుట్స్‌కు గల కారణాలను పరిశీలించండి
- చాకలి ఐలమ్మ వర్సిటీ నిర్మాణ టెండర్లు త్వరగా ఖరారు
- విద్యాశాఖపై సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,జులై 2(నినాదం):

పదో తరగతిలో ఉత్తీర్ణులైన ప్రతి ఒక్క విద్యార్థి తప్పనిసరిగా ఇంటర్మీడియట్ పూర్తి చేసేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పదో తరగతిలో పెద్ద సంఖ్యలో ఉత్తీర్ణత కనిపి స్తోందని ఇంటర్మీడియట్ పూర్తయ్యే సరికి ఆ సంఖ్య గణనీయంగా తగ్గిపోవడానికి గల సమ స్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. విద్యా శాఖపై కమాండ్ కంట్రోల్‌లో ముఖ్యమంత్రి ఏ.రే వంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహిం చారు. విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ దశ కీలకమైనందున..

మృతుల కుటుంబాలకు కోటి పరిహారం

- అన్ని బీమా క్లెయిమ్‌లు అందిస్తాం
- క్షతగాత్రుల వైద్య ఖర్చుల బాధ్యత మాదే
- 40 మంది మృతి.. 33మందికి గాయాలు
- ప్రభుత్వ దర్యాప్తుకు పూర్తిగా సహకరిస్తాం
- కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ప్రకటన

2లో..

తెలంగాణ రైజింగ్ 2047

విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నాం

- హెల్త్ టూరిజం హబ్‌గా హైదరాబాద్ అభివృద్ధి
- కార్పోరేట్ ఆస్పత్రులతో పోటీగా ప్రభుత్వాసుపత్రులు
- బంజారాహిల్స్‌లో ఎఐజి ఆస్పత్రిని ప్రారంభించిన సిఎం
- నాగేశ్వర్ వైద్య సేవలకు అభినందన

2లో..

మరోమారు పాశమైలారానికి..

మంత్రి దామోదర, మీనాక్షి, మహేశ్ కుమార్ గౌడ్‌ల రాక

మంత్రిని నిలదీసిన బాధిత కుటుంబాలు

సంగారెడ్డి,జులై2(నినాదం):

సిగాచి పరిశ్రమ వద్దకు చేరుకున్న మంత్రి దామోదర రాజనర్సింహను బాధితులు నిలదీసారు. ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి బుధవారం ఉదయం ఘటనా స్థలికి చేరుకున్నారు. మంత్రి వెంట తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరా జన్, పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, జగ్గారెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా ప్రమాద స్థలిని వారు పరిశీలించారు. అయితే అధికారుల ముందు బాధితుల బంధువులు ఆందోళనకు దిగారు. మంత్రి దామోదరతో బాధితులు వాగ్వాదానికి దిగారు. మూడు రోజులైనా తమ వారి ఆచూకీ చెప్పడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

▸▸తరువాయి2లో

వరుస గుండెపోటు మరణాలు

- కోవిడ్ వ్యాక్సిన్లతో సంబంధం లేదు
- పరిశోధనల వివరాలు వెల్లడించిన ఆరోగ్య మంత్రిత్వ శాఖ

4లో..

టిబెట్ బౌద్ధగురువు ఎంపికలో చైనా జోక్యం

సహించచం

- తన వారసత్వం కొనసాగాలా లేదా అన్నది ప్రజలే నిర్ణయిస్తారు
- సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన దలైలామా

51 మంది దుర్మరణం

హిమాచల్‌లో భారీ వర్షాలు

ఉధృతంగా ప్రవహిస్తున్న బియాస్ నది

2లో..

అసెంబ్లీలో మేం చర్చకు సిద్ధం..

మీరు సిద్ధమా..?

బనకచర్లపై దుష్ప్రచారాలు ఆపండి

సిఎం రేవంత్‌కు బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు సవాల్

పంపుసెట్లకు ఉచితంగా సౌర విద్యుత్

- ప్రతి ఇంట్లో సౌర విద్యుత్ ఏర్పాటుకు చర్యలు
- రాయలసీమ హార్టికల్చర్ హబ్‌గా కుప్పం నియోజకవర్గం
- స్వర్ణ కుప్పంలో భాగంగా రూ.1292.74 కోట్ల అభివృద్ధి పనులు
- తుమ్మిశల ప్రజావేదికలో సీఎం చంద్రబాబు నాయుడు

5లో..

జైలునుంచి విడుదలైన వంశీ

- బెయిల్ రద్దు చేయాలని సుప్రీంలో పిటిషన్
- ప్రభుత్వ వాదనను తోసిపుచ్చిన సుప్రీం

మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీ విడుదలయ్యారు. బుధవారం విజయవాడ జైలు నుంచి వంశీ విడుదల అయ్యారు. నకిలీ ఇళ్లపట్టాల కేసులో వంశీకి నూజివీడు కోర్టు బెయిల్ మంజూరు చేసింది.

5లో..

ఏపీ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిన జగన్

ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు

5లో..

తమిళనాడులో పవన్‌పై కేసు

మండిపడ్డ బిజెపి అధ్యక్షుడు మాధవ్

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, బీజేపీ నేతలపై తమిళ నాడులో కేసు పెట్టడం మురుగన్‌పై దాడిగా భావి స్తామని ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. పవన్ కల్యాణ్, బీజేపీ నేతలపై తమిళనాడు ప్రభుత్వం కేసు పెట్టడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ క్రమంలో తమిళనాడు ప్రభుత్వంపై మాధవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

విపత్తు నిర్వహణ సంస్థ పునర్వ్యవస్థీకరణ

ఈ సంస్థకు గౌరవ ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా ఉంటారని ఇందులో రెవెన్యూ, హోమ్, ఆర్థిక, వైద్య ఆరోగ్యం, భారీ నీటిపారుదల, రహదారులు భవనాలు, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రులు సభ్యులుగానూ, చీఫ్ సెక్రటరీ మెంబర్ కన్వీనర్‌గాను, రెవెన్యూశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ప్రత్యేక ఆహ్వానితునిగా ఉంటారని తెలిపారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో గోదావరి మరియు కృష్ణా నదీ పరివాహక జిల్లాల్లో వరద నిర్వహణపై ఆయా జిల్లాల కలెక్టర్లు , ఇతర ఉన్నతాధికారులతో చీఫ్ సెక్‌లటరీ కె. రామకృష్ణారావు, విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ 'వాతావరణ మార్పుల వల్ల ఆకస్మికంగా వచ్చే వరదలు, వర్షాల సమాచారాన్ని ఐఎండీతో సమన్వయం చేసుకొని శాస్త్రీయంగా విశ్లేషించుకొని ఎప్పటికప్పుడు పై స్థాయి నుంచి కింది స్థాయి వరకు అందించేలా వ్యవస్థను రూపొందించుకోవాలి. సమాచార వ్యవస్థ మరింత బలోపేతం కావాలని అన్నారు. రాష్ట్ర స్థాయిలో వర్షాలు, వరదలకు సంబంధం ఉన్న ఇరిగేషన్, విద్యుత్, హెల్త్, వ్యవసాయం, పోలీస్, రవాణా తదితర విభాగాలకు

ప్రత్యేక నోడల్ అధికారులను నియమిస్తున్నాం. ప్రకృతి వైపరీత్యాలను మనం అడ్డుకోలేం కానీ వాటి ప్రభావాన్ని తగ్గించడానికి ముందస్తుగా పటిష్టమైన చర్యలు తీసుకుంటే నష్టాన్ని వీలైనంతవరకు తగ్గించగలుగుతాం. ప్రధానంగా కృష్ణా గోదావరి పరీవాహక ప్రాంతాల అధికార యంత్రాంగం వరద ముంపును ముందుగానే గుర్తించి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి. దీనివలన మనం నష్టాన్ని తగ్గించినవారమవుతాం అన్నారు.నదీపరివాహక ప్రాంతాల్లో ఏ మేరకు వరద ఉధృతి వస్తే ఏఏ గ్రామాలు ముంపునకు గురౌతాయోనన్న సమాచారాన్ని నీటిపారుదల శాఖ ముందుగానే అందించాలి. ఇతర రాష్ట్రాలలో వచ్చే వరద వివరాలు, స్థానికంగా పడిన వర్షం వివరాలు, ఎంత నీటిని విడుదల చే?స్తారనే విషయాలు సవివరంగా ఉండాలి. నదీ పరివాహక ప్రాంతాల్లోని నివాసితులను వరదలు వచ్చిన ప్రతిసారీ సురక్షిత ప్రాంతాలకు తరలించడం కంటే వారికి శాశ్వత నివాసం కల్పించాలి. ఇందుకు సంబంధించి నివాసితుల వివరాలను గుర్తిస్తే అదనపు కోటా కింద ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇస్తామని తెలిపారు. భారీ వర్షాలు, వరదల సమయంలో వాగుల్లో వంకల్లో చెరువుల్లో చిక్కుకున్నవారిని రక్షించడానికి ఎయిర్ లిఫ్ట్ మెకానిజాన్ని సిద్ధం చేసుకోవాలి. ఈ ఎయిర్ లిఫ్ట్ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల గత ఏడాది నా నియోజకవర్గం పాలేరులో చిక్కుకున్న బాధితులను రక్షించుకోలేకపోయానని ఈ సందర్భంగా మంత్రిగారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎయిర్ లిఫ్ట్ మెకానిజం ఏవిధంగా ఉండాలి, విపత్తు సంభవించిన ప్రాంతానికి ఏవిధంగా చేరుకోవాలి వంటి అంశాలపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, సెక్రటరీ శివశంకర్, అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ నాగిరెడ్డి, హైడ్రా కమీషనర్ రంగనాథ్, పంచాయితీరాజ్ కమీషనర్ సృజన, సిపిడిసిఎల్ డైరెక్టర్ ముష్రాఫ్ అలీ, వ్యవసాయ సహకార శాఖ డైరెక్టర్ బి. గోపి. ఐఎండీ అధికారిణి నాగరత్నం. సివిల్ సప్లయిస్ డైరెక్టర్ ముజముల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీలో మేం చర్చకు సిద్ధం..
మీరు సిద్ధమా..?

హైదరాబాద్,జులై2(నినాదం):

బనకచర్లపై అసెంబ్లీలో చర్చకు తాము రెడీ.. సీఎం రేవంత్‌రెడ్డి సిద్ధమా అని బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావుసవాల్ విసిరారు. బనకచర్లపై అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డిని నిలదీస్తామని అన్నారు. బుధవారం తెలంగాణభవన్‌లో హరీష్‌రావు మీడియాతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. . అసెంబ్లీలో బనకచర్లపై చర్చ జరుగుతున్నప్పుడు తమ మైక్ కట్ చేయకూడదని కోరారు. రేవంత్‌రెడ్డి తెలంగాణ ఉద్యమ ద్రోహి.. సీఎం హోదాలోనూ రేవంత్‌రెడ్డి తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. రేవంత్‌రెడ్డి తెలంగాణకు పట్టిన అబద్దాల వైరస్ అని మాజీ మంత్రి హరీష్‌రావు ఎద్దేవా చేశారు. బయట వారికి సద్దులు కడుతూ.. ఇంటి మనిషి కేసీఆర్‌పై నిందలు వేస్తున్నారని ధ్వజమెత్తారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ .. హైదరాబాద్‌లో కాకుండా అమరావతి నుంచి ఇచ్చినట్లుందని విమర్శించారు. ఉత్తమ్ పీపీటీ.. ఏపీ సీఎం చంద్రబాబు తయారు చేశాడా అనే అనుమానం కలుగుతోందని అన్నారు. చంద్రబాబు తెలంగాణ ప్రాజెక్టలను అడ్డుకున్న విషయాన్ని పీపీటీలో ఎందుకు చూపించలేదని ప్రశ్నించారు. అహంకారంతో మాట్లాడితే.. రేవంత్‌ను ప్రజలు పాతాళానికి తొక్కుతారని హెచ్చరించారు. తెలుగుదేశం, చంద్రబాబుతో ఉన్న అనుబంధాన్ని రేవంత్‌రెడ్డి ఇంకా మర్చిపోలేకపోతున్నారని విమర్శించారు మాజీ మంత్రి హరీష్‌రావు. విభజన హామీల ముసుగులో ప్రజాభవన్ వేదికగా బనకచర్ల ఒప్పందం కుదిరిందని, ప్రజాభవన్ వేదికగా 2024 జులై 6వ తేదీన రేవంత్ తెలంగాణకు మరణశాసనం రాశారని మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపణలు చేశారు. సెప్టెంబర్ 23వ తేదీన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీసమేతంగా బెజవాడ పోయి బజ్జీలు

డ్రాపవుట్స్ తగ్గాలి..

ఆ దశలో విద్యార్థికి సరైన మార్గదర్శకత్వం లభించాల్సిన అవసరం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. ఇతర రాష్ట్రాల్లో 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఉంటుందని.. అక్కడ డ్రాపౌట్స్ సంఖ్య తక్కువగా ఉందని అధికారులు సీఎంకు తెలియజేశారు. ఇంటర్మీడియట్ వేరుగా.. 12వ తరగతి వరకు పాఠశాలలు ఉన్న రాష్ట్రాల్లో అధికారులు అధ్యయనం చేసి ఈ విధానంపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ విషయంలో విద్యా కమిషన్, ఆ విభాగంలో పని చేసే ఎన్జీవోలు, పౌర సమాజం సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకోవాలని సీఎం సూచించారు. ఇంటర్మీడియట్ విద్య మెరుగుకు అన్ని దశల్లో చర్చించి శాసనసభలోనూ చర్చకు పెడతామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇంటర్మీడియట్‌లో విద్యార్థుల చేరికతో పాటు వారి హాజరుపైనా దృష్టిపెట్టాలన్నారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్స్ స్కూళ్ల నమూనాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. ప్రతి పాఠశాల ఆవరణలో భారీ జాతీయ జెండా ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. పాఠశాలల నిర్మాణం ప్రక్రియను వేగవంతం చేయాలని , నిర్మాణాల ప్రగతిపై ప్రతి వారం తనకు నివేదిక సమర్పించాలని సీఎం అధికారులను ఆదేశించారు. ప్రతి నియోజకవర్గంలో బాలురకు ఒకటి, బాలికలకు ఒకటి యంగ్ ఇండియా రెసిడెన్షియల్స్ స్కూళ్ల నిర్మాణాలను చేపడతామన్నారు. ఇప్పటికే ఒక్కో పాఠశాలకు సంబంధించి స్థల సేకరణ పూర్తయినందున, రెండో పాఠశాలకు సంబంధించిన స్థల గుర్తింపు, సేకరణ ప్రక్రియపై దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయం నిర్మాణ నమూనాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. పలు మార్పులను సూచించారు. సాధ్యమైనంత త్వరగా టెండర్ల ప్రక్రియను పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, విద్యా శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిత, జేఎన్టీయూ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్
రూపొందిస్తున్నాం

రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వ ఆసుపత్రులు నిర్మాణంలో ఉన్నాయని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులతో పోటీపడి ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం అందిస్తామని స్పష్టంచేశారు .ఒకప్పుడు ఉన్న ఫ్యామిలీ డాక్టర్ వ్యవస్థపోయి ఇప్పుడు స్పెషలిస్ట్ డాక్టర్స్ రోజులు వచ్చాయన్నారు. హెల్త్ ప్రొఫైల్ క్రియేట్ చేయడం ద్వారా దీన్ని బ్రేక్ చేయొచ్చని సీఎం అన్నారు. ప్రపంచ దేశాలతో పోటీ పడగలుగుతున్నామని చెప్పడానికే మిస్ వరల్డ్ పార్టిసిపెంట్స్‌కు ఏఐజీ హాస్పిటల్ విజిట్ లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. నగరంలోని బంజారాహిల్స్‌లో ఏఐజీ ఆస్పత్రిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. నగర ప్రజలకు రెండో అతిపెద్ద హాస్పిటల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినందుకు డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని అభినందించారు. హైదరాబాద్, తెలంగాణకు నాగేశ్వర్ రెడ్డి గొప్ప పేరు తీసుకొచ్చారని.. ఆయన సేవలను గుర్తించి కేంద్రప్రభుత్వం పద్మవిభూషణ్ ఇచ్చిందని తెలిపారు. నాగేశ్వర్ రెడ్డి భారతరత్నకు అర్హులన్నారు. ఆయనకు భారతరత్న వచ్చేలా తెలంగాణ నుంచి తన వంతు ప్రయత్నం చేస్తానని చెప్పారు. 66 దేశాల నుంచి పేషంట్స్ ఏఐజీ ఆసుపత్రిలో చికిత్సకు వస్తున్నారని ఇది గర్వకారణమన్నారు. ఇకపోతే గోశామహల్ లో నూతన ఉస్మానియా ఆసుపత్రిని నిర్మించబోతున్నామని.. పనులు కూడా ప్రారంభమయ్యాయని అన్నారు. నిర్మాణంలో ఉన్న వివిధ ఆసుపత్రులు పూర్తయితే మొత్తం 7 వేల పడకలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నామని.. అందులో హెల్త్ టూరిజం ఒక చాప్టర్‌గా ఉంటుందని సీఎం తెలిపారు. హైదరాబాద్‌ను హెల్త్ టూరిజం హబ్‌గా మార్చేందుకు ప్రయత్నిస్తున్నామని.. అందులో భాగంగానే డాక్టర్ నోరి దత్తాత్రేయుడిని క్యాన్సర్ కేర్ సలహాదారుడిగా నియమించామన్నారు. తెలంగాణ రాష్ట్రం చేపట్టే ప్రణాళికలో డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని కూడా భాగస్వాములు కావాల్సిందిగా ముఖ్యమంత్రి కోరారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 10 లక్షల వరకు ప్రభుత్వం పేదలకు ఉచిత వైద్యం అందిస్తోందన్నారు. సమస్య రాకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాల్సిన అవసరం ఉందని.. ఇందుకు సరైన విధానంతో ముందుకు వెళుతున్నామని వెల్లడించారు.

మృతుల కుటుంబాలకు కోటి పరిహారం

సంగారెడ్డి :

పాశమైలారంలో జరిగిన ప్రమాదంపై సిగాచీ కంపెనీ స్పందించింది. పరిశ్రమలో పేలుడు కారణంగా 40 మంది మృతి చెందారని, మరో 33 మంది గాయపడినట్లు పేర్కొంది. మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ప్రమాదంలో గాయపడిన వారికి పూర్తి వైద్యం అందిస్తామని, అన్ని బీమా క్లెయిమ్ ఇస్తామని స్పష్టం చేసింది. బాధిత కుటుంబాలకు అన్నివిధాలా అండగా ఉంటామని సిగాచీ కంపెనీ హామీ ఇచ్చింది. ఈ మేరకు సిగాచీ తరఫున కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ఓ ప్రకటన విడుదల చేశారు. 'ప్రమాదంలో 40 మంది మృతి చెందారు. 33 మందికి గాయాలయ్యాయి. మృతుల కుటుంబాలకు పరిశ్రమ నుంచి కోటి పరిహారంతో పాటు అన్ని రకాల బీమా క్లెయిమ్ చెల్లిస్తాం. గాయపడ్డ వారికి పూర్తి వైద్యం అందిస్తాం. బాధిత కుటుంబాలకు

అండగా ఉంటాం. పరిశ్రమ ప్రమాదంపై నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌కి లేఖ రాశాం. మూడు నెలల పాటు కంపెనీ కార్యకలాపాలు మూసివేస్తున్నాం. ప్రమాదానికి రియాక్టర్ పేలుడు కారణం కాదు. ప్రమాదంపై తెలంగాణ ప్రభుత్వం దర్యాప్తు చేస్తుంది. ప్రభుత్వం దర్యాప్తు నివేదిక కోసం వేచి చూస్తున్నాం' అని సిగాచీ కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రమాదం ఘటనకు సంబంధించి దర్యాప్తుకు సహకరిస్తామని.. నిబంధనలు పాటిస్తాం అని ప్రకటనలో తెలిపింది. ప్రమాదంలో గాయపడిన వారికి సాయం చేయటంతో పాటు వారి కుటుంబాలకు పునరావాసం కల్పిస్తామని వివేక్ కుమార్ పేర్కొన్నారు. 35 ఏళ్లలో ఎలాంటి ప్రమాదం జరగలేదని.. ఇది ఘోర ప్రమాదని పేర్కొన్నారు. 3 నెలల పాటు కంపెనీని తాత్కాలికంగా మూసివేస్తున్నా ప్రకటించారు. కంపెనీని పదేళ్ల క్రితం ఎలాంగో గౌడకు లీజుకు ఇచ్చామని.. కంపెనీ బాధ్యతలు ఆయనే చూస్తున్నారని తెలిపారు. పేలుడు ఘటనలో ఎలాంగో గౌడ చనిపోవటంతో వివరాలు తెలియడం లేదని తెలిపారు. ప్రమాదంపై స్టాక్ ఎక్స్ఛేంజ్ కు సమాచారం ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఇక సిగాచి కంపెనీపై 4 సెక్షన్ల కింద కేసు నమోదైంది. కంపెనీ ఉద్యోగి యశ్వంత్ ఇచ్చిన కంప్లెంట్ తో కేసు నమోదయ్యింది. కంపెనీలో వాడుతున్న పాత మిషనరీ కారణంగా పేలుడు సంభవించినట్లు ఎఫ్ఐఆర్ లో పోలీసులు పేర్కొన్నారు.

మేడారం సమ్మక్క జాతర తేదీలు ఖరారు

జనవరి 28 నుంచి 31 వరకు నాలుగు రోజుల జాతర

ములుగు : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతల మహా జాతర తేదీలు ఖరారయ్యాయి. మేడారం మహా జాతర 2026 తేదీలను కోయ పూజారులు ప్రకటించారు. 2026 జనవరి 28 నుంచి 31 వరకు జాతర జరుగనుంది.మేడారంలో 2026లో నిర్వహించే శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతర తేదీలను పూజారులు ఖరారు చేశారు. జాతర తేదీలను పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు ప్రకటించారు. బుధవారం మేడారంలోని ఎండోన్‌మెంట్ కార్యాలయంలో పూజారులు, పుర ప్రజలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు మాట్లాడారు.2026 జనవరి 28వ తేదీ నుంచి మేడారం జాతర ప్రారంభం అవుతుందని తెలిపారు. 28న బుధవారం సాయంత్రం కన్నెపల్లి నుండి సారలమ్మ, పూనుగొండ్ల నుండి పగిడిద్దరాజు, కొండాయి నుండి గోవిందరాజులను గద్దెలపైకి తీసుకొస్తారని, జనవరి 29వ సాయంత్రం చిలుకలగుట్ట నుండి సమ్మక్క తల్లిని గద్దె మీదకు తీసుకొస్తారని తెలిపారు.

లోకల్ పేరిట ఇసుక దందా

మహాదేవ్‌పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో బుధవారం లారీ డ్రైవర్లుధర్నాకు దిగారు.

పది రోజులైనా లోడింగ్ చేయట్లే..

పది రోజులైనా మా లారీలకు లోడ్ చేయకుండా నాన్న ఇబ్బందులు పెడుతున్నారని, లోకల్ లారీల పేరిట దందా నిర్వహిస్తూ తమ లారీలకు లోడింగ్ చేయడం లేదని పలువురు లారీ డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేంటని ప్రశ్నిస్తే తమ లారీలను బ్లాక్ లిస్టులో పెడతామని బెదిరిస్తున్నారని, లోకల్ లారీల ద్వారానే ఇసుక రవాణా చేసుకుంటే ఆన్లైన్లో క్వాంటిటీ ఎందుకు పెడుతున్నారని లోకల్ లారీలకే ప్రాధాన్యత ఇచ్చి ఆ లారీల ద్వారానే ఇసుక రవాణా చేస్తే అయిపోయేది కదా అని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

రెండు వేలు ఇచ్చినా..

క్వారీ యజమానుల లారీలు ఉంటే అర్ధరాత్రి 12, 1:00 వరకు ఓవర్ లోడ్ చేసి లారీలను తరలించుకుంటున్నారని అదే మా లారీలు పాసింగ్ లోడ్ చేయడానికి రూ.2వేల నుండి రూ.2500 వరకు లోడింగ్ చార్జ్ ఇచ్చిన కూడా తమకు లోడింగ్ చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని లారీ డ్రైవర్లు ఆరోపించారు. టీజీఎండిసి పిఓ కు ఫోన్ చేస్తే కనీసం రెస్పాన్స్ కూడా ఇవ్వడం లేదని సిబ్బందిని ప్రశ్నిస్తే వర్షం పడుతుందని, రెండు మూడు రోజులు ఆగండి అంటూ బుకాయిస్తున్నారని తెలిపారు. కనీసం మా బాధలు పట్టించుకునేవారు ఎవరూ లేకపోవడంతో మహాదేవపూర్ ప్రధాన కూడలి వద్ద ధర్నాకు దిగామని ఇప్పటికైనా మా బాధలు పరిష్కరించాలని వారు కోరారు.

లోకల్ లారీలకే లోడింగ్..

లోకల్ లారీలకు లోడింగ్ చేస్తూ సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన లారీలు మాత్రం పది రోజులుగా పడిగాపులు కాస్తున్నాయి. లోకల్ లారీలతోపాటు, ఓవర్ లోడ్ ఉంటే రాత్రి 12 నుండి 1:00 వరకు లోడింగ్ చేస్తున్నారని, ఇతర లారీలకు రాత్రి 9 గంటల వరకే లోడింగ్ చేసి టైం అయిపోయిందంటూనే అర్ధరాత్రి వరకు ఓవర్ లోడ్ లారీలకు లోడింగ్ చేసి పంపిస్తున్నారని డ్రైవర్లు ఆరోపిస్తున్నారు.

క్వారీల వద్ద బెదిరింపులు..

తాము లోకల్ అంటూ ఇసుక క్వారీల వద్ద ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన లారీ డ్రైవర్‌లకు బెదిరింపు మొదలైనట్లు పలువురు ఆరోపిస్తున్నారు. లారీకి 1000 రూపాయల చొప్పున వసూలు చేస్తూ కొంతమంది వ్యక్తులు లోకల్ దందా నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. ఎవరైనా ప్రశ్నిస్తే నీ అంతు చూస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని డ్రైవర్లు ఆరోపిస్తున్నారు.

పిఓ ఎక్కడుంటాడో తెలియదు..

టీజీఎండిసి పిఓ ఎక్కడుంటాడో తెలియని పరిస్థితి నెలకొంది. కనీసం ఫోన్ చేస్తే కూడా అందుబాటులోకి రావడం లేదు. లోడింగ్ ఎప్పుడు చేస్తారో, ఎప్పుడు బందు చేస్తారో కూడా తెలియదని కనీసం లోడింగ్ వివరాలు

కూడా తెలియకుండా టీజీఎండిసి అధికారులు వ్యవహరిస్తున్న తీరు నాన్న ఇబ్బందులకు గురి చేస్తుందని లారీ డ్రైవర్లు వాపోతున్నారు. అధికారికి ఫోన్ చేస్తే తమ నెంబర్‌లను బ్లాక్ లిస్టులో పెడుతున్నాడని కొంచమైనా రెస్పాన్స్ ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందంటూ డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విషయం తెలుసుకున్న మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ పి ఓ తో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానంటూ లారీ డ్రైవర్లకు తెలుపటంతో డ్రైవర్లు ఆందోళన విరమించారు.

మాజీ ప్రధాని షేక్ హసీనాకు 6నెలల జైలు

ఢాకా, నినాదం:

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు కోర్టు ధిక్కరణ కేసులో అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ 6 నెలల జైలుశిక్ష విధించింది. ఐసీటీ ఛైర్మన్ జస్టిస్ ఎండీ గోలం మోర్టుజా మొజుందార్ నేతృత్వంలో త్రిసభ్య ధర్మాసనం ఈ తీర్పును వెలువరించినట్టు 'ఢాకా ట్రిబ్యూన్' తెలిపింది. సుమారు ఏడాది క్రితం రిజర్వేషన్లకు వ్యతిరేకంగా చోటుచేసుకున్న ఆందోళనల నేపథ్యంలో షేక్ హసీనా పదవీచ్యుతురాలయ్యారు. వెంటనే దేశం వదిలి పెట్టి భారతదేశంలో ఆశ్రయం పొందుతున్నారు. ఢాకా కేంద్రంగా ఉన్న ఇంటర్నేషనల్ క్రైమ్ ట్రిబ్యునల్ షేక్ హసీనాకు గత జూన్‌లో అరెస్టు వారెంట్ చేసింది. బంగ్లాలోని తాత్కాలిక ప్రభుత్వం సైతం షేక్ హసీనాను రప్పించే ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలో షేక్ హసీనాకు కోర్టు ధిక్కరణ కింద ఐసిటీ 6 నెలల జైలు శిక్ష విధించింది. బంగ్లా నుంచి పారిపోయిన 11 నెల తర్వాత హసీనాకు ఒక కేసులో జైలుశిక్ష పడటం ఇదే మొదటిసారి. కాగా, ఇదే కేసులో హసీనాతో పాటు గోవిందగంజ్‌కు చెందిన రాజకీయ నేత షకీల్ అకాండ్ బుల్బుల్‌కు కూడా ట్రిబ్యునల్ రెండు నెలల జైలుశిక్ష విధించింది. బంగ్లాదేశ్‌లో రాజకీయ అనిశ్చితి, ఆందోళనలు పతాక స్థాయికి చేరుకోవడంతో 2024 ఆగస్టు 5న షేక్ హసీనా ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేసారు. ఢాకాలోని అధికార నివాసాన్ని ఖాళీ చేసి దేశం వదిలిపెట్టారు. అనంతరం క్రమంలో ఆమె న్యూఢల్లీ చేరుకున్నారు. సురక్షిత ప్రాంతంలో ప్రస్తుతం ఆశ్రయం పొందుతున్నారు. స్వదేశంలో రిజర్వేషన్ ఆందోళనలు చెలరేగడం, ఆ తర్వాత జరిగిన అల్లర్లలో 1,400 మంది ప్రాణాలు కోల్పోయారని షేక్ హసీనాపై నేరాభియోగాలు నమోదయ్యాయి. అయితే తనపై వచ్చిన ఆరోపణలను షేక్ హసీనా తోసిపుచ్చారు.

తెలంగాణలో విస్తారంగా వర్షాలు

హైదరాబాద్ :

తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రెండురోజులు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయి. కొన్ని జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం సైతం పడనుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది. రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో మంగళవారం ఉదయం నుంచి వర్షం కురుస్తోంది. విత్తనాలు వేసి వర్షం కోసం వేయి కళ్లతో ఎదురుచూస్తున్న రైతులకు ఇది శుభవార్త అనే చెప్పాలి. ఆదిలాబాద్, మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఈరోజు వర్షాలు కురవనున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో గంటకు 30-40 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు కూడా వీయనున్నాయి. హైదరాబాద్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం పడనుంది. రాష్ట్రంలో ఉరుములతో కూడిన వర్షం పడనున్న నేపథ్యంలో జనాలు జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిశాయి. మంగళవారం మహబూబాబాద్ జిల్లా గార్లలో 85.3 మిమీ వర్షం కురిసింది. భద్రాద్రి జిల్లా బుర్గంపహాడ్‌లో 72.3 మిమీ, ఖమ్మం జిల్లా సింగరేణి ప్రాంతంలో 62 మిమీ వర్షం పడిరది. జీహెచ్ఎంసీ పరిధిలోని సెంట్రల్ / సౌత్ సిటీలో మోస్తరు వర్షాలు నమోదయ్యాయి. షేక్‌పేట 43.8 మిమీ, బంజారాహిల్స్ 43 మిమీ, ఖైరతాబాద్ 40 మిమీ, గన్‌ఫౌండ్రీ 37 మిమీ, మలక్‌పేట 37 మిమీ వర్షం కురిసింది.

51 మంది దుర్మరణం

చండీఘడ్,జులై 2(నినాదం):

హిమాచల్‌ప్రదేశ్ లో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు ఆకస్మిక వరదలు సంభవించాయి. ఎక్కడికక్కడ కొండచరియలు విరిగిపడుతున్నాయి.ఈ వర్షాకాల సీజన్‌లో ఇప్పటి వరకూ 51 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు తాజాగా వెల్లడిరచారు.భారీ వర్షాలకు హిమాచల్ ప్రదేశ్‌లోని మండి జిల్లాలో బియాస్ నది ఉప్పొంగి ప్రమాదకరస్థాయిలో ప్రవహిస్తోంది. చండీగఢ్-మనాలీ హైవేలోని మండి-మనాలీ మార్గంలో అనేక చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కొండచరియలు విరిగిపడిన కారణంగా రాకపోకలు నిలిచిపోయాయి. రాష్ట్రంలోని ప్రధాన నదులకు వరద ప్రవాహం పెరిగింది. పలు లోతట్టు ప్రాంతాలు పూర్తిగా నీట మునిగాయి. అనేక రోడ్లు ధ్వంసమయ్యాయి. హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వ రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలోని స్టేట్ ఎమ్జ్గన్సీ ఆపరేషన్ సెంటర్ జూన్ 20 నుంచి జులై 2 వ తేదీ వరకూ రాష్ట్రంలో వర్షాల కారణంగా జరిగిన నష్టంపై ఓ నివేదిక విడుదల చేసింది. ఆ నివేదికలో రాష్ట్రంలోని 12 జిల్లాల్లో ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించిన వివరాలను వెల్లడిరచింది. 'ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటం, పిడుగులు పడటం వంటి వర్షాల కారణంగా సంభవించిన ప్రమాదాల్లో 51 మంది మరణించారు. దాదాపు 22 మంది గల్లంతయ్యారు. మండి జిల్లాలో అత్యధికంగా 10 మంది మరణించారు. వర్షాలకు సంబంధించిన ఘటనల్లో 103 మంది గాయపడ్డారు' అని సదరు నివేదికలో వెల్లడిరచింది. వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో భద్రతా కారణాల దృష్ట్యా పలు జిల్లాల్లో అధికారులు పాఠశాలలను మూసివేశారు. మండి, సిర్మౌర్ జిల్లాల్లోని దాదాపు 250కిపైగా రహదారులను అధికారులు మూసివేశారు. అంతేకాదు 614 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, 130 నీటి సరఫరా పథకాలు ప్రభావితమయ్యాయి. ఇక భారీ వర్షాల నేపథ్యంలో హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రానికి భారత వాతావరణ శాఖ (ఎఓఆ) రెడ్ అలర్ట్ జారీ చేసింది.

మరోమారు పాశమైలారానికి..

చర్యలు చేపడతామంటూ బాధితులను మంత్రి దామోదర రాజనర్సింహ సముదాయించారు.అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. సిగాచి ప్రమాద ఘటనలో ఇప్పటి వరకు 36 మృతదేహాలు లభ్యమయ్యాయని.. 13 మంది మిస్సింగ్‌లో ఉన్నారని తెలిపారు. 11 మంది మృతదేహాలను అప్పగించామన్నారు. ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్ వచ్చాక మిగిలిన మృతదేహాలను వాళ్ళ కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని అన్నారు. ప్రతిపక్షాలు దీన్ని రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ఘటనను ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని స్పష్టం చేశారు. కంపెనీ యజమాని అందుబాటులోకి వచ్చారని.. ఇప్పటికే కంపెనీపై కేసు నమోదు చేయించామన్నారు. మిగిలిన శిథిలాలు తొలగిస్తే మిగతా 11 మంది ఆచూకీ లభించే అవకాశం ఉందని మంత్రి దామోదర వెల్లడిరచారు. ఈ ఘటనను కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ సీరియస్‌గా తీసుకున్నారని రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తెలిపారు. బాధితులకు నష్టపరిహారాన్ని ప్రభుత్వం ఇప్పటికే చెల్లించిందని.. కంపెనీ నుంచి కూడా బాధితులకు నష్ట పరిహారం అందజేసేలా చూస్తామని అన్నారు. ఈ ఘటనపై ఇప్పటికే కమిటీ వేశామని మీనాక్షి తెలియజేశారు. ముఖ్యమంత్రి , మంత్రులు ఈ ఘటనపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందిస్తున్నామని చెప్పారు. మృతదేహాలను ప్రత్యేకంగా ఫ్రీజర్లలో మార్చురీలో భద్రపరిచామన్నారు. గాయపడిన వారికి కంపెనీ పరంగా ఆదుకుంటామన్నారు. ఈ ఘటనను ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

మహిళలకు ఆర్థిక చేయూతనందించే పథకం

ఇందిరా మహిళ శక్తి పథకం

- **పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ**

శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) : మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందా లని, స్వయం శక్తితో ఆర్థి కంగా ఎదగాలనే సంకల్పంతో ఆర్థిక చేయుతనదించేందుకు గొప్ప పథకం ఇందిరా మహిళ శక్తి పథకం అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టిన గొప్ప పథకం పథకం అని, ఈ చక్కటి అవ కాశాన్ని సద్వినియోగం చేసుకొని స్వయం సహాయక సంఘాల మహిళ సోదరీమణులు ఆర్థికంగా ఎద గాలని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఆకాంక్షిం చారు. బుధవారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్ల గండ్ల లో నల్లగండ్ల1 మహిళ సమైక్య అధ్య క్షురాలు వీణ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇందిరా మహిళ శక్తి కుట్టు కేంద్రాన్ని పీఏసీ చైర్మన్ ఆరెక పూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్, శేరిలింగం పల్లి యు. సి.డి ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగమల్లేశ్వరిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మొట్ట మొదటి ఇందిరా మహిళా శక్తి కుట్టు కేంద్రాన్ని ప్రారంభించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. నా వంతు సహాయంగా నా సొంత ఖర్చుతో కుట్టు కేంద్రానికి ఐదు కుట్టుమిషన్లను అందచేయడం జరిగింద న్నారు. వాళ్ల కుటుంబాలకు ఆసరాగా నిలబడడానికి, వాళ్ల కాళ్లపై వాళ్ళు నిలబడడానికి ఆర్థిక స్వాలంభన కొరకై ఇంది రా మహిళ శక్తి కుట్టు కేంద్రాలు ఎంతగానో తోడ్ప డతాయని అన్నారు. మహిళ సాధికారికథకు కృషి చేస్తానని, మహిళ సోదరీమణులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని, ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తామని తెలి యచేసారు. నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, మంత్రి ప్రగధ సత్యనారాయణ, ఎండీ ఇబ్రహిం, విష్ణు వర్ధన్ రెడ్డి ,సురేష్ నాయక్, ప్రభాకర్ రెడ్డి, రాజేందర్, కాజా, లక్ష్మణ్, యుసిడి సిబ్బంది, మహిళా సమైక్య సభ్యులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

बैंक ऑफ़ इंडिया Bank of India BOI
నిజామాబాద్ బ్రాంచ్
బాలాజీ భవన్, వినాయక్ నగర్, నిజామాబాద్,
ఫోన్: 084622 20498/2220131
మెయిల్ ఐడి: Nizamabad.Telangana@bankofindia.co.in

అనుబంధము-4 (రూల్ 8(1)ని చూడుము)
స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు))

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **బ్యాంక్ ఆఫ్ ఇండియా (సంస్థ పేరు)** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన **డిమాండ్ నోటీసు తేది: 04.02.2025** ప్రకారము రుణగ్రహీత **శ్రీమతి కేతావత్ దివ్య భర్త మూడ్ వినోద్ కుమార్ మరియు శ్రీ కెతావత్ రతు తండ్రి కెతావత్ దేవ్ల** వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం గృహ రుణముకు సంబంధించి **రూ. 39,54,512.06** (రూపాయలు ముప్పై తొమ్మిది లక్షల యాభై నాలుగు వేల ఐదు వందల పన్నెండు మరియు పైసలు ఆరు) మరియు **20.04.2025 నుండి సాలుకు @8.20%** రేటు చొప్పున వడ్డీ మరియు టర్మ్ లోన్‌కు సంబంధించి **రూ. 1,83,591.34** (రూపాయలు ఒక లక్ష ఎనభై మూడు వేల ఐదు వందల తొంభై ఒక్కటి మరియు పైసలు ముప్పై నాలుగు) మరియు **20.04.2025 నుండి సాలుకు @9.75%** రేటు చొప్పున వడ్డీ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరబడియున్నారు.
సదరు రుణగ్రహీత రుణ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతని సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **తేది: 27 జూన్, 2025**న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **బ్యాంక్ ఆఫ్ ఇండియా, నిజామాబాద్ బ్రాంచ్ (సంస్థ పేరు)** వారికి చెందవలసిన బకాయి మొత్తము గృహ రుణముకు సంబంధించి **రూ. 39,54,512.06** మరియు **20.04.2025 నుండి సాలుకు @8.20%** రేటు చొప్పున వడ్డీ మరియు టర్మ్ లోన్‌కు సంబంధించి **రూ. 1,83,591.34** మరియు **20.04.2025 నుండి సాలుకు @9.75%** రేటు చొప్పున వడ్డీ క్రింద వర్తించును.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.
గృహ రుణ ఖాతాలో **రూ. 1,39,000/-** తిరిగి చెల్లింపు/రికవరీని పరిగణలోకి తీసుకున్న తరువాత, ఈ నోటీసు తేదీ నాటికి బకాయి ఉన్న మొత్తం గృహ రుణ కోసం **రూ. 38,15,512.06 (రూపాయలు ముప్పై ఎనిమిది లక్షల పదిహేను వేల ఐదు వందల పన్నెండు మరియు ఆరు పైసలు) + 20.04.2025 నుండి సాలుకు @8.20%** రేటు చొప్పున నెలసరి వాయిదాలపై వడ్డీ, టర్మ్ లోన్ కొరకు **రూ. 1,83,591.34** మరియు **20.04.2025** నుండి సాలుకు **@9.75%** రేటు చొప్పున నెలసరి వాయిదాలపై వడ్డీ.

స్థిరాస్తి వివరణ:
రూరల్ జిల్లా నిజామాబాద్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా నిజామాబాద్, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజామాబాద్ జిల్లా మరియు మం॥, ముబారక్ నగర్ గ్రా॥, ఫేజ్-1, గంగస్తాన్ వద్ద సర్వే నెం. 174/ఎఎ లో మొత్తం ఏరియా (245.83) చ॥గ॥లలో (126.39) చ॥గ॥లు లేదా (105.67) చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెం. (48) (దక్షిణం వైపు) భాగములోని ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియా (662.13) చ॥అ॥లతో నిర్మించబడిన ఆర్.సి.సి. రూఫ్ నివాస గృహము ఎంపిఎల్ నెం. (8-34/137/ఆర్) యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ఎన్. రామ సుజన్ యొక్క ప్లాట్ నెం. (48) లోని మిగిలిన భాగము, **దక్షిణం:** ప్లాట్ నెం. (49), **తూర్పు:** పొరుగువారి భూమి, **పడమర:** 33'-0" వెడల్పు రోడ్డు.

తేది: 27.06.2025, సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: నిజామాబాద్ (బ్యాంక్ ఆఫ్ ఇండియా)

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
BAJAJ FINSERV
నమోదిత కార్యాలయం: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, కేరాఫ్ బజాజ్ ఆటో లిమిటెడ్ కాంప్లెక్స్ ముంబయి, పూణె రోడ్, అకుర్ది, పూణె-411035
బ్రాంచ్ అడ్రస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, నెం. 2-1-583/ఎ, 2-1-583/1, 2-1 583/2, Drksr శాస్త్రీ మరియు ఝాన్సీ దేవి బిజినెస్ పార్క్, 1వ అంతస్తు, కెయు క్రాస్ రోడ్, రిలయన్స్ డిజిటల్ ఎదురుగా, హనుమకొండ, వరంగల్-506001

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు) బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ అడ్వాన్స్‌గా ఆస్తిపై ఇవ్వబడిన గృహ రుణము(లు)/ రుణము(లు)ల కొరకు సంబంధించి అసలు మొత్తం మరియు దానిపై లెక్కించిన వడ్డీ మరియు ఇతర ఛార్జీలను చెల్లించడంలో వారి రుణ మొత్తాన్ని తీర్చడంలో విఫలమైనారని మరియు దాని పర్యావసానంగా అవి **నిరర్థక ఆస్తులుగా (ఎన్‌పిఎ)** వర్గీకరించబడినవని **మెస్సర్స్ బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్,** అధీకృత అధికారి దిగువ తెలిపిన నోటీసు ద్వారా తెలియజేయుచున్నారు. ఆ ప్రకారం సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద మరియు అందులోని రూల్స్ క్రింద చివరిగా తెలిసిన వారి చిరునామాలకు నోటీసులు జారీ చేయబడినవి. అయితే అవి అందజేయబడకుండా/ బట్వాడా కాకుండా తిరిగి వచ్చినవి. కావున కాలానుగుణంగా వారిచే వినియోగించుకోబడిన రుణ సదుపాయముల క్రింద రావల్సిన బకాయిలను చెల్లించమని ఈ ప్రచురణ నోటీసు ద్వారా రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(ల)కు సూచించడమైనది/ తెలియజేయడమైనది.

రుణ ఖాతా నెంబర్/ రుణగ్రహీత(ల)/ తనఖాదారు(ల)/ హామీదారు(ల)ల పేరు	సెక్యూర్డ్ స్థిరాస్తి వివరణ	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం
LAN : P592PBL8962540 1. మెస్సర్స్ సాయి బాలాజీ ఫెర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ ప్రొప్రైటర్ శ్రీనివాస్ రెడ్డి కంది నివాసం: 11 56 1 సి అక్కన్నపేట్ రోడ్ హుస్నాబాద్ కరీంనగర్ తెలంగాణ-505467 **మరియు** ఇ.నెం. 11-56/1/సి, సర్వే నెం. 240 హుస్నాబాద్ గ్రామం మండలం సిద్దిపేట జిల్లా, తెలంగాణ-505467 2. కంది రజిత భర్త శ్రీనివాస్ రెడ్డి 3. శ్రీనివాస్ రెడ్డి కంది తండ్రి వెంకట రాజి రెడ్డి కంది క్ర.సం. 2 & 3 నివాసం: 1-0 అంతక్కపేట అంతక్కపేట కరీంనగర్ తెలంగాణ-505466	**ఆస్తి షెడ్యూల్:** కామన్ ఏరియాలో సమాంతర వాటా కలుపుకొని సిద్దిపేట జిల్లా, హుస్నాబాద్ మండలం మరియు గ్రామం వద్ద సర్వే నెం. 240లో ఇ.నెం. 11-56/1/సితో గల గృహము యావదాస్తి (విస్తీర్ణము 181.60 చ.గ.లు) **సరిహద్దులు: లీగల్ డాక్యుమెంట్స్ ప్రకారం: తూర్పు:** కొండ్లే వెంకటయ్య భూమి, **పడమర:** అక్కన్నపేట్‌కు వెళ్ళు దారి, **ఉత్తరం:** ఇ.నెం. 11-56/1/2తో నీరుమల్ల కిషన్, **దక్షిణం:** విక్రయదారుల భూమి. **సైట్ ప్రకారం: తూర్పు:** ఓపెన్ ల్యాండ్, **పడమర:** 50' వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** పొరుగువారి ఆస్తి, **దక్షిణం:** పొరుగువారి ఆస్తి.	**12.06.2025** & 12.06.2025 రూ. **1,05,79,156/-** (రూపాయలు కోటి ఐదు లక్షల డెబ్బై తొమ్మిది వేల ఒక వంద యాభై ఆరు మాత్రమే)

ఈ నోటీసుకు ప్రత్యామ్నాయ సేవలుగా చర్యలు తీసుకొనబడును. కావునా పైన తెలిపిన రుణగ్రహీత(లు) మరియు / లేదా సహ-రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా రావాల్సిన బకాయి మొత్తమును భవిష్య వడ్డీతో పాటు చెల్లించమని కోరుతూ, విఫలమైనచో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(4) క్రింద ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల తర్వాత తదుపరి చర్యలు చేపట్టబడును. (బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ వద్ద లభించే ఏదేని ఇతర హక్కు, పరిష్కారానికి ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా) పైన తెలిపిన ఆస్తులపై థర్డ్ పార్టీ ఇంటరెస్ట్ కలిపించరాదనీ, అన్యాక్రాంతం చేయరాదని, పైన తెలిపిన పార్టీలకు తెలియజేయడమైనది. అందుకు సంబంధించి బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు ఛార్జ్ ఉంటుంది.

తేది: 03.07.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: కరీంనగర్ (తెలంగాణ) బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

జమ్మికుంట, జూలై 2 (నినాదం న్యూస్) : జమ్మికుంట

ఘనంగా కాంగ్రెస్ నేత జన్మదిన వేడుకలు

మున్సిపల్ పరిధిలోని 15 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైస సురేష్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న యువ నాయకుడు మైస సురేష్ జన్మదిన వేడుకలు పట్టణంలోని ఒక బేకరీలో ఆయన మిత్రులు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జమ్మికుంట మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య హాజరై సురేష్ కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ మాను పాటి సూర్య ఇల్లంతకుంట దేవస్థానం మాజీ డైరెక్టర్ కొడాలి స్వామి కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు పాతకాల ప్రవీణ్ పాతకాల రమేష్ సాగర్ ప్రశాంత్ రాజు సందీప్ పాల్గొన్నారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
SBI
స్ట్రెస్ట్ అస్సెట్స్ రికవరీ బ్రాంచ్-1 (కోడ్: 05172):
2వ అంతస్తు, టిఎస్ఆర్‌టిసి కమ్యూటర్ అమెనిటీ సెంటర్, బస్ టెర్మినల్ కాంప్లెక్స్,
కోఠి, హైదరాబాద్-500095, టిఎస్., ఫోన్ నెం. 040-24651352, ఇ-మెయిల్: sbi.05172@sbi.co.in

డిమాండ్ నోటీసు

దిగువ తెలిపిన **రుణగ్రహీతలు: (1) శ్రీమతి ఉమా వాణి ఇందుకూరి తండ్రి శ్రీ వెంకట సత్యనారాయణ రాజు (2) శ్రీ మోహన్ రాజు ఇందుకూరి తండ్రి శ్రీ ప్రసాద్ రాజు ఇందుకూరి** వారు బ్యాంక్ నుండి వారు పొందిన రుణ సదుపాయంకు సంబంధించి అసలు మరియు వడ్డీ చెల్లించుటలో విఫలమైనందున మరియు వారి రుణ ఖాతాలను **నిరర్థక ఆస్తులుగా (ఎన్‌పిఎ)** వర్గీకరించడమైనది. కావున సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద వారు ఆఖరిగా తెలిపిన చిరునామాలకు నోటీసులు జారీచేయడమైనది. కానీ మీకు పంపిన నోటీసులు బట్వాడా కాకుండానే మాకు తిరిగి వచ్చినవి కావున బహిరంగ నోటీసు రూపంలో తెలియజేయడమైనది.

రుణగ్రహీత, హామీదారు పేరు & చిరునామా	ఆస్తుల వివరాలు/ అమలు చేయబడుతున్న సెక్యూర్డ్ ఆస్తుల చిరునామా	నోటీసు తేది	ఎన్‌పిఎ తేది	రావలసిన బకాయి మొత్తం (నోటీసు తేది నాటికి)
1. శ్రీమతి ఉమా వాణి ఇందుకూరి తండ్రి శ్రీ వెంకట సత్యనారాయణ రాజు ఇంటి నం: 1-115/FT/C/601/ఫార్చ్యూన్ టవర్స్, మాదాపూర్ పోలీస్ స్టేషన్ దగ్గర మాదాపూర్, హైదరాబాద్-500081. **ఆఫీస్: మెస్సర్స్ ఆశా ఆటో మైన్ ప్రైవేట్ లిమిటెడ్,** ప్లాట్ నెం: 8 నుండి 11 వరకు ఫ్లాట్ నెం. 101, ఫార్చ్యూన్ ఛాంబర్స్ సిలికాన్ వ్యాలీ, మాదాపూర్ ఇమేజ్ గార్డెన్ రోడ్, హైదరాబాద్-500081. 2. శ్రీ మోహన్ రాజు ఇందుకూరి తండ్రి శ్రీ ప్రసాద్ రాజు ఇందుకూరి ఇంటి నం: 1-115/FT/C/601/ఫార్చ్యూన్ టవర్స్, మాదాపూర్ పోలీస్ స్టేషన్ దగ్గర మాదాపూర్, హైదరాబాద్-500081. **ఆఫీస్: మెస్సర్స్ ఆశా ఆటో మైన్ ప్రైవేట్ లిమిటెడ్,** ప్లాట్ నెం: 8 నుండి 11 వరకు ఫ్లాట్ నెం. 101, ఫార్చ్యూన్ ఛాంబర్స్ సిలికాన్ వ్యాలీ, మాదాపూర్ ఇమేజ్ గార్డెన్ రోడ్, హైదరాబాద్-500081. **ఖాతా నెం. 32568488062**	ఎస్ఆర్ఓ గండిపేట వద్ద నమోదైన రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 9574/2010 తేది: 19 నవంబర్, 2010 ప్రకారం శ్రీమతి ఐ. ఉమా వాణి భర్త శ్రీ ఐ. మోహన్ రాజు పేరున రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, మాదాపూర్ గ్రామం వద్ద సర్వే నెం.లు 7, 8, 9, 11, 16 మరియు 18లో భాగముగా మొత్తం 18,761 చ.గ.లకు గాను 80 చ.గ.ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్యవాటాతో పాటు "ఫార్చ్యూన్ టవర్స్" అను పేరుగల కాంప్లెక్స్‌లో సెల్లార్/స్టిల్ట్ ఫ్లోర్‌లో 2 కార్ పార్కింగ్ స్లాట్లతో పాటు సి బ్లాక్‌లోని 6వ అంతస్తులో 3,120 చ.అ.ల విస్తీర్ణముతో (కామన్ ఏరియాలలో సమాంతర వాటాతో కలుపుకొని) ఫ్లాట్/యూనిట్ నెం. సి-601 యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ ప్రదేశము, **దక్షిణం:** ఫ్లాట్ నెం. సి-604, **తూర్పు:** కారిడార్ మరియు ఫ్లాట్ నెం. సి-602, **పడమర:** ఖాళీ ప్రదేశము.	02-06-2025	13-11-2023	**02.06.2025** నాటికి రూ. **1,47,06,730-00** (రూపాయలు ఒక కోటి నలభై ఏడు లక్షల ఆరు వేల ఏడు వందల ముప్పై మాత్రమే)

నోటీసు ప్రత్యామ్నాయ సర్వీసు కొరకు చర్యలు తీసుకొనబడినవి. ఈ నోటీసు ప్రచురించబడిన తేది నుంచి 60 రోజులలోగా రావలసిన బకాయి మొత్తాన్ని చెల్లించమని పైన తెలిపిన రుణగ్రహీత(లు) మరియు/లేదా వారి హామీదారు(ల)ను (ఎప్పుడైతే వర్తించునో) కోరడమైనది. విఫలమైతే సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13 లోని ఉప సెక్షన్ (4) క్రింద ఈ నోటీసు తేది నుండి 60 రోజులు ముగిసిన తరువాత తదుపరి చర్యలు తీసుకొనబడును.
సెక్యూర్డ్ ఆస్తులు విడిపించుకునేందుకు లభ్యమయ్యే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

తేది: 02.06.2025, ప్రదేశము: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా SARB

డిప్యూటీ మేయర్ దంపతులను కలిసిన జలమండలి అసిస్టెంట్ ఇంజనీర్

హైదరాబాద్, జూలై2 (నినాదం న్యూస్) : తార్నాక డివిజన్ జలమం డలి అసిస్టెంట్ ఇంజినీర్‌గా వినయ్ కుమార్ బాధ్యతలు స్వీకరిం చిన సందర్భంగా, ఈరోజు గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డిని, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డిని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ, తార్నాక డివిజన్ పరిధిలోని జలమండలి సంబంధిత సమస్యలు, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, ఇంకా పెండింగ్‌లో ఉన్న పనులపై దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని సూచిస్తూ, వినయ్ కుమార్‌కి అభినందనలు తెలియజేశారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ

జమ్మికుంట, జూలై 2 (నినాదం న్యూస్) : ఇల్లంద కుంట మండల కేంద్రంలోని శ్రీరామ చారిట బుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధా శ్రమంలో జమ్మికుంట వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధులకు బుధవారం పండ్లు బ్రెడ్ ప్యాకెట్లను అందించారు. వాసవి క్లబ్ సభ్యుడు మంచాల రాంబాబు సహోదరుడు కీర్తిశేషులు మంచాల సుమన్ ఏడవ వర్ధంతి సందర్భంగా వృద్ధాశ్ర మంలో వృద్ధులకు పండ్లు బ్రెడ్ ప్యాకెట్లను అందించారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు అయితు రమేష్ ప్రధాన కార్యదర్శి గుడివాడ వెంకట సతీష్ వాసవి క్లబ్ సభ్యులు మంచాల రాంబాబు కొండ్లె నాగేష్ ముక్క వేణు బచ్చు శివన్న తదితరులు పాల్గొన్నారు.

3జ్యుడీషియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఫలితాలు

- **యూనియన్ అధ్యక్షుడిగా ఎస్.వీ సుబ్బయ్య ఏకగ్రీవం**

హైదరాబాద్, జూలై2 (నినాదం న్యూస్) : హైదరాబాద్, సికింద్రాబాద్ సివిల్ కోర్టుల లో జరిగిన జ్యుడీషియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్షులుగా ఎస్.వి సుబ్బయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదేవిధంగా తమ ప్యాలెన్ లోని సభ్యులంతా విజయం సాధించా రని సుబ్బయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకమంతో అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. విజయం సాధించిన సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్యాలెన్ సభ్యులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆత్మహత్య కేసులో ఆరుగురి రిమాండ్

మహాముత్తారం జూలై 2 (నినాదం న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని పెగడపల్లి గ్రామానికి చెందిన వివాహిత వావిళ్ళ గుజరిత అలియాస్ లత గత నెల 30న భర్త, అత్తింటి వారి వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఆమె ఆత్మహత్యకు కారణమైన ఆరుగురిని బుధవారం అరెస్టు చేసినట్లు మహాముత్తారం ఎస్సై మహేందర్ కుమార్ తెలిపారు. మృతురాలి భర్త ఎడ్ల శివ అలియాస్ శివాజీ, అతని కుటుంబ సభ్యులు చిరంజీవి, శ్రీలత, కాగిత వసంత, దశరథం, నక్క దేవేందర్ లను భూపాలపల్లి కోర్టులో హాజరు పరిచారు. న్యాయమూర్తి వారికి 14రోజుల రిమాండ్ విధించగా కరీంనగర్ కేంద్ర కారాగారానికి తరలించారు.

హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
HINDUJA HOUSING FINANCE
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com.
ప్రధాన కార్యాలయం: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై- 600015,

అనుబంధం-4 స్వాధీనత నోటీస్ (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3 హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు అధికారాలను వినియోగించుకుంటూ, కంపెనీ అధీకృత అధికారి రుణగ్రహీత(లు) / హామీదారు(లు)కి నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసు(లు) జారీ చేశారు. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నియమాలు, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)తో పాటు చదవబడిన నియమం 8 కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తేవడమైనది. ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణంగా ప్రజలును హెచ్చరించడమేమనగా ఆస్తితో వ్యవహరించవద్దని మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు HHFL వారికి దిగువ పేర్కొన్న మొత్తానికి మరియు దానిపై వడ్డీతో & ఛార్జీకి లోబడి ఉంటాయి.

క్ర. సం.	రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) పేరు	డిమాండ్ నోటీస్ తేదీ & మొత్తం	స్వాధీనత తేదీ
1	1) శ్రీమతి పల్లెల అనిత (రుణగ్రహీత), 2). శ్రీ నలపరాజు సైదులు. (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: ఇం.నెం. 101, పెద్దబండ, నల్గొండ, తెలంగాణ- 508001. LAN NO. AP-HDB-NLGD-A000000246	21/12/2024 & Rs.12,49,536/-	27-06-2025
	సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: నల్గొండ టౌన్ జిల్లా, గొల్లగూడ రెవెన్యూ గ్రామం వద్ద ఉన్న 163.00 చ.గ.లు = 136.28 చ.మీ.ల విస్తీర్ణము గల సర్వే నెం. 210/.2లో ఇంటి ఖాళీ ప్లాట్ నెం. 10 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.9 దక్షిణం: ప్లాట్ నెం.11, తూర్పు: ఇతరుల భూమి, పశ్చిమం: 15 వెడల్పు రోడ్డు.		
2	1) శ్రీ చెన్నయ్య గౌడ్ ఎడిగి, తండ్రి సవారీ మొగులయ్య గౌడ్, (రుణగ్రహీత), 2). రాధమ్మ ఎడిగి, భర్త చెన్నయ్య గౌడ్ (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: ఇంటి నెం: 3-79, కడంపల్లి గ్రామం, కోస్గి మండలం, నారాయణపేట జిల్లా, తెలంగాణ, భారతదేశం-509339. LAN NO. AP/HDB/MBNR/A000001011.	24/02/2025 & Rs.8,55,303/-	28-06-2025
	సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: ఎస్ఆర్ఓ. నారాయణ్‌పేట్ పరిధిలోని తెలంగాణ, నారాయణ్‌పేట్ జిల్లా, కోస్గి మండలం, కడంపల్లి గ్రామం వద్ద ఉన్న 118.4 చ.గ.ల విస్తీర్ణము గల ఇంటి నెం.3-79 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: శ్రీనివాస్ గౌడ్ ఇల్లు, దక్షిణం: 20 అడుగుల రోడ్డు, తూర్పు: రోడ్డు & సవరప్ప ప్లాట్, పశ్చిమం: వెంకటయ్య గౌడ్ ఇల్లు.		
3	1) శ్రీ పొదిల వినోద్, తండ్రి నాగార్జున, (రుణగ్రహీత), 2) శ్రీ పొదిల ఉత్తేజ భర్త వినోద్ (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: ఇం.నెం. 4-56, అంతరం గ్రామం, పెన్‌పహాడ్ మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ, భారతదేశం- 508213. LAN NO. AP/HDB/SRPT/A000000066.	24/02/2025 & Rs.43,12,439/-	27-06-2025
	సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: తెలంగాణ, భారతదేశం- 501505, హైదరాబాద్, ఎస్ఆర్ఓ పెద్ద అంబర్‌పేట్ రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా క్రింద రంగారెడ్డి జిల్లా, పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ క్రింద అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మండలం, పెద్ద అంబర్‌పేట్ గ్రామం వద్ద ఉన్న ఆర్‌సిసి రూఫ్‌లో 910 చ.అ.ల కట్టబడి ప్రదేశము కలిగిన 120 చ.గ.లు లేదా 100.35 చ.మీ.ల విస్తీర్ణము గల సర్వే నెం.లు 533,535,536 మరియు 537 లలోని ప్లాట్ నెం. 50 (దక్షిణ భాగం)లోని పూర్తి చేసిన ఇంటి నెం.2-175/4 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.50 ఉత్తర భాగం, దక్షిణం: పొరుగువారి భూమి, తూర్పు: ప్లాట్ నెం.51, పశ్చిమం: 30 వెడల్పు రోడ్.		
4	1) శ్రీ అర్జున్ కత్తుల తండ్రి గాలయ్య, (రుణగ్రహీత), 2) శ్రీమతి షాలిని కత్తుల (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: ఇం.నెం. 1-1-1ఎస్1-1554, లింగంవారి గూడెం, నారాయణపురం సర్వైల్ గ్రామం, నారాయణపూర్, తెలంగాణ, భారతదేశం- 508253. LAN NO. AP/HDB/LBNG/A000000569.	24/02/2025 & Rs.5,13,757/-	27-06-2025
	సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: ఎస్ఆర్ఓ. చౌటుప్పల్ పరిధిలోని భారతదేశం- 508253, తెలంగాణ, యాదాద్రి జిల్లా, నారాయణ్‌పూర్ మండలం, సర్వైల్ గ్రామం శివారు లింగావారి గూడెం వద్ద ఉన్న 73 చ.గ.ల విస్తీర్ణము గల నెం. 1-1-ఎస్1-1554 గల గృహం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 12 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: కత్తుల లక్ష్మయ్య ఇల్లు, తూర్పు: కత్తుల మల్లయ్య ఇల్లు, పశ్చిమం: కత్తుల కిష్టయ్య ఇల్లు.3		

ప్రదేశం: తెలంగాణ, తేది: 03-07-2025 సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను సరి చేస్తూ..

పేదలకు ఇచ్చిన ఒక్కో హామీ అమలు

- **9 రోజుల వ్యవధిలో రూ.9 వేల కోట్లు రైతుల ఖాతాలో జమ**
- **మంత్రి పొంగులేటి**

ఖమ్మం, జూలై2 (నినాదం): రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను సరి చేస్తూ, పేదలకు ఇచ్చిన ఒక్కో హామీ అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి బుధవారం సాయంత్రం ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మునిసిపల్ ప్రాంతంలో పర్యటించారు. ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్లు గ్రామంలో పొన్నెకల్లు నుండి నర్సింహాపురం వయా పొన్నేకల్ చెరువు వరకు 2 కోట్ల 53 లక్షల రూపాయలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, పొన్నేకల్ గ్రామంలో (18) మంది డబల్ బెడ్రూం లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు. ఆధునీకరించిన ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ ను స్థానిక ఎంపి రామసహాయం రఘురాం రెడ్డి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏదులాపురం నుండి గొల్లగూడెం రోడ్డు వయా ఆదిత్య నగర్ లింకు రోడ్డు వరకు 88 లక్షలతో నిర్మించనున్న రోడ్డు నిర్మాణ పనులకు, ఏదులాపురం నుండి గొల్లగూడెం-ముత్తగూడెం జెడ్పీ రోడ్డు వరకు 83 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా లిమంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూలి ప్రజల ఆశీర్వాదంతో ఇందిరమ్మ ప్రభుత్వ పాలన వచ్చిందని, పేదలకు అండగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. గత పాలకులు అమలు చేసిన సంక్షేమం కొనసాగిస్తూ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ, రెసిడెన్షియల్ హాస్టల్స్ లలో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్స్ చార్జిలను 200 శాతం పెంచామని అన్నారు. గత ప్రభుత్వం రైతుకు పెట్టుబడి సహాయం ఎకరానికి 10 వేల రూపాయలు అందిస్తే, ప్రజా ప్రభుత్వం రైతులకు అందించే సహాయం 12 వేలకు పెంచి, 9 రోజుల వ్యవధిలో దాదాపు 9 వేల కోట్ల రూపాయలను 70 లక్షల రైతులకు సంబంధించి సుమారు కోటి 49 లక్షల ఎకరాలకు రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేసామని అన్నారు. గత ప్రభుత్వ హయంలో పేదలకు ఇల్లు నిర్మించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని, ప్రతి గ్రామంలో అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ప్రస్తుత ప్రభుత్వం పూర్తి స్థాయిలో అందిస్తుందని అన్నారు. రాబోయే మూడున్నర సంవత్సరాలలో మరో 3 విడతల్లో అర్హులైన పేదలను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని అన్నారు. కేబుల్ బ్రిడ్జి నిర్మాణంలో భూములు కోల్పోయిన (42) మంది భూ నిర్వాసితులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశామని, ఇంకా ఎవరైనా అర్హులు ఉంటే వారికి కూడా ప్రభుత్వం తప్పనిసరిగా ఇంటి పట్టాలు మంజూరు చేస్తుందని అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీలో కోటి 46 లక్షల రూపాయలతో అనేక సీసీ రోడ్లు పూర్తి చేసుకున్నామని, 45 కోట్ల రూపాయలతో తరుణి హాట్ లో సమీకృత కార్యాలయాల కాంప్లెక్స్ నిర్మాణం చేస్తామని అన్నారు. విద్యుత్ సమస్య పరిష్కరించేందుకు

ఏదులాపురంలో 33/11 కేవీ సబ్ స్టేషన్ త్వరలో పూర్తి చేసుకోనున్నామని అన్నారు. ఏదులాపురం ప్రాంతంలో అర్హులైన పేదలను గుర్తించి ఇంటి స్థలాలు అందిస్తామని అన్నారు. ఖమ్మం ఎంపి రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూలి మున్నేరు వాగులో డ్యామేజ్ జరిగిన ఇండ్లకు బదులుగా పేదలకు ఇంటి పట్టాలు అందిస్తున్నామని అన్నారు. పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. 12 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తూ పేదలకు నాణ్యమైన సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, రైతు భరోసా కింద 9 వేల కోట్ల రూపాయలు సహాయం అందించామని, 50 లక్షల ఇళ్లకు నెలకు 200 యూనిట్ల వరకు జీరో బిల్ తో విద్యుత్తు అందిస్తున్నామని, మహిళలకు సంవత్సరానికి 3 వేల 700 కోట్లు ఖర్చు చేసి ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సిసి రోడ్లను పూర్తి స్థాయిలో వేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లను దశల వారీగా పూర్తి స్థాయిలో అర్హులకు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ రామ్ ప్రసాద్, మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్
Protium
(పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్)
నిర్లాన్ నాలెడ్జ్ పార్క్(ఎన్‌కెపి), బి-2, ఏడవ అంతస్తు, పహాడి గ్రామం, ఆఫీస్ ది వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే, కామా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోరెగావ్ (ఈ), ముంబయి, మహారాష్ట్ర-400063.

బహిరంగ ప్రకటన (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1) క్రింద) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద ప్రత్యామ్నాయల సేవల నోటీసు

ఈ నోటీసు ద్వారా క్రింద తెలిపిన రుణగ్రహీతలకు తెలియజేయడమేమనగా ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్ మరియు అంతకుముందు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్) నుండి వారు పొందిన రుణ సదుపాయములపై బకాయిలు చెల్లించుటలో విఫలమైనందున వారి రుణ ఖాతాలను ఆర్‌బిఐ సూచనల మేరకు ఎన్‌బిఎఫ్‌సి పుస్తకములలో నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడినది. అనంతరం సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (SARFAESI యాక్ట్)లోని సెక్షన్ 13(2) క్రింద దిగువ తెలిపిన సంబంధిత రుణగ్రహీతలకు ఆఖరిగా తెలిసిన చిరునామాలకు రుణగ్రహీతల పేరున NBFC డిమాండ్ నోటీస్ జారీచేసి క్రింద తెలిపిన వివరముల ప్రకారం సంబంధిత నోటీస్/లు ల తేదీ నుండి 60 రోజులలోగా సంబంధిత డిమాండ్ నోటీస్/లు లలో తెలిపిన బకాయి మొత్తములను, ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీ క్రింద తెలిపిన మొత్తముపై అనుషంగీక ఖర్చులు, ధరలు, చార్జీలు మొ॥గు వాటితో తిరిగి చెల్లించమని డిమాండ్ నోటీస్ జారీ చేసినారు అయినప్పటికీ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (SARFAESI రూల్స్) లోని రూల్ 3 ప్రకారం ఈ ప్రచురణ ద్వారా కూడా సేవలను బ్యాంక్ వారు వినియోగించుకున్నారు.

రుణ ఖాతా నెం. రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత/ల పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీస్ తేదీ	దిగువ తేదీ నాటికి పూర్తి బకాయి మొత్తం (ఐఎన్ఆర్)
రుణ ఖాతా నెం. **GS045EEL1227291,** (రుణగ్రహీత) **1. గజల్ ఎలక్ట్రానిక్ మరియు ఎంటర్‌ప్రైజెస్ దాని ప్రొప్రైటర్ దాని యజమాని జోహెబ్ హుస్సేన్ మొహమ్మద్** తండ్రి మహ్మద్ అబిద్ హుస్సేన్ (సహ-రుణగ్రహీత) **2. జోహెబ్ హుస్సేన్ మొహమ్మద్** తండ్రి మహ్మద్ అబిద్ హుస్సేన్ **3. అబిద్ హుస్సేన్** తండ్రి అహెమద్ హుస్సేన్ **4. ముజీబ్ ఉన్నిసా బేగం, 5. ఎండి. షోహెబ్ హుస్సేన్ 6. అష్రాఫ్ హుస్సేన్ ఎండి** తండ్రి ఎండి. అబిద్ హుస్సేన్, **చిరునామాలు** డి.నెం.1 4 107, తాడ్కోల్ ఎక్స్ రోడ్, బాన్సువాడ, కామారెడ్డి, తెలంగాణ- 503187 **మరియు** డి.నెం 3 1 102, బండ గల్లీ, బాన్సువాడ, నిజామాబాద్, తెలంగాణ 503187.	11 జూన్, 2025 / ఎన్‌పిఎ తేదీ: 31.01.2025	తేది: 06 జూన్, 2025 నాటికి రూ.20,57,312.97 (రూపాయలు ఇరవై లక్షల యాభై ఏడు వేల మూడు వందల పన్నెండు మరియు పైసలు తొంభై ఏడు మాత్రమే)

సెక్యూర్డ్ ఆస్తుల/ తనఖా ఆస్తుల వివరణ : టిఎస్, బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలో కామారెడ్డి జిల్లా, బాన్సువాడ ప్రాపర్ మరియు మండలం లో గల 126.66 చ.గ.లు లేదా 105.90 చ.మీ.ల విస్తీర్ణం గల మొత్తం ఆస్తి సైట్ విస్తీర్ణం, ఎంపిఎల్ రెవిస్ట్ నెం.3-1-102 గల ప్రస్తుత ఆస్తి రూఫ్ ఇల్లు, సరిహద్దులు : ఉత్తరం : నాగద్రం ఇల్లు, దక్షిణం : రోడ్, తూర్పు: గొల్ల గంగాధర్ ఇల్లు, పడమర : అబిద్ హుస్సేన్ ఖాళీ స్థలం.

పైన తెలిపిన రుణగ్రహీతలు ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా జారీ చేసిన సంబంధిత డిమాండ్ నోటీస్‌లో మరింత స్పష్టముగా తెలిపినట్లు రావాల్సిన బకాయి మొత్తం, తదుపరి వడ్డీ + ధరలు, చార్జీలు, వ్యయములు మొ॥గు వాటితో చెల్లించమని కోరుతూ, విఫలమైనచో సదరు చట్టము మరియు వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి(లు)/స్థిరాస్తి (లు)లను పరిమితి లేకుండా స్వాధీనం చేసుకొని స్వేచ్ఛ కలిగియుండి మరియు మీ సొంత బాధ్యత మరియు పర్యావసనములతో, రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/ చట్టబద్ధ వారసుడు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి(లు)ల బాధ్యతపై సెక్యూర్డ్ ఆస్తులను అమ్ముటకు హక్కు కలిగివున్నారు.
SARFAESI యాక్ట్ లోని సెక్షన్ 13(13) ప్రకారం బ్యాంక్‌వారి ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్ముట, లీజు లేదా ఇతర విధములైన బదిలీలు చేయుటకు మిమ్ములను నిషేధించినారని గమనించగలరు. ఇందుకు సంబంధించి ఏవైనా ఇతర చట్టబద్ధ నిబంధనలను మరియు/లేదా SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 29 క్రింద ఎవరైనా ఉల్లంఘించినచో సదరు చట్టంలోని అపరాధ నిబంధనలపై శిక్షార్హులు.
సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) ప్రకారం అమ్మకము లేదా బదిలీ కొరకు నిర్ణయించిన తేది కంటే ముందుగా ఏ సమయంలోనైనా ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్‌కు (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) చెందిన బకాయిలు, చార్జీలు, ధరలు మరియు వ్యయములతో ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) వారికి చెల్లించినచో మీ సెక్యూర్డ్ ఆస్తులను ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) ద్వారా అమ్ముట లేదా బదిలీ చేయుట నిలిపివేసి మరియు సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకము లేదా బదిలీ కొరకు ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) ద్వారా తదుపరి చర్యలను నిలిపివేయబడును.

తేది: 03.07.2025, ప్రదేశం: నిజామాబాద్, తెలంగాణ సం/- అధీకృత అధికారి, ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ తరపున

జీఎస్టీ బాదుడుపై నోరు మెదపని చంద్రబాబు

జీఎస్టీ ఏ ముహూర్తాన వచ్చి చేరిందో కానీ ప్రజల నడ్డి విరుస్తోంది. ఎంతగా అంటే ఏది కొన్నా దానిపై అధిక మోతాదులో పన్నులకే సరిపోతోంది. చివరకు మనం ఆరోగ్యం కోసం తీసుకున్న ఇన్సూరెన్స్, సేవింగ్స్ కోసం తీసుకున్న జీవితబీమాలపైనా జీఎస్టీ తప్పడం లేదు. 12 నుంచి 18శాతం ముక్కుపిండి మరీ వసూలు చేస్తున్నారు. ఎన్డీఏ కూటమిలో ఉన్న టిడిపి, నితీశ్ కుమార్ పార్టీలతో సహా ఇతర చిల్లర పార్టీలు కూడా దీనిపై మోడీని నిలదీయడం లేదు. ప్రజలు పడుతున్న బాధలకన్నా ఆదాయం సమకూరడమే వారికి ముఖ్యమయ్యింది. ఎందుకంటే జీఎస్టీ ఎంత వసూలు అయితే అందులో సగం రాష్ట్రాలకు వెళుతుంది. దీంతో పెన్షన్లు, కిలో రూపాయి బియ్యం ఇవ్వడం వంటివి అలవాటు చేసుకున్నారు. పెన్షన్ పంపిణీకి స్వయంగా సిఎం చంద్రబాబు వెళ్లడం, పెద్దపెద్ద మీటింగ్‌లు పెట్టడం, చెక్కులు అందించడం దారుణం కాక మరోటి కాదు. ప్రతినెలా ఇవి ఖాతాల్లో నమోదు అవుతాయి. వీటికోసం హెలికాప్టర్లు, ప్రత్యేక విమానాలు వేసుకుని వెళ్లి చెక్కులు అందించడం దుబారా ఖర్చు కాక మరోటి కాదు. ఇంతగా దుబారా జరుగుతున్నా ఎవ్వరూ నిలదీయడం లేదు. దుబారా పథకాలతో ఓట్లు దండుకునే ఎత్తులు తప్ప రాజకీయ నాయకులకు దేశం, రాష్ట్ర, ప్రజల అభివృద్ధిపై చిత్తశుద్ధి లేకుండా పోయింది. దుబారాలపై పరస్పరం విమర్శలు చేసుకోవడం ఫ్యాషన్‌గా మారింది. ఇకపోతే క్వాంటమ్, పోలవరం, అమరావతి గురించి మాట్లాడుతున్నా చంద్రబాబు జీఎస్టీ పెద్దింపులపై మాట్లాడడం లేదు. ఎందుకంటే మోడీకి కోపం తెప్పించే ఏ పనీ చేయక పోవడమే ఉత్తమమని భావిస్తున్నారు. గతంలో మోడీతో పెట్టుకుని ఐదేళ్లు అధికారానికి దూరంగా ఉన్న అనుభవం ఉంది. ఇకపోతే తాజా గణాంకాల మేరకు రాష్ట్రంలో జీఎస్టీ వసూళ్లు పెరిగాయి. ఈ ఏడాది జూన్‌లో రూ.2,591 కోట్ల నికర జీఎస్టీ వసూలైంది. 2017లో జీఎస్టీ అమల్లోకి వచ్చినప్పటి నుంచి జూన్ నెలకు ఇదే అత్యధికం. 2025–26 ఆర్థిక సంవత్సరం మొదటి

త్రైమాసికంలో మొత్తం వసూలైన నికర జీఎస్టీ రూ.8,860 కోట్లు. గతేడాది జూన్‌లో వచ్చిన రూ.3,910 కోట్ల పన్ను ఆదాయం కంటే ఇది 6.58 శాతం ఎక్కువ. ఈ ఏడాది జూన్‌లో ఐజీఎస్టీ సెటిల్‌మెంట్ రూ.1,365 కోట్లు వచ్చింది. వృత్తి పన్ను రూ.29 కోట్ల నుంచి రూ.49 కోట్లకు పెరిగింది. లిక్కర్‌పై వ్యాట్ రూ.61 కోట్ల నుంచి రూ.86 కోట్లకు, పెట్రోలియం ఉత్పత్తులపై వ్యాట్ రూ.1,380 కోట్ల నుంచి రూ.1,435 కోట్లకు పెరిగింది. ఇవన్నీ బాబు లాంటి వారికి ఆనందం కలిగించేవే. ఎందుకంటే ఆదాయం వస్తే తమ వాటా కూడా వస్తుందన్న ఆనందం. అందుకే బాబు జీఎస్టీపై నోరు మెదపడం లేదు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యాట్ స్థానంలో జీఎస్టీ పన్ను విధానాన్ని తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఇది ప్రభుత్వానికి ఆదాయం పెరగటానికి తోడ్పడింది. గత పార్లమెంట్ సమావేశాల్లో ఇన్సూరెన్స్‌పై జీఎస్టీ తగ్గించాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కోరినా నిర్మలా సీతారామన్ ఈసడించుకున్నారు. నిజానికి ప్రజల సమస్యలను తెలుసుకునే బదులు ఎదురుదాడి చేశారు. అయితే ప్రస్తుతం మధ్యతరగతి భారతీయులకు అనుగుణంగా పన్ను రేట్లలో తగ్గింపును అందించే పోతున్నట్లు వెల్లడైంది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం అనేక వస్తువుల ధరలను అధిక జీఎస్టీ బ్రాకెట్ నుంచి తక్కువ పన్నులకు మార్చాలని కేంద్ర ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు వెల్లడైంది. ఇదే నిజమైతే దీనిపై చర్చ చేయాలి. ఏయే రంగాల్లో ప్రజలు బాధపడుతున్నారో గుర్తించాలి. రాష్ట్రాల సిఎంలతో చర్చించాలి. అయితే ప్రస్తుతం మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి ఆదాయం కలిగిన ప్రజల కోసం జీఎస్టీ పన్నుల విషయంలో కూడా పెద్ద మార్పులకు కేంద్రం శ్రీకారం చుడుతోందని సమాచారం. దీనికింద 12 శాతం కింద ఉన్న అనేక వస్తువులపై పన్నును 5 శాతానికి తగ్గించనున్నట్లు వెల్లడైంది. నిజంగా ఇలాంటి ఆలోచన ఉంటే అనేక రంగాలపై పన్ను శాతాన్ని అత్యధికంగా 5శాతానికి తగ్గిస్తే మేలు. ఇకపోతే పన్నుల్లో హేతుబద్దత లేకపోవడం వల్ల చిన్నమధ్యతరగతి ప్రజలు, కంపెనీలు జీఎస్టీ కట్టుకోలేక దివాళా తీస్తున్నారు. వస్తువులపై డబుల్ డబుల్ పన్నులు పడుతున్నాయి. ఉప్పులు, పప్పులపై జీఎస్టీ పదార్ధ కూడా ఇబ్బడి దోశలపై పన్నులు వాయిస్తున్నారు. మధ్యతరగతి ప్రజలు హోటల్‌కు వెళ్లి టిఫిన్ చేయలేని దుస్థితి నెలకొంది. దేశంలో నిరుద్యోగ తీవ్రత చాలా ఎక్కువగా వుంది. దేశంలో పని చేయగలిగిన శ్రామికుల సంఖ్య 64 శాతానికి పెరిగిందని, కేవలం 37 శాతం మందికి మాత్రమే పనులు దొరికాయని ఓ నివేదిక తెలిపింది. యువతకు ఉపాధి కల్పించడం దేశం ఎదుర్కొంటున్న అతి పెద్ద సవాల్‌గా మారింది. సాంకేతిక పరిజ్ఞానం, కృత్రిమ మేధ ప్రభావంతో నిరుద్యోగం మరింత తీవ్రం కానుంది. ఐటి సేవల రంగాలలో తక్కువ నైపుణ్యం ఉంటే చాలన్న రీతిలో సాగుతోంది. ఐటి కంపెనీలు కూడా ఉద్యోగాలను ఉన్న పళంగా తీసేస్తున్నాయి. ప్రధాని మోడీ చెబుతున్నట్లుగా 2047 నాటికి దేశం సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే విద్యారంగం, వ్యవసాయరంగం కీలకమని నిపుణులు సూచిస్తున్నారు. అత్యధిక అక్షరాస్యత వున్న కేరళ తలసరి ఆదాయం దేశంలో మొదటి స్థానంలో వుంది. తర్వాత స్థానాల్లో తమిళనాడు, తెలంగాణ వున్నాయి. బీహార్ తలసరి ఆదాయం అతి తక్కువగా వుండడానికి అక్షరాస్యత కూడా ముఖ్య కారణమవుతుంది. ఆరోగ్యం, సామాజిక సంక్షేమం, గ్రామీణాభివృద్ధి రంగాలన్నింటికి నిధుల కేటాయింపులు తగ్గిపోతున్నాయి. మేక్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియా నినాదాలు రాజకీయ ప్రచారం కోసం వాడుకుంటున్నారు. ప్రపంచీకరణ ఆర్థిక విధానాల వల్ల ప్రభుత్వ సేవలు కుదించుకుపోయాయి. పేద, మధ్య తరగతి వారికి వచ్చే అరకొర ఆదాయం నుండి విద్య, వైద్యానికి చేసే ఖర్చులు పెరిగిపోయాయి. ఉపాధి అవకాశాలు తగ్గిపోవడంతో పాటు పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు ప్రజల జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. వీటిపై పన్నులు అంటే జీఎస్టీ వసూళ్లు దారుణంగా ఉన్నాయి. ఆర్థిక అంతరాలను తగ్గించడానికి సంపన్నుల మీద పన్నులు వేయడానికి మోడీ ప్రభుత్వం సిద్ధంగా లేదు. పేదరికం లేని సమాజం కోసం ప్రణాళికలు అమలు చేయడం లేదు.

వరుస గుండెపోటు మరణాలు

- కోవిడ్ వ్యాక్సినలతో సంబంధం లేదు
- పరిశోధనల వివరాలు వెల్లడిరచి ఆరోగ్య మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, (నినాదం): కరోనా మహమ్మారి తర్వాత దేశంలో ఆకస్మిక మరణాల సంఖ్య పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది.

ముఖ్యంగా 40 ఏళ్ల లోపు వారు కూడా కార్డియాక్ అరెస్ట్‌తో ప్రాణాలు కోల్పోతుండటం కలవరపెడుతోంది. కర్నాటక లోని హసన్ జిల్లాలో వరుస గుండెపోటు మరణాలపై ఆందోళన వ్యక్తం అవుతోంది. ఈ నేపథ్యంలో ఐసీఎంఆర్, ఎయిమ్స్ వంటి సంస్థలు దీనిపై పరిశోధనలు చేపట్టి కీలక విషయాలు వెల్లడిరచాయి. ఈ మరణాలకు, కొవిడ్ వ్యాక్సిన్లతోఎలాంటి సంబంధం లేదని తమ అధ్యయనాల్లో తేలినట్లు స్పష్టం చేశాయి. మునుపటి అనారోగ్య సమస్యల ప్రభావమే ఆయా వ్యక్తుల మరణాల్లో కీలక అంశమని పేర్కొన్నాయి. ఈమేరకు అధ్యయనాల నివేదికలను కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తాజాగా ప్రకటించింది. జన్యుపరమైన సమస్యలు, జీవన శైలి, మునుపటి అనారోగ్యాలు.. ఇలా ఏవైనా కావొచ్చు‘ అని అధ్యయనాల్లో తెలిపాయి. ఈ ఆకస్మిక మరణాలకు కొవిడ్ టీకాలే కారణమంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని, తప్పుదోవ పట్టించేవేనని పునరుద్ఘాటించాయి. ఆధారాల్లేకుండా చేసే ఇలాంటి ప్రచారాలు వ్యాక్సిన్లపై విశ్వసనీయతను దెబ్బతీస్తాయని ఆందోళన వ్యక్తంచేశాయి. కొవిడ్ మహమ్మారి సమయంలో ఈ టీకాల వల్లే ఎంతోమంది ప్రాణాలు నిలిచాయని గుర్తు చేశాయి. 18–45 ఏళ్ల వయసు వారిలో ఆకస్మిక మరణాలు సంభవించడంపై ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్), నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ (ఎన్‌సీడీసీ), ఎయిమ్స్ పరిశోధనలు చేశాయి. 2023 మే–ఆగస్టు మధ్య 19 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని పలు ఆసుపత్రుల్లో సర్వే చేశాయి. ఆరోగ్యంగా కన్పించినప్పటికీ 2021 అక్టోబరు నుంచి 2023 మార్చి మధ్య ఉన్నట్టుండి మరణించిన వారి డేటాను పరిశీలించాయి. వీటిని అధ్యయనం చేసిన తర్వాత.. ఈ ఆకస్మిక మరణాలకు కొవిడ్ వ్యాక్సిన్లతో ఎలాంటి సంబంధం లేదని గుర్తించినట్లు ఆయా సంస్థలు వెల్లడిరచాయి.‘భారత్‌లో కొవిడ్ వ్యాక్సిన్లు సురక్షితం, సమర్థవంతమైనవి. వీటివల్ల దుష్ప్రభావాలు చాలా అరుదైన సందర్భాల్లో మాత్రమే కన్పించాయి. గుండె సంబంధిత ఆకస్మిక మరణాలకు అనేక కారణాలు ఉన్నాయి.

డిమాండ్‌కు అనుగుణంగా పంటలకు ప్రోత్సాహం ఏదీ

వ్యవసాయానుబంధ రంగాలకు దక్కని ఊరట- నిపుణుల సలహాలు పట్టించుకోని పాలకులు

న్యూఢిల్లీ, (నినాదం):దేశంలో వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలను అభివృద్ధి చేయ లేనంతకాలం ఈ దేశం ఆర్థికంగా పురోగమించదని నిపుణులు పదేపదే సూచిస్తున్నా..అందుకు అనుగుణంగా అడుగులు వేయడం లేదు. దేశ జనాభాకు అనుగుణంగా అవసరమైన పంటలను ప్రోత్సహించాలి. వ్యవసాయ దిగుబడులను తగ్గించి, ఎగుమతులను పెంచుకోవాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలను ప్రోత్సహించాలన్న సూచనలు పెడచెవిన పెడుతున్నారు. ఈ క్రమంలో వ్యవసాయానుబంధ రంగాలను బలోపేతం చేయడం మినహా మరో గత్యంతరం లేదు. అయినా ఇటువైపు పాలకులు దృష్టి సారించడం లేదు. వ్యవసాయ రంగం నిర్లక్ష్యానికి గురి కావడంతో ఆహారభద్రత కూడా లేకుండా పోతున్నది. ఈ క్రమంలో వ్యవసాయాన్ని బలోపేతం చేస్తు తప్ప దేశం ఆర్థికంగా అభివృద్ధి సాధించలేదు. నదుల అనుసంధానం జరగడం లేదు. పూర్తి విద్యుత్ ఉత్పత్తి దిశగా పెట్టబడులు రావడం లేదు. మన దేశం అభివృద్ధి సాధించాలంటే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉండాలని మోడీ ప్రకటించారు. అధికారంలోకి వచ్చిన కొత్తలో వ్యవసాయాన్ని అభివృద్ధి చేసి, రైతుల ఆదాయాన్ని రెండిరతలు చేస్తానన్న మోడీ హామీ పదేళ్లయినా అమలు కావడం లేదు. దేశ జనాభాలో 60 శాతం మందికి పైగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. అయినా ఈ రంగాన్ని పైకి తీసుకుని రావడం, వ్యవసాయాధారిత పరిశ్రమలను ప్రోత్సహించడం జరగడం లేదు. పప్పుల ధరలు పెరుగుతున్నా, మన దేశంలో పప్పు పంటలను ప్రోత్సహించడం లేదు. నూనె ధరలు పెరుగుతున్నా, నూనెగింజల పంటలకు ప్రోత్సాహం దక్కడం లేదు. 2018–19 నాడు 7.8 శాతం అభివృద్ధితో వున్న వ్యవసాయరంగం 2024 మార్చి నాటికి 0.6 శాతానికి పడిపోయింది. వేగంగా దిగజారిపోతున్న వ్యవసాయ రంగాన్ని ఆదుకోవలసి వుంది. కానీ అలాంటి ప్రయత్నాలు జరగడం లేదు. ఆహార సబ్సిడీకి రూ.7,082 కోట్లు తగ్గించేశారు. రానున్న రోజుల్లో ఎరువులు, పురుగు మందుల ధరలు మరింతగా పెరుగుతాయి. పంటల పెట్టుబడి సహాయం పెంచకుండా, కనీస మద్దతు ధర, ఉచిత బీమా అమలు చేయకుండా వ్యవసాయ సంక్షోభాన్ని బిజెపి ప్రభుత్వం మరింత తీవ్రం చేస్తున్నది. ఆహార సబ్సిడీ తగ్గించడంతో పేదలకు అందుతున్న రేషన్ సరుకుల కోటా తగ్గిపోతుంది. ఆకలి కేకలు పెరుగుతాయి. వ్యవసాయ కూలీలకు, పేద రైతులకు కొంత ఊరటనిస్తున్న గ్రామీణ ఉపాధి హామీ పథకానికి గత బడ్జెట్‌లో కేటాయించిన రూ.86 వేల కోట్లలో, ఇప్పటికే చేసిన పనులకు చెల్లించాల్సిన బకాయిలు 44,500 కోట్ల వరకు ఉన్నట్లు అంచనా. ఇంత తక్కువ డబ్బుతో కోట్ల మంది పేదలకు పనులు ఎలా కల్పిస్తారన్నది అర్థం కావడం లేదు. అన్నింటికి మించి ఉపాధి పనులను వ్యవసాయానికి అనుబంధిం చాలన్న డిమాండ్ పట్టించుకోవడం లేదు. దేశంలో వ్యవసాయ కూలీలు దొరకడం లేదు. పండిరచిన పంటలకు గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. అలాగే సామాన్యులకు తిండిగింజలు దొరకడం లేదు. అధిక ధరలతో సామాన్యులు ఉప్పులు, పప్పులు కొనుక్కోలేక పోతున్నారు. ఈ సమస్యలను పార్లమెంటు చర్చించదు. బయటా చర్చించడం లేదు. దీంతో ప్రధాన సమస్యలపై ప్రజల ఆవేదన పట్టించుకోవడం మానేశారు.

భూమాతకు శాపంగా ప్లాస్టిక్ వ్యర్థాలు

నేడు ప్రపంచమంత ప్లాస్టిక్‌మయం అయ్యింది. ప్లాస్టిక్ కనబడని గృహం లేదు, వాడని మనిషి లేదు. ఎక్కడ చూసినా ఏమున్నదా గర్వకారణం, సర్వం గరళ ప్లాస్టిక్ బ్యాగుల బూతమే. వాడడానికి సౌకర్యంగా, మన్నిక కలిగిన గుణాలు ప్లాస్టిక్స్ స్వంతం. చెవులను శుభ్రం చేసుకునే ఇయర్ బడ్ నుంచి, ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, పాలు/నూనె/ద్రవాల ప్యాకెట్లు, వాటర్ పాటిల్స్, పానీయాలు తాగే స్ట్రాలు, వంటింటి సరుకులు నిల్వ చేసే డబ్బాలు, కుర్చీలు, పలు రకాల పర్నీచర్లు, పిల్లల ఆట బొమ్మల వరకు ఎక్కడ చూసినా, ఏ దుకాణానికి వెళ్లినా సర్వం ప్లాస్టిక్ వస్తువులు లేదా ప్యాకేజ్‌లు కనిపిస్తున్నాయి. నాడు కర్రకు ప్రత్యామ్నాయంగా, వర ప్రసాదంగా 1930ల్లో కనుగొనబడి, 1970–1980లో వాడకం మొదలైన ప్లాస్టిక్ ఉత్పత్తులు నేడు సముద్ర జలాలు, సాగు నేలలను సహితం విషతుల్యం చేసే దుస్థితి వరకు ప్లాస్టిక్ బూతం చేరింది. వాడి పడేసిన ప్లాస్టిక్ ఉత్పత్తులు జీవ విచ్చిన్నం కావడానికి 100 నుంచి 1000 ఏండ్లు పడుతున్నది. రసాయనశాస్త్ర పరంగా చిన్న చిన్న అణువు అనేకం రసాయన చర్యల ద్వారా కలిసి అతి పెద్ద శృంఖలాలు ఏర్పడి, ప్లాస్టిక్ బృహదణువులుగా లేదా పాలిమర్స్‌గా పిలువబడతాయి. పాలిథీన్ కవర్స్, పివిసి పైప్స్ లాంటి ప్రధాన ప్లాస్టిక్ ఉత్పత్తుల గూర్చి మనకు తెలుసు.

అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినం :

ఒక నాడు షాపుల్లో పర్యావరణహిత పేపర్ ప్యాకింగ్ చేసే అలవాటు ఉండేది. మనం ఏ వస్తువును కొన్నా ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల్లోనే ఇంటికి తెచ్చుకుంటాం. ప్రపంచవ్యాప్తంగా సాలీనా 5 ట్రిలియన్ల ప్లాస్టిక్ బ్యాగులు తయారు చేయబడడం, నిమిషానికి 1 మిలియన్ బ్యాగులు వాడడం, ప్రతి మనిషి సగటున 25 నిమిషాలకు ఒక ప్లాస్టిక్ బ్యాగు వాడడం జరుగుతున్నది. విచ్చలవిడిగా, విచక్షణారహితంగా వాడుతున్న ప్లాస్టిక్ బ్యాగుల పర్యావరణానికి అత్యంత ప్రమాదకరమని మేల్కొనవలసిన సమయం ఆసన్నమైంది. ప్లాస్టిక్ బ్యాగుల వినియోగంతో దాదాపు ఒక లక్ష సముద్ర జంతువుల మనుగడ ప్రశ్నార్థకం అయ్యింది. ఈ ప్రమాదాన్ని గుర్తించిన అంతర్జాతీయ పౌర సమాజం ప్రమాదకర ప్లాస్టిక్ బ్యాగుల వినియోగం పట్ల అవగాహన కల్పించడానికి, వాటి దుష్ప్రభావాలను వివరించడానికి ప్రతి ఏట 03 జూలై రోజున "అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినం" పాటించుట ఆనవాయితీగా వస్తున్నది. అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినం వేదికగా ప్లాస్టిక్ బ్యాగుల వాడకాన్ని పూర్తిగా తగ్గించడం, వాటి విష ప్రభావాలను వివరించడం, వాటికి పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను వెతకడం, పర్యావరణ పరిరక్షణకు కంకనబద్దులు కావడం లాంటి అంశాలను అవగాహన పరుస్తారు.

ప్లాస్టిక్ బ్యాగులు లేని పౌర సమాజ నిర్మాణం సాధ్యమా !

మన ఇంట్లో ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని తగ్గించుకోవడం, ప్లాస్టిక్ కవర్స్‌కు బదులుగా పేపర్ లేదా క్లాత్ బ్యాగులు వాడడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బ్యాగులను నిషేధించడం, తప్పనిసరి అయినపుడు ఒక్క ప్లాస్టిక్ బ్యాగును తిరిగి పలు మార్లు వాడడం, ప్లాస్టిక్ బ్యాగులు లేని మార్కెటింగ్ రోజులను తిరిగి పొందడం, సహజ ఉత్పత్తులతో బ్యాగులను తయారు చేసుకొని వాడడం లాంటి చర్యలకు పూనుకోవలసిన సమయం ఆసన్నమైంది. ఇలాగే నిర్లక్ష్యం చేస్తే మైక్రో ప్లాస్టిక్ అవశేషాలు మానవ శరీరంలోకి చేరి తీవ్ర అనారోగ్యాలకు కారణం కావడం, సకల జీవ కోటి మనుగడ ప్రశ్నార్థకం కావడం జరుగుతుంది. నేడు ప్లాస్టిక్ వ్యర్థాలు భూగ్రహానికి శాపాలుగా మారుతున్నాయి. సారవంతమైన నేలల్ని, సముద్ర నదీ జలాలను ప్లాస్టిక్ బ్యాగులు కలుషితం చేస్తున్నాయి. అన్నీ తెలిసిన నరుడు నరకానికి నిచ్చెనలు వేస్తున్నాడు. తను ప్రమాదంలో పడడమే కాకుండా సకల జీవరాశులను కూడా ప్రమాదంలోకి నెడుతున్నాడు నేటి డిజిటల్ యుగపు మానవుడు. అందుకే తక్షణమే ప్లాస్టిక్ బ్యాగు రహిత సమాజ స్థాపనకు ప్రతిన బూనుదాం, మన రేపటి ఆరోగ్యాలను మనమే కాపాడుకుందాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి, 9949700037

బహుముఖ ప్రజ్ఞాశాలి, వ్యక్తిత్వ

వికాసానికి మార్గదర్శి పట్టాభిరామ్

ప్రముఖ ఇంద్రజాలికుడు, వ్యక్తిత్వ వికాస నిపుణుడు బి వి పట్టాభిరామ్ మంగళ వారం గుండె పోటుతో మృతి చెందడంతో ఒక గొప్ప అపూర్వ అపురూప కళాకారుడిని తెలుగు కళామతల్లి కోల్పోయింది. బి.వి. పట్టాభిరామ్ (భావరాజు వేంకట పట్టాభిరామ్) తెలుగు ప్రజలకు సుపరిచితమైన మానసిక విజ్ఞాన ప్రసారకుడు. వ్యక్తిత్వ వికాస నిపుణుడిగా, హిప్నాటిస్టుగా, రచయితగా, ఇంద్రజాలికుడిగా, ప్రసంగకర్తగా, సమకాలీన మానవ మనస్సు రహస్యాలను అన్వేషించిన అభ్యుదయవేత్తగా భారతదేశం మొత్తంలో పేరుగాంచారు. ఆయన అంతఃప్రయాణం వేలాది మందికి వెలుగునివ్వగా, బాహ్య ప్రపంచంలో అనేక రంగాల్లో తనదైన ముద్ర వేసిన ఒక బహుముఖ ప్రజ్ఞాశాలి. తూర్పుగోదావరి జిల్లాకు చెందిన రావ్ సాహెబ్ భావరాజు సత్యనారాయణ, లక్ష్మీకాంతమ్మ దంపతులకు పుట్టిన పట్టాభిరామ్ 15 మంది సంతానంలో ఒకరు. బాల్యంలోనే జ్ఞాపకశక్తి, విశ్లేషణా బలంతో గరిష్ట స్థాయికి ఎదిగే వాడని గురువులు గుర్తించారు. కాకినాడలో ఉన్నత విద్య చదువుతూ, ఇంద్రజాల కళపై ఆకర్షితుడయ్యారు. అప్పుడు ప్రముఖ మాంత్రికుడు ఎంబేర్ రావు వద్ద శిక్షణ తీసుకుని మాయాజాలం నేర్చుకున్నారు. విద్యాభ్యాసంలో ఆయన బహుశాఖా ప్రతిభ స్పష్టంగా కనిపించింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి సైకాలజీ, ఫిలాసఫీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో పీహెచ్‌డీ, ఇతర పలు రంగాల్లో కూడా స్నాతకోత్తర విద్యను అభ్యసించారు. హిప్నోథెరపీ, యోగా, కౌన్సిలింగ్, జర్నలిజం వంటి విభిన్న రంగాల్లో పీహెచ్‌డీలు, డిప్లొమాలను పూర్తి చేసి, అవి అన్ని సమాజ సేవకు వినియోగించారు. పట్టాభిరామ్ తన జీవితం మొత్తాన్ని వ్యక్తిత్వ వికాసానికి అంకితం చేశారు. విద్యార్థులు, యువత, ఉద్యోగార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వంటి అనేక వర్గాలకు ప్రత్యేక శిక్షణా తరగతులు, అవగాహనా సదస్సులను నిర్వహించారు. ఆయన మాటల్లో మంత్రసక్తి ఉంది. "మనస్సుని గెలిచేవాడే జీవితాన్ని గెలవగలడు" అన్న ఆయన సందేశం జనసామాన్యంలో విస్తరించింది. ఆకాశవాణి, దూరదర్శన్, వివిధ టీవీ చానెల్లు, వర్క్‌షాపులు, శిక్షణా శిబిరాల ద్వారా ఆయన సందేశం లక్షల మందికి చేరింది. హిప్నాటిజం పట్ల ఉన్న అపోహలను తొలగించి, దీనిని ఒక మానసిక చికిత్సా పద్ధతిగా ప్రజలకు అందించారు. "సంస్కార హిప్నోథెరపీ" అనే రూపంలో భావోద్వేగ శుద్ధిని సాధించే మార్గాలను పరిచయం చేశారు. ఆయన హిప్నోథెరపీ ప్రదర్శనలను చూసినవారికి అది మంత్రిక విద్య కాదు, మనోవైద్య విధానమని స్పష్టమైంది. వైద్య రంగంలో కూడా ఆయన సేవలు విశేషం. క్యాన్సర్, ఫోబియా, డిప్రెషన్, నిద్రలేమి వంటి అనేక సమస్యలకు హిప్నోథెరపీ ద్వారా పరిష్కారాలు సూచిస్తూ డాక్టర్లతో కలిసి పనిచేశారు. ఆయుర్వేద, యోగా, మానసిక చికిత్సల సమన్వయంతో ప్రత్యేక మోడల్‌ను అభివృద్ధి చేశారు. రచయితగా ఆయన రచనలు లక్షలాది పాఠకుల జీవితాల్లో మార్పు తీసుకు వచ్చాయి. "విజయం నీ చేతుల్లోనే", "ఆత్మ విశ్వాసమే ఆయుధం", "ఆలోచనలే ఆయుధాలు", "జీవిత వికాస మార్గం", "మీరు విజేతలు కావచ్చు", "సమర్థమైన చదువు ఎలా చదవాలి?", "Exam fear ని ఎలా జయించాలి?" వంటి పుస్తకాలు ప్రత్యేకంగా గుర్తించ దగినవి. ఈ రచనలు తెలుగుతో పాటు ఇంగ్లీషు, తమిళం, కన్నడ భాషల్లోనూ వెలువడ్డాయి. 1990లలో ఆంధ్రప్రభ సచిత్రవార పత్రికలో "బాలలకు బంగారుబాట" శీర్షికతో బాలల అభ్యుదయానికి రచనలు చేశారు. "బాలజ్యోతి" పత్రికలో "మాయావిజ్ఞానం" పేరిట ఇంద్రజాలంలోని శాస్త్రీయ కోణాన్ని తెలియజేశారు. పట్టాభిరామ్ అంతర్జాతీయ స్థాయిలో కూడా గుర్తింపు పొందారు. అమెరికా, ఆస్ట్రేలియా, మలేషియా, సింగపూర్, అరబ్ దేశాల్లో వర్క్‌షాపులు నిర్వహించి భారతీయ సైకాలజీ విజ్ఞానాన్ని ప్రపంచానికి పరిచయం చేశారు. విద్యార్థులకు, టీచర్లకు, మేనేజర్లకు, వైద్యులకు – వర్గం లేకుండా ప్రతి ఒక్కరికి జీవితానుభవాలతో మేళవించిన ఆత్మవిశ్వాసాన్ని అందించారు. సినిమా రంగంలో కూడా ఆయన ఆకస్మికంగా కనిపించినా, నటుడిగా తక్కువ సన్నివేశాల్లో తన అభినయ ప్రతిభను చూపించారు. ఇంద్రజాలికుడిగా, హిప్నాటిస్టుగా, రచయితగా, ప్రసంగకర్తగా, పత్రికా వ్యాసకర్తగా, ఆయన విస్తరణ అర్థం చేసుకోవడానికే సమయం కావాలి. పట్టాభిరామ్ జీవిత భాగస్వామి జయ, తన భర్తతో కలిసి వ్యక్తిత్వ వికాస కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. కుమారుడు ప్రశాంత్ తన తండ్రి వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లే ప్రయత్నాల్లో ఉన్నాడు. హైదరాబాద్‌లో గుండె పోటుతో బి.వి. పట్టాభిరామ్ మృతి చెందారు. ఆయన మరణం సైకాలజీ, వ్యక్తిత్వ వికాస రంగాలకు తీరని లోటుగా నిలిచింది. అయినా ఆయన ప్రవేశపెట్టిన భావాల విత్తనాలు మనసుల్లో మొలకెత్తుతూనే ఉన్నాయి. బి.వి. పట్టాభిరామ్ పేరు మానవ మానసిక వికాస చరిత్రలో చిరస్థాయిగా నిలవనిది. మన జీవితాల్లో ఒత్తిడి, అనిశ్చితి, గందరగోళం మధ్య ఆలోచనలే ఆయుధాలు అన్న ఆయన పాఠం జీవన మార్గదర్శకంగా నిలుస్తుంది. తన వ్యక్తిత్వంలో జ్ఞానాన్ని, హాస్యాన్ని, శాంతాన్ని మేళవించిన ఈ మేధావి పేరు, పుస్తకాలు, ప్రసంగాలు – తరతరాల పాఠశాలలపై తన ప్రభావాన్ని కొనసాగిస్తూనే ఉంటాయి.

రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494

బీహార్‌లో బూత్‌స్థాయి

ఏజెంట్ల పెంపు

- ఆందోళనలు రాకుండా ముందే చర్యలు
- నివాసం ఉన్న చోటే ఓటు ఉండాలని ఆదేశం

న్యూఢిల్లీ, (నినాదం): బీహార్‌లో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కోసం బూత్ స్థాయి ఏజెంట్ల (బిఎల్ఎ)ను పెంచాలని ఎన్నికల కమిషన్ బుధవారం ఆదేశించింది. తర్వాత ఆందోళనలు లేవనెత్తకుండా ముందుగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. బీహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రణాళిక ప్రకారం సజావుగా కొనసాగుతోందని, జూన్ 24న జారీ చేసిన ఆదేశాలను పాటిస్తోందని ఇసి పేర్కొంది. ఎస్ఐఆర్ ప్రక్రియ గురించి రాజకీయ పార్టీలతో బుధవారం జరగాల్సిన సమావేశాన్ని వాయిదా వేసినట్లు ఇసి వర్గాలు తెలిపాయి. భారీ కసరత్తులో సుమారు లక్షమంది శిక్షణ పొందిన బూత్ లెవల్ అధికారులు, 243 మంది ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు, 38 జిల్లా, ఎన్నికల అధికారులు, 9 డివిజన్ల కమిషనర్లు,బీహార్ ప్రధాన ఎన్నికల అధికారి సమన్వయంతో లక్షమంది వాలంటీర్లు పాల్గంటారు. ఇసిఐ ద్వారా నమోదు చేసిన గుర్తింపుపొందిన జాతీయ, రాష్ట్రీయ రాజకీయ పార్టీలు ఇప్పటికే పోలింగ్ స్టేషన్లలో 1.5లక్షలకు పైగా బూత్ లెవల్ ఏజెంట్లను నియమించుకున్నప్పటికీ, పార్టీలు అదనపు బిఎల్ఎలను నియమించడానికి సమయం ఉందని ఆ వర్గాలు పేర్కొన్నాయి. తర్వాత ఫిర్యాదు చేయడం కన్నా ముందుగానే ఎక్కువ మంది బిఎల్ఎలను నియమించాలని ఇసి వర్గాలు తెలిపాయి. ఇదిలావుంటే ప్రజలు తాము ఎక్కడ నివాసం ఉంటున్నారో అక్కడే ఓటర్లుగా నమోదు చేసుకోవాలని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ స్పష్టం చేశారు. తమకు సొంత ఇల్లు వేరే చోట ఉందని అక్కడ ఓటరుగా నమోదు చేసుకోకూడదన్నారు. బిహార్‌లో ఓటర్ల జాబితాలను ప్రత్యేకంగా ముమ్మర తనిఖీ చేస్తున్ననేపథ్యంలో ఆయన ఈమేరకు తెలిపారు. నివాసం ఉంటున్న చోటే ఓటు ఉండాలన్న నిబంధన పాటించాలని అన్నారు. ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం ప్రజలు తాము ఏ అసెంబ్లీ నియోజకవర్గంలో నివాసం ఉంటున్నారో అక్కడ మాత్రమే ఓటు హక్కు పొందాలని తనను కలిసిన బూత్ స్థాయి అధికారులకు సీఈసీ వివరించారు. ఢల్లీలో నివాసం ఉంటూ పట్నాలో ఇల్లు ఉందని అక్కడ ఓటుహక్కు పొందలేరని పేర్కొన్నారు. ప్రజలు తాము వలస వెళ్లిన చోట ఓటరుగా నమోదు చేసుకోవచ్చని, కాని పాత నియోజకవర్గంలో ఓటరు కార్డును ఉంచుకోవడం శిక్షార్హమైన నేరమని ఈసీ అధికారులు తెలిపారు.

టిబెట్ బౌద్ధగురువు ఎంపికలో చైనా జోక్యం సహించడం

తన వారసత్వం కొనసాగాలా లేదా అన్నది ప్రజలే నిర్ణయిస్తారు
సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన దలైలామా

న్యూఢిల్లీ, (నినాదం):

టిబెట్ బౌద్ధమత అత్యున్నత గురువు దలైలామా తాజాగా చైనాకు షాక్ ఇచ్చారు. 15వ దలైలామా ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని.. దానిని నిర్వహించే అధికారం గాడెన్ ఫోడ్రోంగ్ ట్రస్ట్‌కు మాత్రమే ఉందని తేల్చిచెప్పారు. ఈమేరకు ఆయన సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు.తన వారసత్వం కొనసాగాలా, వద్దా అనే విషయాన్ని ప్రజలే నిర్ణయిస్తారని తాను 1969లోనే వెల్లడిరచినట్లు దలైలామా పేర్కొన్నారు. తాజా అభిప్రాయాల ఆధారంగా గాడెన్ ఫోడ్రోంగ్ ట్రస్ట్ మాత్రమే దలైలామా పునర్జన్మను నిర్ణయిస్తుందని.. ఈ ప్రక్రియలో మరెవరికీ జోక్యం చేసుకొనే అధికారం లేదని తేల్చిచెప్పారు. 2011 సెప్టెంబర్ 24నే తాను టిబెట్ బౌద్ధ మత పెద్దలు, నాయకులు, ఇతర సంస్థలతో భేటీ నిర్వహించి.. తన వారసుడి ఎంపిక కొనసాగించాలా..? అనే అంశంపై అభిప్రాయాలు కోరినట్లు పేర్కొన్నారు. దీనికి అన్నివర్గాల నుంచి సానుకూల స్పందనలు వచ్చాయన్నారు. స్పందించిన వారిలో టిబెట్ మతపెద్దలు, చైనాలోని వారు కూడా ఉన్నట్లు వెల్లడిరచారు. తన వారసత్వం భవిష్యత్తులో కొనసాగాలని వారంతా కోరుకున్నట్లు తెలిపారు. చాలా ఏళ్ల క్రితం దలైలామా ఒక దశలో తనతోనే ఈ సంప్రదాయం ముగిసిపోతుందని ఆందోళన చెందారు. కానీ, ఆ తర్వాత తన పునర్జన్మ టిబెట్ బయట జరగొచ్చని చెప్పారు. టిబెట్‌ను గుప్పిట పెట్టుకోవడానికి తమ చెప్పుచేతల్లో ఉండే కీలుబొమ్మను దలైలామా వారసుడిగా ఎంపిక చేయాలని చైనా ఎప్పటినుంచో ఉబలాటపడుతోంది. ఆ ప్రాంతాన్ని 1950లో ఆక్రమించిన చైనా– ఆ తరవాత దాన్ని తన భూభాగంలోకి మార్చేందుకు ఎన్నో ప్రయత్నాలు చేసింది. ముఖ్యంగా చైనీస్ మూలాలున్న హన్ జాతి ప్రజలు ఇబ్బడిముబ్బడిగా టిబెట్‌లో స్థిరపడేలా చేసింది. ఆక్రమణ తరవాత లక్షల సంఖ్యలో అక్కడి చిన్నారులను దూర ప్రాంతాలకు తరలించి వారికి బ్రెయిన్ వాష్ చేసింది. అక్కడి పీఠభూమిలో విస్తారంగా బొగ్గు, రాగి, క్రోమియం, లిథియం, జింక్, సీసం, బోరాన్ నిక్షేపాలు ఉండడంతో వాటిపైనా చైనా కన్నేసింది. టిబెట్‌పై పట్టు కోసం భవిష్యత్తులో దలైలామా స్థానాన్ని కబ్జా చేయాలని చైనా భావించింది. ఆ స్థానం ఎంపికలో పంచయిన్ లామా పాత్ర చాలా కీలకం. టిబెట్‌లోనే ఉండిపోయిన పంచయిన్ లామా 1989లో అనుమానాస్పద స్థితిలో మరణించారు. ఆయనపై విష ప్రయోగం చేశారంటారు. పంచయిన్ లామా వారసుడిగా ఎంపికైన బాలుడిని తన అధీనంలో ఉంచుకొన్నట్లు కొన్నేళ్ల కిందట బీజింగ్ ప్రకటించింది.

పంపుసెట్లకు ఉచితంగా సౌర విద్యుత్

- ప్రతి ఇంట్లో సౌర విద్యుత్ ఏర్పాటుకు చర్యలు
- రాయలసీమ హార్టికల్చర్ హబ్‌గా కుప్పం నియోజకవర్గం
- స్వర్ణ కుప్పంలో భాగంగా రూ.1292.74 కోట్ల అభివృద్ధి పనులు
- తుమ్మిశిల ప్రజావేదికలో సీఎం చంద్రబాబునాయుడు

చిత్తూరు, జూలై2(నినాదం న్యూస్): రైతుల పంపుసెట్లకు ఉచితంగా సౌర విద్యుత్ అందిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. శాశ్వతంగా విద్యుత్ ఛార్జీలు చెల్లించే పనిలేకుండా ప్రతి ఇంట్లో సౌర విద్యుత్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. రాయలసీమ హార్టికల్చర్ హబ్‌గా నియోజకవర్గం నిలవబోతోందని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం రెండూ సమానంగా ఉండాలి. సంపద సృష్టించి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలి. కుప్పం ప్రజలు తొమ్మిదిసార్లు నన్ను ఎమ్మెల్యేగా ఆశీర్వదించారు. వైకాపా పాలనలో రాష్ట్రంలో విధ్వంసం జరిగింది. అది తలుచుకుంటే భయమేస్తోంది. వ్యవస్థలను నాశనం చేశారు. చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో రూ.1292.74 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం తుమ్మిశిలో నిర్వహించిన 'ప్రజావేదిక' సభలో చంద్రబాబు మాట్లాడారు. కుప్పం రూపురేఖలు మార్చబోతున్నామని అన్నారు. గుంతలు లేని రోడ్లు చేస్తామని చెప్పాం.. పూర్తిచేశాం. కుప్పంలో రూ.1292.74కోట్లతో పనులు చేపట్టాం. రూ.3829 కోట్లతో హంద్రీనీవా ద్వారా చివరి ఆయకట్టుకు నీళ్లిస్తాం. 10 లక్షల లీటర్ల పాల ఉత్పత్తి నియోజకవర్గంగా కుప్పం నిలిచేలా చర్యలు చేపడతాం. పీఎం సూర్యఘర్ కింద మూడు కిలో వాట్ల విద్యుత్ ఉత్పత్తికి బీసీలకు రూ.98 వేల రాయితీ ఇస్తాం. కుప్పం ప్రాంతానికి విమానాశ్రయం వస్తుంది. కుప్పం–హోసూరుకు సమాంతరంగా మరో రోడ్డు నిర్మాణం జరుగుతుంది. నియోజకవర్గానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు రానున్నాయని చంద్రబాబు తెలిపారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా బుధవారం బెంగళూరు నుంచి కుప్పం చేరుకున్న సీఎంకు జిల్లా, కుప్పం నియోజకవర్గ నేతలు, కలెక్టర్ సుమిత్ ఇతర ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. స్వర్ణ కుప్పం ప్రాజెక్టులో భాగంగా మొత్తం రూ.1292.74 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి, సంక్షేమ, ప్రత్యేక పథకాలను ముఖ్యమంత్రి ప్రారంభించారు. వీటిలో ఇప్పటికే రూ.125.13 కోట్ల విలువైన అభివృద్ధి పనులు పూర్తి అయ్యాయి. రూ.47 కోట్లతో 30 కిలోమీటర్ల మేర హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులు పూర్తయ్యాయి. రూ. 42.5 కోట్ల వ్యయంతో 46 కిలోమీటర్ల మేర సీసీ రహదారులు, 65 కిలోమీటర్ల బీటీ రోడ్లు పూర్తి అయ్యాయి. అలాగే తాగునీటి సరఫరా నిమిత్తం రూ.8.97 కోట్లతో పనులు పూర్తి అవగా.. గోకులం షెడ్లు రూ.7.63, వీధిదీపాలు రూ.3.7 కోట్లు, రూ.1.64 కోట్లతో పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తి అయ్యింది. 1000 మంది మహిళా లబ్ధిదారులకు కొత్తగా గ్యాస్ కనెక్షన్లు, 3041 మంది లబ్ధిదారులకు కొత్తగా పెన్షన్లను ముఖ్యమంత్రి అందజేశారు. 7,488 ఎస్సీ ఎస్టీ గృహాలకు రూ.21.80 కోట్ల వ్యయంతో పీఎం సూర్యఘర్ యోజన కింద సోలార్ రూఫ్ టాప్ ప్యానెళ్లు ఏర్పాటు చేశారు. వచ్చే ఏడాది జనవరి నాటికల్లా సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించారు. అలాగే కుప్పం నియోజకవర్గంలో చెత్త సేకరణకు 130 ఎలక్ట్రిక్ ఆటోలను సీఎం ప్రారంభించారు. ఇంటింటి చెత్త సేకరణకు ఎలక్ట్రిక్ ఆటోలను వినియోగిస్తున్న తొలి నియోజకవర్గంగా కుప్పం అవతరించనుంది. కామన్ ట్రీట్మెంట్ సెంటర్‌లో చెత్తను రీసైకిల్ చేయటం ద్వారా జీరో ల్యాండ్ ఫిల్ పాలసీ అమలు చేస్తున్న నియోజకవర్గంగా కుప్పం నిలువనుందన్నారు. అలాగే సేటీఎం సంస్థ సీఎస్ఆర్ నిధులతో అడ్వాన్స్డ్ లైఫ్ సపోర్ట్ అంబులెన్సులను సీఎం ప్రారంభించారు. 400 అంగన్‌వాడీ కేంద్రాల్లో కేర్ అండ్ గ్రో కార్యక్రమాన్ని కూడా మొదలుపెట్టారు. పీఎం కుసుమ్ పథకం కింద రూ.564 కోట్లతో వ్యవసాయ ఫీడర్లకు సౌర విద్యుత్ అందించే కార్యాచరణ రూపొందించారు. దీని ద్వారా 32,106 వ్యవసాయ పంపుసెట్లకు సౌర విద్యుత్ అందనుంది. కుప్పంలో టూరిజం అభివృద్ధికి తోడ్పడనున్న లీ కంఫర్ట్ 3 స్టార్ రిసార్ట్‌ను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. 1387 మంది దివ్యాంగులకు ఉపకరణాలను అందజేశారు. అలాగే 400 మంది డ్వాక్రా మహిళలకు ఈ–సైకిళ్ల సీఎం చేతుల మీదుగా పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీ దగ్గుమల్ల ప్రసాద్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, అధికారులు పాల్గొన్నారు.

తమిళనాడులో పవన్‌పై కేసు

- మండిపడ్డ బీజేపీ అధ్యక్షుడు మాధవ్

విజయవాడ, జూలై2(నినాదం న్యూస్): ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, బీజేపీ నేతలపై తమిళనాడులో కేసు పెట్టడం మురుగన్‌పై దాడిగా భావిస్తామని ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. పవన్ కల్యాణ్, బీజేపీ నేతలపై తమిళనాడు ప్రభుత్వం కేసు పెట్టడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో తమిళనాడు ప్రభుత్వంపై మాధవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే తమిళనాడు ఎన్నికల్లో డీఎంకే ఓటమి తథ్యమని పీవీఎన్ మాధవ్ తెలిపారు. తమిళనాడులోదుర్మార్గపు పాలన ఉందని విమర్శించారు. సనాతన ధర్మం నాశనం అయిపోవాలని, వేదాంగాలపైన నీచమైన ఆలోచన కలిగిన ప్రభుత్వం తమిళనాడులో ఉందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం విజయవాడలో జాతీయ హిందూ ధార్మిక సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పలువురు మఠాధిపతులు, పీఠాధిపతులు, మాధవ్, గజల్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడారు. అన్నామలైకి అండగా పవన్ కల్యాణ్ కూడా రంగంలోకి దిగారని చెప్పుకొచ్చారు. పవన్ కల్యాణ్, అన్నామలైకి తాము అండగా ఉంటామని పీవీఎన్ మాధవ్ ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా గోమాతను జాతీయ జంతువుగా గుర్తించాలని స్వామి శ్రీనివాసానంద సరస్వతి సూచించారు. ఉత్తరాదిలో చాలా దేవాలయాలు మద్యం, మాంస రహితంగా ఉన్నాయని వెల్లడించారు. తిరుమల, తిరుపతిలను మద్యం, మాంస రహితంగా చేయాలని కోరారు. తిరుమల తిరుపతిని పవిత్రంగా ఉంచి.. టెంపుల్ సిటీగా ప్రకటించాలని సూచించారు. అయోధ్యలాగా తిరుపతి తిరుమలను మద్యం, మాంస రహితంగా, అన్యమత ప్రచార రహితంగా చేయాలని అన్నారు. దేవాదాయ భూములు, ఆస్తులను సంరక్షించాలని స్వామి శ్రీనివాసానంద సరస్వతి కోరారు.

ఏపీ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిన జగన్

- ఇంటింటికీ టిడిపి కార్యక్రమంలో మంత్రి నిమ్మల

భీమవరం, జూలై2(నినాదం న్యూస్): వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి నిమ్మల రామానాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. జగన్ ఏపీ ఆర్థిక పరిస్థితిని చిన్నాభిన్నం చేసి అప్పుల పాల్జేశారని ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన నష్టం కన్నా.. జగన్ ఐదేళ్ల పాలనలోనే ఏపీకి ఎక్కువ నష్టం జరిగిందని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2024 ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలతో విస్తృతమైన సంక్షేమ అజెండాను ప్రకటించారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా మరో రెండు పథకాలను కూటమి ప్రభుత్వం అమలు చేయనుంది. ఈ మేరకు మంత్రి నిమ్మల రామానాయుడు ఈ రెండు పథకాల గురించి కీలక ప్రకటన చేశారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం పథకాన్ని ఈ ఏడాది ఆగస్టు 15వ తేదీ నుంచి అమల్లోకి తీసుకువస్తున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు ప్రకటించారు. అలాగే రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ.20 వేలు ఇవ్వబోతున్నామని స్పష్టం చేశారు. బుధవారం పశ్చిమగోదావరి జిల్లాలో మంత్రి నిమ్మల రామానాయుడు పర్యటించారు. పాలకొల్లు నియోజకవర్గంలో సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై వివరిస్తున్నామని చెప్పుకొచ్చారు. తమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చూసిన ప్రజలు తమది మంచి ప్రభుత్వమని చెబుతున్నారని పేర్కొన్నారు. పేదరికాన్ని పారద్రోలేలా మార్గదర్శకుల సహకారంతో పీ4ను అమలు చేస్తున్నామని వెల్లడించారు. ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అన్నింటినీ అమలు చేస్తున్నామని చెప్పుకొచ్చారు మంత్రి నిమ్మల రామానాయుడు. కూటమి పాలనలో జరిగిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరిస్తున్నామని తెలిపారు. సీఎం చంద్రబాబు ఏపీ ఆర్థిక పరిస్థితిని చక్కబెడుతూనే ప్రతి ఇంటికి సంక్షేమాన్ని, ప్రగతిని అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారని ఉద్ఘాటించారు.

జైలునుంచి వల్లభనేని వంశీ విడుదల

విజయవాడ, జూలై2(నినాదం న్యూస్): మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీ విడుదలయ్యారు. బుధవారం విజయవాడ జైలు నుంచి వంశీ విడుదల అయ్యారు. నకిలీ ఇళ్లపట్టాల కేసులో వంశీకి నూజివీడు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. దీంతో మధ్యాహ్నం వంశీ బెయిల్ ఆర్డర్ కాపీలతో విజయవాడ సబ్ జైలుకు ఆయన తరపు న్యాయవాదులు చేరుకున్నారు. అలాగే మాజీ మంత్రి పేర్ని నాని, తలశిల రఘురామ్ కూడా సబ్ జైలు దగ్గరకు వచ్చారు. జైలు అధికారులకు వంశీ న్యాయవాదులు బెయిల్ ఆర్డర్ కాపీలను సమర్పించిన తర్వాత మాజీ ఎమ్మెల్యే జైలు నుంచి బయటకు వచ్చారు. కాగా.. వివిధ కేసుల్లో దాదాపు 137 రోజులుగా వంశీ జైలులో ఉన్న విషయం తెలిసిందే. కాగా.. 2019 సార్వత్రిక ఎన్నికల్లో గన్నవరం నియోజకవర్గంలో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు నకిలీ ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారంటూ వంశీపై ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న వంశీ బెయిల్ కోసం నూజివీడు కోర్టును ఆశ్రయించారు. దీనిపై నాలుగు వారాల క్రితమే వాదనలు ముగియగా.. మంగళవారం వంశీకి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. అలాగే వంశీపై ఉన్న రెండు కేసుల్లో కూడా గత నెలలోనే ఆయనకు బెయిల్ మంజూరు అయ్యింది. తాజాగా నకిలీ ఇళ్లపట్టాల కేసులో బెయిల్ రావడంతో ఈరోజు వంశీ జైలు నుంచి విడుదలయ్యారు.మరోవైపు అక్రమ మైనింగ్ కేసులో వంశీకి ఇచ్చిన బెయిల్ రద్దు చేయాలంటూ ఏపీ ప్రభుత్వం వేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టులో విచారణకు వచ్చింది. అక్రమ మైనింగ్‌పై దర్యాప్తు నివేదికను సీల్డ్ కవర్‌లో అందజేయాలని ఆదేశించిన సుప్రీం కోర్టు తదుపరి విచారణను ఈనెల 17కు వాయిదా వేసింది. అలాగే బెయిల్ రద్దు చేయాలన్న ప్రభుత్వ వాదనను తోసిపుచ్చింది.

బాబు అనుకూల మీడియానే జగన్ బలం చూసింది.. ఒప్పుకుంది

- ఎంపీ వైవీ సుబ్బారెడ్డి



గుంటూరు, జూలై2(నినాదం న్యూస్): వైఎస్సార్‌సీపీ జెండా మోసిన వారికి, పార్టీ కోసం పనిచేసిన వారికి తప్పకుండా ప్రాధాన్యం ఉంటుందని హామీ ఇచ్చారు ఎంపీ వైవీ సుబ్బారెడ్డి. ఇదే సమయంలో చంద్రబాబు మోసాలను ప్రజల్లో ఎండగట్టాల్సిన బాధ్యత వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై ఉందన్నారు. పెన్షన్లు పెంచామని చంద్రబాబు చెప్పుకుంటున్నారు. దీనిపై ప్రజలే సమాధానం చెబుతారు అని కామెంట్స్ చేశారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్, ఎంపీ వైవీ సుబ్బారెడ్డి అధ్యక్షతన వైఎస్సార్‌సీపీ నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాలరెడ్డి, గుంటూరు జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు, నియోజక వర్గాల ఇంఛార్జిలు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. అనంతరం, వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ..'ప్రజలను మరోమారు మభ్యపెట్టేందుకు చంద్రబాబు తొలి అడుగు కార్యక్రమం చేస్తున్నారు. చంద్రబాబు మోసాలను ప్రజల్లో ఎండగట్టాల్సిన బాధ్యత మనపై ఉంది. అందుకే బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ చేపడుతోంది. వైఎస్ జగన్ చేసింది సుపరిపాలనో.. చంద్రబాబు చేసేది సుపరిపాలనా అనేది ప్రజలకు తెలియజేయాలి. కరోనా సమయంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా జగన్ చేసింది సుపరిపాలన. పెన్షన్లు పెంచామని చంద్రబాబు గొప్పలు చెబుతున్నాడు. ఎంతమంది పెన్షన్లు అందక ఇబ్బంది పడుతున్నారో మారుమూల గ్రామాలకు వెళితే తెలుస్తుంది. అదే వైఎస్ జగన్ సీఎంగా ఉండి ఉంటే ఈ ఏడాది కాలంలో ఏం చేయగలిగేవారో ప్రజలకు మనం తెలియజేయాలి. వైఎస్ జగన్ చెప్పినట్లు మన కార్యకర్తలకు సెల్ ఫోనే ఆయుధం. కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుంటాం. జెండా మోసిన వారికి ప్రాధాన్యం ఉంటుంది. మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ..'ఎన్నికల్లో చంద్రబాబు, టీడీపీ నేతలు ఇంటింటికీ తిరిగారు. బాండ్లు చూపించి మరీ ఎంతెంత వస్తాయో చెప్పారు. చంద్రబాబు రీకాల్ కార్యక్రమంలో బాబు ఇచ్చిన హామీలను ప్రజలకు వివరించడం మన బాధ్యత. నియోజకవర్గం, మండల స్థాయిలో చంద్రబాబు రీకాల్ కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ కార్యకర్తలంతా విజయవంతం చేయాలి. కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైంది. ప్రజలు ఈ ప్రభుత్వంపై సంతృప్తిగా లేరు. ప్రభుత్వ వైఫల్యాన్ని మనం ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి. మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి మాట్లాడుతూ..'పోరాటాలు మనకు, మన పార్టీకి కొత్త కాదు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడానికి పోరాటం చేసిన పార్టీ వైఎస్సార్‌సీపీ. వైఎస్ జగన్ నేతృత్వంలో మరోసారి మనం పోరాటాలకు సిద్ధమవ్వాలి. ఆచరణ కాని అబద్ధాల్లో చంద్రబాబు ఆరితేరిన వ్యక్తి. వైఎస్ జగన్‌ను చూసి చంద్రబాబు మారాడని ప్రజలు భ్రమపడి ఓటేశారు. వైఎస్సార్‌సీపీ పోరాటం వల్లే ఈ ప్రభుత్వం తల్లికి వందనం ఇచ్చింది. వైఎస్ జగన్ సత్తెనపల్లి కార్యక్రమానికి ఎవరూ కార్లు పెట్టవద్దని పోలీసులు హెచ్చరించారు. కానీ, వేల మంది అభిమానులు స్వచ్ఛందంగా వైఎస్ జగన్ వెంట తరలివచ్చారు. చంద్రబాబు అనుకూల మీడియానే వైఎస్ జగన్ బలం గురించి నిజం ఒప్పుకుంటోంది. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలంతా సోషల్ మీడియాను విస్తృతంగా వినియోగించాలి. మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాలరెడ్డి మాట్లాడుతూ.. వైఎస్ జగన్‌కు, వైఎస్సార్‌సీపీకి అనుసంధానం కార్యకర్తలే. సచివాలయాలను నమ్ముకుని మనం మునిగిపోయాం. రెండు అబద్ధాలు చెప్పి అయినా సరే మనం అధికారంలోకి వద్దామని వైఎస్ జగన్‌ను కోరాం. కానీ, అబద్ధాలు వద్దని వైఎస్ జగన్ చెప్పారు. ఇచ్చిన హామీలు నెరవేర్చే దమ్ము లేని వ్యక్తి చంద్రబాబు. ఈ ఐదేళ్లూ పనిచేసిన మన కార్యకర్తలను మర్చిపోకుండా పేర్లు రాసుకుందాం. మళ్లీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వారికి న్యాయం చేస్తాం. చంద్రబాబు ష్యూరిటీ మోసం గ్యారంటీని మనం జనంలోకి తీసుకెళ్లాలి. జంప్ జిలానీలంతా టీడీపీలోకి పోయారు. మన దగ్గర దమ్ బిర్యానీ వంటి నాయకులు, కార్యకర్తలు మిగిలారు' అని చెప్పుకొచ్చారు.

యువ వైద్యులపై కూటమి సర్కార్ అరాచకం

తాడేపల్లి, జూలై2(నినాదం న్యూస్): విదేశాల్లో వైద్య విద్యను పూర్తి చేసి, దేశంలో వైద్య వృత్తిని కొనసాగించేందుకు అన్ని అర్హతలను సాధించిన యువ వైద్యుల పట్ల కూటమి సర్కార్ అరాచకంగా వ్యవహరిస్తోందని వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు పానుగంటి చైతన్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ.రవిచంద్రలు మండిపడ్డారు. తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడుతూ ఏపీకి చెందిన దాదాపు 1500 మంది యువ వైద్యులు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే పర్మినెంట్ రిజిస్ట్రేషన్ కోసం గత 13 నెలలుగా చెప్పులరిగేలా తిరుగుతున్నా, వారిని పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలని హెల్త్ యూనివర్శిటీ ఎదుట ఆందోళనకు దిగితే, పోలీసులతో వారిని అరెస్ట్ చేయించి, టెంపో వాహనాల్లో పోలీస్ స్టేషన్‌కు తరలించడం ద్వారా ప్రభుత్వం తన కర్కశత్వాన్ని చాటుకుందని ధ్వజమెత్తారు. ఇంకా వారేమన్నారంటే.. విదేశాల్లో వైద్య విద్యను పూర్తి చేసుకుని ఎన్ఎంసీ పరీక్ష క్వాలిఫై అయిన వారికి నిబంధనల ప్రకారం ఏడాది పాటు ఇంటర్న్‌షిప్ నిర్వహిస్తారు. అనంతరం వారికి రాష్ట్ర ప్రభుత్వం పర్మినెంట్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్‌ను ఇవ్వాల్సి ఉంటుంది. కానీ 13 నెలల నుంచి విద్యార్థులు పీఆర్ కోసం రాష్ట్ర ప్రభుత్వ పెద్దల చుట్టూ తిరుగుతున్నా, వారి గోడు వినేవారే లేరు. రాష్ట్ర వైద్యశాఖ మంత్రిని కలిసిన యువ వైద్యులపై ఆయన కనీసం సానుభూతి కూడా చూపకుండా, బెదిరింపు ధోరణితో మాట్లాడారు. ఏపీ మెడికల్ కౌన్సిల్ చైర్మన్‌ను కలిసి మొరపెట్టుకుంటే, వీరికి సంబంధించిన ఫైల్‌పై ఆయన సంతకం పెట్టారు. కానీ విజయవాడ హెల్త్ యూనివర్శిటీ రిజిస్ట్రార్ మాత్రం ఈ ఫైల్‌పై కొర్రీలు వేస్తున్నారు. ఎన్ఎంసీ నుంచి క్లారిటీ ఉంటేనే పీఆర్ ఇస్తానంటూ, రెండేళ్ళ పాటు ఇంటర్న్‌షిప్ చేస్తేనే పీఆర్ ఇస్తామంటూ రకరకాలుగా సాకులు చూపుతూ అభ్యర్థులను వేధిస్తున్నారు. వీరితో పాటు క్వాలిఫై అయిన వారందరూ వివిధ రాష్ట్రాల ఆయా ప్రభుత్వాల నుంచి పీఆర్ సర్టిఫికేట్లు పొందారు. కానీ ఏపీలో మాత్రమే యువ వైద్యుల పట్ల కూటమి ప్రభుత్వం వివక్ష చూపుతోంది. దీనిపై హెల్త్ యూనివర్శిటీ ఎదుట యువ వైద్యులు ఆందోళన చేస్తే, రాత్రి సమయంలో టెంపో వ్యాన్లలో వారిని బలవంతంగా ఎక్కించి, పోలీస్ స్టేషన్ కు తరలించారు. డాక్టర్స్ డే రోజునే వైద్య విద్యార్థుల పట్ల ప్రభుత్వం దారుణంగా వ్యవహరించింది. రాష్ట్రంలో రూ.8500 కోట్లతో 17 కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సీఎంగా వైఎస్ జగన్ శ్రీకారం చుట్టారు. ఇప్పటికే నిర్మాణం పూర్తయిన ప్రభుత్వ వైద్య కళాశాలలకు సీట్లు కేటాయిస్తామని కేంద్రం ముందుకు వస్తే, సీఎం చంద్రబాబు దానికి మోకాలడ్డారు. తమకు సీట్లు అక్కరలేదంటూ రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. మరో వైపు ఇప్పటికే పూర్తయిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్దమైంది. విదేశాల్లో చదువుకుని, ప్రాక్టీస్‌కు అన్ని అర్హతలు సాధించుకున్న యువ వైద్యుల పట్ల కూడా ఇంత దారుణంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ వైఖరిని ఏం అనాలో కూడా అర్థం కావడం లేదు. తక్షణం యువ వైద్యులకు న్యాయం చేయకపోతే వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం తరుపున ఆందోళనలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాం.

ఎపి కేడర్ ఐపిఎస్ సిద్ధార్థ కౌశల్ రాజీనామా

- వ్యక్తిగత కారణాలతో తప్పకుంటున్నట్లు వెల్లడి

అమరావతి, జూలై2(నినాదం న్యూస్): తాను ఐపీఎస్‌కి స్వచ్ఛందంగా రాజీనామా చేసినట్లు సిద్ధార్థ్ కౌశల్ బుధవారం అమరాతిలో వెల్లడించారు. తన రాజీనామా లేఖను డీజీపీకి పంపినట్లు ఆయన తెలిపారు. తాను ఐఐఎం విద్యార్థినని.. ఈ నేపథ్యంలో తనకు మంచి ఆఫర్ రావడంతో ఈ ఐపిఎస్ ఉద్యోగానికి రాజీనామా చేసినట్లు సిద్ధార్థ్ కౌశల్ వివరణ ఇచ్చారు. తాను ఒత్తిళ్ల కారణంగా ఈ ఉద్యోగానికి రాజీనామా చేసినట్లు వస్తున్న వార్తల్లో ఏ మాత్రం వాస్తవం లేదన్నారు. తనపై వస్తున్న వార్తలను ఈ సందర్భంగా ఆయన ఖండించారు. కుటుంబ సభ్యులతో చర్చించిన తరువాతే ఉద్యోగానికి రాజీనామా చేయాలని తాను నిర్ణయానికి వచ్చానని కౌశల్ వెల్లడించారు. ఇక ఆంధ్రప్రదేశ్.. తన సొంత రాష్ట్రంగా పరిగణిస్తానని ఆయన చెప్పుకొచ్చారు. తనకు సేవ చేసేందుకు అవకాశం ఇచ్చిన ఏపీ ప్రభుత్వానికి, సీనియర్లకు, సహచరులకు ఈ సందర్భంగా సిద్ధార్థ్ కౌశల్ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో సైతం సమాజానికి సేవ చేసేందుకు కృషి చేస్తానని అన్నారు.

పాపికొండల విహారయాత్ర నిలిపివేత

అల్లూరు, జూలై2(నినాదం న్యూస్): భారీ వర్షాల నేపథ్యంలో అల్లూరి జిల్లాలోని దేవీపట్నం నుంచి పాపికొండల విహారయాత్రను జలవనరుల శాఖ తాత్కాలికంగా నిలిపివేసింది. వర్షంతో పాటు గోదావరిలో నీటిమట్టం పెరుగుతున్న కారణంగా అధికారులు ఈమేరకు నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు దేవీపట్నం మండలం దండంగి, డి.రావిలంక గ్రామాల మధ్య ఆర్అండ్‌బీ రహదారిపై గోదావరి వరద ప్రవాహం పెరిగింది. దీంతో గండి పోచమ్మ ఆలయం వైపునకు రాకపోకలు నిలిచిపోయాయి.పోలవరం ప్రాజెక్ట్ పరిసర ప్రాంతాల్లో విస్తారంగా కురుస్తున్న వర్షాలతో పాటు నదీ పరివాహక ప్రాంతాల నుంచి నీరు భారీగా గోదావరిలోకి వచ్చి చేరుతోంది. పోలవరం ప్రాజెక్ట్ స్పిల్‌వే వద్ద నీటిమట్టం 27.16 మీటర్లకు పెరిగింది. ఇదిలావుంటే ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఆంధ్ర, ఒడిశా సరిహద్దులోని డుడుమ జలాశయం వద్ద నీటిమట్టాలు ప్రమాదస్థాయికి చేరుకున్నాయి. దీంతో ఏడో నంబరు గేటు ద్వారా వెయ్యి క్యూసెక్కుల వరద నీటిని దిగువన బలిమెల జలాశయానికి విడుదల చేస్తున్నారు. వరద ఉధృతి తగ్గకపోతే మరిన్ని గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తామని అధికారులు తెలిపారు.

సునకానందం తప్ప ఏమీ సాధించలేదు

- వంశీ విడుదలపై స్పందించిన పేర్ని నాని

అమరావతి, జూలై2(నినాదం న్యూస్): గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీపై కేసులో సునకానందం తప్ప ఏమీ సాధించలేదని మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు. వల్లభనేని వంశీ బెయిల్‌పై విడుదల అయిన విషయం తెలిసిందే. అయితే వల్లభనేని వంశీని పేర్ని నాని పరామర్శించారు. ఈ సందర్భంగా పేర్ని నాని మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో వల్లభనేని వంశీకి సానుభూతి పెరిగిందని చెప్పారు. " మీ పార్టీకి మీరే గొయ్యి తవ్వుకున్నారు. చేతబడి చేసుకున్నారు. వల్లభనేని అరెస్ట్ వెనుక నాలుగేళ్ల తర్వాత ప్రజలు అన్ని తెలుసుకుంటారని తెలిపారు. గన్నవరం రాజకీయాల్లో నుంచి వంశీ పారిపోరు కదా..?. అక్రమంగా కేసులు పెట్టారు. ఎప్పుడో జరిగిన సంఘటనపై ఇప్పుడు కేసులు పెట్టడమేంటి..?. కూటమి నాయకులు అణచివేత ధోరణిని వ్యవహరించారు. అక్రమ కేసులు, వేధింపులు, నిర్బంధాలతో వంశీ ఆరోగ్యాన్ని దెబ్బతీశారు." అని పేర్ని నాని తెలిపారు.

మద్యం కేసు నిందితులకు బిగ్ షాక్..

- బెయిల్ పిటిషన్లు డిస్మిస్

అమరావతి, జూలై2(నినాదం న్యూస్): ఏపీ మద్యం కేసులో ఈ రోజు కీలక పరిణామం చోటు చేసుకుంది. నిందితుల బెయిల్ పిటిషన్లను కోర్టు డిస్మిస్ చేసింది. కాగా ఈ కేసులో రిటైర్ట్ అధికారులు ధనుంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి నిందితులుగా ఉన్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ కేసులో సీఐడీ కస్టడీకి తీసుకుని వీరిని మరింతగా విచారించారు. ప్రస్తుతం వీరిద్దరూ జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. అయితే విజయవాడ ఏసీబీ కోర్టులో బెయిల్ పిటిషన్లు దాఖలు చేశారు. తమకు బెయిల్ ఇవ్వాలని కోరారు. ఈ పిటిషన్లపై విచారించిన ధర్మాసనం డిస్మిస్ చేసింది

వైభవంగా శ్రీగోవిందరాజస్వామి పుష్పయాగ మహోత్సవం

తిరుపతి, జూలై2(నినాదం న్యూస్): తిరుపతి శ్రీగోవిందరాజస్వామి ఆలయంలో పుష్పయాగ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీగోవిందరాజస్వామి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంతో అభిషేకం చేశారు. అర్చకుల వేదమంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల నడుమ పుష్పయాగం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో టీటీడీ డిప్యూటీ ఈవో శాంతి, ఉద్యానవన విభాగం డెప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, ఏఇవో శ్రీ గోపినాథ్, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కాగా గత బ్రహ్మోత్సవాల్లో, నిత్యకైంకర్యాల్లో అర్చక పరిచారకులు, అధికార, అనధికారులు, భక్తుల వల్ల తెలిసీ తెలియక ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా ఈ పుష్పయాగం నిర్వహించారు. ఇందులో తులసి, చామంతి, గన్నేరు, మొగలి, సంపంగి, రోజా, కలువలు వంటి 12 రకాల సాంప్రదాయ పుష్పాలు, తులసి, మరువం, దమనం, బిల్వం, పన్నీరాకు వంటి 6 రకాల పత్రాలు కలిపి మొత్తం 3 టన్నుల పుష్పాలతో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామికి పుష్పయాగం నిర్వహించారు. ఈ పుష్పాలను ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి దాతలు విరాళంగా అందించారు. ఈ సాయంత్రం 6 గంటలకు స్వామి, అమ్మవార్లు ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షించారు.

ఏపీకి బిగ్ అలర్ట్..

- నాలుగు రోజుల పాటు వర్షాలు

అమరావతి, జూలై2(నినాదం న్యూస్): నైరుతి రుతుపవనాల నేపథ్యంలో ఏపీకి వాతావరణ శాఖ అధికారులు బిగ్ అలర్ట్ ప్రకటించారు. నాలుగు రోజుల పాటు రాష్ట్రంలో పలు చోట్ల వర్షాలు పడే అవకాశం ఉందని స్పష్టం చేశారు. పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు జిల్లాల్లో వర్షాలు పడే ఛాన్స్ ఉందని తెలిపారు. వర్షాల నేపథ్యంలో మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరించారు. వర్షాలు పడే సమయంలో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొన్నారు. అధికారులు సైతం అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి పరిస్థితుల్ని అయినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులు సూచించారు.



ప్రతి నాయకునికి క్రమశిక్షణ ఎంతో ముఖ్యం

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
-ఖర్గే పర్యటన విజయవంతంపై కాంగ్రెస్ శ్రేణులకు దిశా నిర్దేశం

ఖమ్మం, జులై2(నినాదం): రాజకీయాల్లో ఉండాల నుకున్న ప్రతినాయకునికి, ప్రతికార్యకర్తకు క్రమ శిక్షణ ఎంతోముఖ్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. జిల్లా కాంగ్రెస్ కార్యాల యం సంజీవరెడ్డి భవనంలో బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ అధ్యక్షతన పట్టణ,మండల,గ్రామ బూత్ స్థాయి అధ్యక్షులతో మల్లిఖార్జున ఖర్గే హైదరాబాద్ పర్య టన విజయవంతంపై దిశానిర్దేశ సమావేశం నిర్వ హించారు. ముఖ్యఅతిథులుగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతోపాటు పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి, ఖమ్మం జిల్లా ఇన్చా ర్జులు టిపిసిసి మాజీ అధ్యక్షులు డాక్టర్ శ్రవణ్ కుమార్‌రెడ్డి, చక్కిలం రాజేశ్వర్‌రావు, దైద రవీందర్ పాల్గొన్నారు. మంత్రి నాగేశ్వరరావు మా ట్లాడుతూ ఏస్థాయి నాయకుడైనా ప్రజాభిమానం పొందాలంటే ముందుగా క్రమశిక్షణ అలవర్చు కోవాలని క్రమశిక్షణ లేకుండా ఏ వ్యవస్థలోనైనా రాణించడం కష్టమని తెలిపారు. జై భీం, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఈనెల4న హైదరాబాద్ రానున్నారని తెలిపారు. ఖమ్మం జిల్లా నుండి అన్ని నియోజక వర్గా ల్లో పట్టణ స్థాయి నుండి బూత్ స్థాయి అధ్యక్షులు వరకూ ఒకరికిఒకరు సమన్వయ పరచుకొని జిల్లా నుండి భారీగా తరలి ఖర్గే పర్యటనను విజయ వంతం చేయాలని కోరారు. రాజ్యాంగ ఆవశ్యకతను మారుమూల గ్రామాల్లోకి చేరవేయడమే లక్ష్యంగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ జై భీమ్, జై బాపు జై సంవిధాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింద న్నారు.ఇందులో భాగంగానే పార్టీలో కొత్తగా కార్య వర్గ కమిటీలను కూడా నిర్ణయించడం జరుగు తుందని,జిల్లా నుండి బస్సులను ఏర్పాటు చేస్తున్నామని అత్యధిక మంది కార్యకర్తలు హాజరయ్యే విధంగా డివిజన్ బూత్ స్థాయి అధ్యక్షులు కృషి చేయాలని తెలిపారు. అంతేకాకుండా నేడు రాష్ట్రంలో బీఆర్‌ఎస్ తన మనుగడను కాపాడు కునే ప్రయత్నం చేస్తుందని అందుకు కోసం కాంగ్రెస్‌పై తప్పుడు ఆరోపణలు దిగిందని విమర్శించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పోలవరం బనకచర్ల ప్రాజెక్ట్‌లపై బీఆర్ఎస్ చేసే ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని సెంటిమెంట్‌తో మరోమారు రాష్ట్రంలో అలజడి సృష్టించాలని చూస్తు న్నారని విమర్శించారు. అనంతరం ఎంపీ రఘురా మిరెడ్డి, టీపీసీసీ మాజీ అధ్యక్షులు శ్రావణ్ కుమార్‌రెడ్డి,చక్కిలం రాజేశ్వర్‌రావు, దైద రవీం దర్‌లు మాట్లాడుతూ.... ఖమ్మం అంటేనే కాంగ్రెస్ అని రాష్ట్రంలో ఏజిల్లాలో రాని మెజారిటీ ఖమ్మం జిల్లా నుండే వచ్చిందని అదే ఉత్సాహంతో 4వ తేదీన హైదరాబాద్‌లో జరిగే ఖర్గే పర్యటన విజయవంతం చేయాలని కోరారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జావేద్‌లు మాట్లాడుతూ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే కార్యక్రమం ద్వారా ఈ దేశానికి ఒక గొప్ప సందేశాన్ని ఇవ్వబోతున్నామని దాన్లో భాగంగానే అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే హైదరాబాదులో పర్యటిం చనున్నారన్నారు. పట్టణ,డివిజన్, మండల, గ్రామ బూత స్థాయి అధ్యక్షులు చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వీరితోపాటు మాజి శాసన మండలి సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, క్యాంపు కార్యాలయ ఇంచార్జి తుమ్మూరు దయాకర్ రెడ్డి, ఖమ్మం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, సయ్యద్ గౌస్, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి యడ్లపల్లి సంతోష్, మిక్కిలినేని నరేంద్ర, సాధు రమేష్ రెడ్డి,నగర ఓబీసీ, ఐయన్‌టియుసి, మైనారిటీ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, నరాల నరేష్,షేక్ అబ్బాస్, జిల్లా లోని అన్ని మండలాల నుండి విచ్చేసిన బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎంపీ రఘురాం రెడ్డి

ఖమ్మం, జులై 2(నినాదం): ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య చికిత్స పొందిన పేదలను ఆదుకునేందుకు తన సిఫారసుతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి(సీ ఎంఆర్ ఎఫ్) చెక్కులను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి బుధవారం గట్టయ్య సెంటర్ లో గల క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తో కలిసి పంపిణీ చేశారు. ఖమ్మం, పాలేరు, మధిర, వైరా, సత్తుపల్లి నియోజకవర్గాలకు సంబంధించి మొత్తం 50 మందికి రూ. 11.24 లక్షల మేరకు లబ్ది చేకూరింది. ఈ సందర్భంగా ఎంపీ రఘురాంరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి భరోసానిస్తూ.. వేగంగా చెక్కులు మంజూరు చేస్తోందని చెప్పారు. అర్హులందరికీ లబ్ధి చేకూరేలా సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని అన్నారు. ఇప్పటివరకు తన సిఫారసుతో అర్హులైన 1100మంది పేదలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు, పదుల సంఖ్యలో ఎల్ఓసీ పత్రాలు మంజూరైనట్లు వివరించారు. కార్యక్రమంలో.. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రభుత్వ రంగాలను ధ్వంసం చేయడమే మోడీ టార్గెట్

పెంచిన రైల్వే ఛార్జీలు తగ్గించాలి: సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

ఖమ్మం,జులై 2(నినాదం): పెంచిన రైల్వే చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ బుధవారం సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం రైల్వేస్టేషన్ వద్ద నిరసన తెలియజేసి, కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు మాట్లాడుతూ గత 11 సంవత్సరాల కాలంలో లాభాలను ఆర్జించే ప్రభుత్వ రంగ సంస్థలను తన మిత్రులు అంబానీ అదానీలకు కారుచౌకగా కట్టబెట్టే పనిలో దేశ ప్రధాని బిజీగా ఉన్నారని నున్నా నాగేశ్వరరావు విమర్శించారు. ఇప్పుడు మోడీ చూపు లక్షల కోట్లు విలువ చేసే రైల్వే ఆస్తులపై పడింది అని, రైల్వే స్టేషన్‌లను, ట్రైన్ లను అదాని కంపెనీ కు ఇస్తున్నారు అని ఆరోపించారు. పేద, మధ్యతరగతి, కుటుంబాలు ఎక్కువగా ప్రయాణించే రైల్వే ఛార్జీలను పెంచి, ప్రయాణికులను ఆర్థికంగా దెబ్బ తీయడమే కాకుండా, వారి ప్రయాణాలకు ఇబ్బంది కలిగించే విధంగా అధిక భారాన్ని మోపిందని అన్నారు. వెంటనే పెంచిన రైల్వే చార్జీలను తగ్గించి ప్రయాణికులపై భారం పడకుండా చూడాలన్నారు. ఇప్పటికే. పెరిగిపోయిన నిత్యవసర ధరలతో ప్రజలు ఇబ్బంది పడుతుంటే, ఇప్పుడు ప్రతి కిలోమీటర్ పై రైల్వే చార్జీలను పెంచడం, సామాన్య ప్రజలకు ఎంతో భారంగా మారిందని అన్నారు. ప్రయాణికులు వెహికల్స్ పెట్టుకునే రైల్వే పార్కు చార్జీలను కూడా అధికంగా పెంచి, వారి వద్ద నుండి ఎక్కువ మొత్తంలో వసూలు చేస్తున్నారని, ప్రజలకు ఇబ్బందిగా ఉండే ఇటువంటి అధిక భారాలను ప్రభుత్వం వెంటనే తగ్గించకపోతే రానున్నకాలంలో ప్రజల పక్షాన పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, నాయకులు MA జబ్బార్, తిరుపతిరావు, N. నవీన్ రెడ్డి, బి సుదర్శన్, భుక్యా శ్రీనువాసురావు, బి.ఉపేందర్, Sk నాగులు మీరా, పి. నాగ సులోచన తదితరులు పాల్గొన్నారు.

సైన్స్‌ను ఇన్వెస్టిగేషన్ టూల్‌గా మార్చుకోవాలి

పోలీస్ కమిషనర్ సాయి చైతన్య

నిజామాబాద్ ప్రతినిధి,జులై 2 (నినాదం న్యూస్): మారుతున్న కాలానికి అనుగుణంగా చట్టాలను, సైన్స్‌ను ఇన్వెస్టిగేషన్ టూల్‌గా మార్చుకోవాలని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సూచించారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేటులో కార్యాలయంలో జోన్ 2బాసర లెవల్ పోలీస్ డ్యూటీ మీట్ – 2025 కార్యాక్రమం (నిజామాబాద్, జగిత్యాల్, నిర్మల్, అదిలాబాద్ జిల్లాలు) పోలీస్ డిపార్ట్మెంట్ లో పోటీలు బుధవారం నిర్వహించారు. ఈ పోటీలను పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తమను తాము మెరుగుపరుచుకుని ఉత్తమ ప్రతిభ కనబరచడం కోసం తద్వారా కన్వెన్షన్ పెంచడం కోసం ఈ పోటీలు ఉపయోగపడతాయని తెలిపారు. ఇందులో మంచి ప్రతిభ కనబర్చిన వారిని రాష్ట్ర స్థాయిలో జరిగే డ్యూటీ మీట్ కార్యాక్రమానికి పంపడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యాక్రమంలో నిజామాబాద్ అదనపు డి.సి.పి (అడ్మిన్) బస్వారెడ్డి, అదనపు డి.సి.పి (ఎఆర్) రామ్ చందర్ రావ్, సి.సి.ఎస్. ఎ.సి.పి నాగవేంద్ర చారీ, జగిత్యాల్, నిజామాబాద్, నిర్మల్ , అదిలాబాద్ సి.ఐలు ఎ,ఎస్.ఐలు తదితరులు పాల్గొన్నారు.

కేర్‌లో ప్రాంగణ నియామకాలకు అనుహ్య స్పందన

నిజామాబాద్ ప్రతినిధి, జులై 2 (నినాదం న్యూస్) : నగరంలోని కేర్ డిగ్రీ కళాశాలలో మ్యాజిక్ బస్సు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాకు ఉద్యోగార్థుల నుండి అనుహ్య స్పందన వచ్చింది. దాదాపు 300 మంది ఇంటర్వ్యూలకు హాజరు కాగా అందులో నుండి దాదాపు 40 మందిని వివిధ ఉద్యోగాలకు సెలెక్ట్ చేయడం జరిగిందని కళాశాల డైరెక్టర్ నరాల సుధాకర్ తెలిపారు. ఇంటర్వ్యూలో వరుణ్ మోటార్స్, వైసిస్ క్లౌడ్ టెక్నాలజీస్, ముత్తూట్ ఫైనాన్స్, అపోలో ఫార్మసీ, 3జిఆర్ సర్వీసెస్, 2050 హెల్త్ కేర్ సర్వీసెస్, హెచ్ డి బి ఫైనాన్షియల్ సర్వీసెస్ తదితర కంపెనీలు పాల్గొన్నాయి. మ్యాజిక్ బస్సు ఫౌండేషన్ నుండి రమేష్, నరేష్ లు ఈ జాబ్ మేళాను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ నరాల సుధాకర్ తో పాటు కళాశాల ప్రిన్సిపాల్ బాలకృష్, నరేష్,శంకర్, సందేష్,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

భీమదేవరపల్లి జూలై 2 (నినాదం న్యూస్): బుధవారం రోజున హుస్నాబాద్ నియోజక వర్గంలోనీ హుస్నాబాద్ మండలం జిల్లెల్లగడ్డ గ్రామానికి చెందిన నాంపల్లి కనకలక్ష్మి, ఇటీవల అనారోగ్యం తో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను హుస్నాబాద్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి పరామర్శించి, నాంపల్లి కనకలక్ష్మి కి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబానికి తన ప్రఘడా సానుభూతి తెలిపి కుటుంబసభ్యులని ఓదార్చి వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. నాంపల్లి కనకలక్ష్మి ఆత్మ కి శాంతి చేకూరాలని భగవంతుడు వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ప్రసాదించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో బోల్లోని పల్లి మాజీ సర్పంచ్ గొనేల సంపత్,కనకం నరేష్, మంగ రామచంద్రం,బొల్లి రవి,తదితరులు పాల్గొన్నారు.

పడకేసిన పారిశుద్ధ్యం పనులు

మురికి కూపంగా మారిన రాజీవ్‌గాంధీనగర్
ఇండ్లలోకి బురద నీరు
పంచాయతీ సిబ్బందిపై ఆగ్రహం
వ్యక్తం చేసిన కాంగ్రెస్ నేత గురజాల గోపి

మణుగూరు, జూలై2 (నినాదం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం రాజీవ్‌గాంధీనగర్‌లో పారిశుద్ధం పడకు వేసినట్లు స్థానికులు మరియు కాంగ్రెస్ నేత గురజాల గోపి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం రాజీవ్‌గాంధీనగర్‌లో పర్యటించిన రేణుక చౌదరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సిబ్బంది గురజాల గోపి విస్తృతంగా పర్యటించారు. రాజీవ్‌గాంధీ నగర్‌లో మొత్తంసైడ్ కాలవలు డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయిందని ఆయన ఆరోపించారు. ఇదే విషయం పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసిన చీమకుట్టి నట్టు కూడాలేదని ఆయన తీవ్రఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీ అధికారులు నిర్లక్ష్యంతో రాజీవ్‌గాంధీ నగర్‌లో అన్ని బజార్లు మురికి కూపాలుగా మారిపోయాయని ఈగలు దోమ లతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల గత 2రోజుల నుంచి భారీ వర్షాలు కురవడంతో రాజీవ్‌గాంధీనగర్ ప్రాంతంలో డ్రైనేజీ సైడ్ కాలువల్లో వెళ్లాల్సిన మురుగినీరంత ఇళ్లల్లోకి చేరి ఈగలు దోమలతో నానా ఇబ్బందులు పడాల్సి వస్తుందని,రాజీవ్‌గాంధీనగర్ పరిస్థితి రోజురోజుకి దారుణంగా మారిపోతుందని పిల్లలు వృద్ధులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటు న్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మురుగునీరు ఇళ్ల ల్లోకి చేరి బావుల్లోకి బోరుపంపుల్లోకి కొత్తనీరు రావడంతో మురుగు అంతా తాగునీరులో కలుషితమై ప్రజలు తాగాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే రాజీవ్ గాంధీనగర్‌లో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి మురుగునీరుని బయటికి పంపే విధంగా వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. పరిస్థితి మరోవారం గడిస్తే మరణాలు కూడా సంభవించితే ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదని ఆయన తీవ్రంగా ఆక్షేపించారు. వర్షాకాలం వస్తుందని ముందు గానే పంచాయతీ అధికారులకు సమాచారం ఇచ్చిన డ్రైనేజీ వ్యవస్థపై దృష్టి సారించకపోవడంతో మురికి కూపాలుగా రాజీవ్‌గాంధీ నగర్ తయారైందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని డ్రైనేజీ వ్యవస్థలో సైడు కాలువలో మురుగు కాలువల్లో బ్లీచింగ్‌పౌడర్ లాంటివి స్పేర్ స్ప్రే చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అధికారులు స్పందిం చకపోతే ప్రజా తిరుగుబాటును ఎదుర్కోక తప్పదని పంచాయతీ అధికారులను హెచ్చరించారు. సీజనల్ వ్యాధులతో ఇప్పటికే రాజీవ్ గాంధీ వాసులు తీవ్ర అవస్థలు పడుతున్నారని ఈ వ్యాధుల నుంచి అధికారులు ప్రజలను కాపాడా లని ఆయన పేర్కొన్నారు. ఇదే విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళు న్నామన్నారు.కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండల అధ్యక్షురాలు పూణ్యం సరోజ మహిళా సీనియర్ నాయకులు ఎండి షబానా శ్యామల ఉపాధ్యక్షురాలు బొడ్డు సౌజన్య రెడబోయిన రేణుక నాంపల్లి రమణ మైనార్టీ అధ్యక్షులు ఎండి నూరిద్దీన్ సీనియర్ నాయకులు ఎండి షరీఫ్ చారి బాబు యూత్ నాయకులు కిషన్ సునీల్ రామకృష్ణ పాల్గొన్నారు.

నిషేధిత మావోయిస్టులకు సహకరించవద్దు

గుండాల సీ.ఐ. రవీందర్
ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత అన్ని రంగాల్లో ముందుండి తమ ప్రాంత అభివృద్ధికి సహకరించాలి

గుండాల, జూలై 2(నినాదం): గుండాల మండలంలోని వెన్నెల బైలు, సర్వాపురం, చీమల గూడెం, గ్రామాలలో గుండాల సీఐ. రవీందర్ ఎస్ఐ సైదా రాహుఫ్, కొమరారం ఎస్.ఐ. నాగుల్ మీరాలు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. సిఐ రవీందర్ మాట్లాడుతూ మండలంలో ఎవరైనా అనుమానితులుగా కొత్త వ్యక్తులు కనిపిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. నిషేధిత మావోయిస్టులకు సహాయ సహకారాలు అందించి కేసులకు గురికావద్దని హెచ్చరించారు. మావోయిస్టులు కాలం చెల్లిన సిద్ధాంతాలను నమ్ముకుని తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని, జనజీవన స్రవంతిలో కలిస్తే పోలీస్ శాఖ నుంచి ఆపరేషన్ చేయుత ద్వారా ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందిస్తామని, తమ కుటుంబాలతో ఆనందంగా జీవించ వచ్చని తెలిపారు. మావోయిస్టుల మాయ మాటలు నమ్మియువత నిండు జీవితాలను అర్ధాంతరం చేసుకోవద్దని పిలుపునిచ్చారు. అమాయక ప్రజలను టార్గెట్ చేసుకొని మావోయిస్టులు తమ ఊబిలోకి దించుతూ వారి స్వలాభం కోసం అమాయకులను బలికొంటున్నారన్నారు. నిరుద్యోగులకు పోలీస్‌శాఖ నుంచి సహాయసహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వెన్నెల బైలు గ్రామంలోని యువతకు గుండాల సీ.ఐ. రవీందర్, కొమరం యస్.ఐ. నాగుల్ మీరా, వాలీబాల్ కిట్లును అందజేశారు. కార్యక్రమంలో గుండాల కొమరారం పి.యస్. సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెకు సిద్ధం

దమ్మపేట, జూలై 2(నినాదం న్యూస్): మండల వ్యాప్తంగా ఉన్న 31 గ్రామ పంచాయతిల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు వేతనాలు సకాలంలో అందించాలని బుధవారం స్థానిక ఎంపీడీవో రవీందర్ రెడ్డికి వీపీఓ మెమోరండం అందించారు. గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మి కులకు రావల సిన వేతనాలు సకాలంలో రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అసలే చాలీచాలని జీతాలతో ఇల్లు గడవడం కష్టంగా మారిందని, ఇచ్చే అరకొర వేతనాలు కూడా సకాలంలో ఇవ్వకపోవ డంతో బతుకులు భారంగా మారాయని వాపోయారు. ఉదయం లేచిన మొదలు రాత్రి వరకు గ్రామాలలో విధులు శుభ్రం చేస్తూ నిత్యం గ్రామాలను పరిశుభ్రంగా ఉంచే మాపై ప్రభుత్వం చిన్న చూపు చూడడం సరికాదన్నారు. ఇప్పటికైనా సకాలంలో వేతనాలు అందించి మా సమస్యలు పరిష్కరించాలని లేనియెడల 31 గ్రామపంచాయతీలో పని చేస్తున్న కార్మికులు అంత సమ్మె చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి బెజవాడ రాము, భారత కమ్యూనిస్టు పార్టీ మండల సహాయ కార్యదర్శి మణికంఠ, పంచాయతీ కార్మికులు చిన్న, పద్ధం భాస్కరరావు, ముత్యాలరావు, బాబు, రాజు తదితరులు పాల్గొన్నారు.

నారాయణ పాఠశాలలో ఇంట్రో ఆఫ్ రెడ్ కలర్ డే సెలబ్రేషన్"



నిజామాబాద్ ప్రతినిధి, జులై 2 (నినాదం న్యూస్) : ఆర్మూర్ పట్టణంలోని నారాయణ పాఠశాలలో ఈ కిడ్స్ "ఇంట్రో ఆఫ్ రెడ్ కలర్ డే"ని జరుపుకొన్నారు. ఈ వేడుకలో చిన్నారులందరు చక్కటి ఎరుపు రంగు దుస్తులతో విచ్చేసి అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాలల జి. ఎం. గోపాల్ రెడ్డి, డి. జి. ఎ రమణ రెడ్డి, నిజామాబాద్ జిల్లా ఏజిఎం శివాజీ, ప్రిన్సిపాల్ రజనీ కుమారి, కో–ఆర్డినేటర్ కల్పన వైస్ ప్రిన్సిపాల్ స్రవంతి పాల్గొని చిన్నప్పటి నుండి చిన్నారులకు ఇలాంటి కార్యక్రమాలపై అవగాహన అయ్యేవిధంగా బోధన చేయడం జరుగుతుందని తెలిపారు.

ఆర్యవైశ్య సమాజానికి తక్షణమే క్షమాపణ చెప్పాలి

ధన్ పాల్ శ్రీనివాస్ గుప్తా

నిజామాబాద్ ప్రతినిధి, జులై 2 (నినాదం న్యూస్) : ఆర్యవైశ్య సమాజాన్ని కించపరిచేల మాట్లాడినందుకు తక్షణమే క్షమాపణ చెప్పాలని ధన్ పాల్ శ్రీనివాస్ గుప్తా డిమాండ్ చేశారు. ఆర్యవైశ్య పట్టణ సంఘం ఎన్నికల సందర్భంగా అధ్యక్షా పదవికి పోటీ చేస్తున్న ధన్ పాల్ శ్రీనివాస్ గుప్తా నగరంలోని ప్రెస్ క్లబ్ లో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తన ప్రత్యర్థిగా పట్టణ సంఘ అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న అర్వపల్లి పురుషోత్తం గుప్త రెండు రోజుల క్రితం ఒక ప్రెస్ మీట్ నిర్వహించి ఓడిపోతున్నా అనే ఆవేశంలో నోటికొచ్చిన మాటలు మాట్లాడుతూ ఆర్యవైశ్య సమాజాన్ని అపహాస్యం చేసిండని మండిపడ్డారు. ఆర్యవైశ్య పట్టణ సంఘానికి ఒక ఘనమైన చరిత్ర ఉందని, ఆర్యవైశ్య కుటుంబాల అభివృద్దే లక్ష్యంగా సేవే పరమవధిగా నిర్ణయం తీసుకొని తమ ప్యానల్ సభ్యులు పట్టణ సంఘం ఎలక్షన్స్‌లో పోటీ చేయడం జరుగుతుందని అన్నారు. ధన్ పాల్ అంటేనే నిజామాబాదు జిల్లాలో ఒక బ్రాండ్ ఉందని సేవకు మారు పేరుగా ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే చరిత్ర ఉన్న ఫ్యామిలీ నుండి వచ్చిన తను గతంలో నూతన వైశ్య ఉన్నత పాఠశాల అధ్యక్షునిగ,శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయ సంయుక్త కార్యదర్శిగా, రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ నందు పలు రకాల పదవులు నిర్వహించడమే కాకుండా 100 సంవత్సరాల చరిత్ర గల గోషాలా కోశాధికారిపని చేసిన నయ రూపాయి కరప్షన్ లేకుండా ఎన్నో సేవ కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. ఆర్యవైశ్య కుటుంబాలకు, సమాజానికి మరింత సేవచేసే అవకాశం కల్పించాలని జులై 6 తారీఖున జరిగే పట్టణ ఆర్యవైశ్య సంఘ ఎన్నికల్లో తమ ప్యానల్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. పురుషోత్తం గెలిస్తే ఆర్యవైశ్య సమాజానికి ఏమి చేస్తారో చెప్పే క్లారిటీ లేక సంఘ ఎన్నికలకు రాజకీయ రంగు పులమాలని చూస్తున్నాడని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు. కార్యక్రమంలో ఇల్లెందుల ప్రభాకర్ గుప్తా, లాబిశెట్టి శ్రీనివాస గుప్తా, పెద్ది జగదీశ్వర్ గుప్తా, పబ్బ రాజగుప్త, బరుడువార్ అనిల్ గుప్తా, వీరమల్లి రమేష్ గుప్తా, దొంతుల రాజా ప్రతాప్ గుప్తా , ప్యానల్ సభ్యులు పాల్గొన్నారు.

కపాలి వారి చందు మొబైల్స్ ప్రారంభోత్సవం

వైరా,జులై 2 (నినాదం న్యూస్) వైరా శ్రీ కోదండ రామాలయం కాంప్లెక్స్ నందు నూతనంగా ప్రారంభించిన కాపాలి వారి చందు మొబైల్స్ షాప్ ను చీఫ్ గెస్ట్ గా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్. ఈ సంద ర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఈరోజు వైరా రామాలయం కాంప్లెక్స్ నందు నూతనంగా వ్యాపారాన్ని ప్రారంభించి వ్యాపార ప్రారంభోత్సవానికి నన్ను ముఖ్యఅతిథిగా ఆహ్వానించి యాజమాన్యానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మీరు వ్యాపారం దినదిన అభివృద్ధి చెంది మీరు వ్యాపారంలో ఎలాంటి వడి దుడుకులు లేకుండా వ్యాపారం సజావుగా సాగాలని వారిని మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తున్నాను. సందర్భంగా యాజమాన్యానికి బెస్ట్ ఆఫ్ లక్ చెప్పి అభినందించినారు. కార్యక్రమంలో వారితో పాటు బోళ్ళ గంగారావు, పణితి శ్రీను, పల్లపు కొండలు, పమ్మి అశోక్, తోటకూర గోపి, పణితి వెంకటేశ్వర్లు, ప్రశాంత్, షేక్ రహీం (పండు), తేలవత్ రవి, కొమ్ము భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

బ్లడ్ బ్యాంక్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ

- రక్తదాతల వివరాలు, వారి హెల్త్ ప్రొఫైల్ కూడా అందుబాటులో ఉంచాలి
-రికార్డులు, రిపోర్టుల నిర్వహణ , అధునాతనమైన యంత్రాలు, పరికరాలు వుండాలి
-జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి : డా. బి. కళావతి బాయి.



ఖమ్మం,జులై 2(నినాదం): ఖమ్మం పట్టణంలోని' శివ బ్లడ్ బ్యాంక్, సిరి బ్లడ్ బ్యాంక్, విజయశ్రీ బ్లడ్ బ్యాంక్, మమత మెడికల్ కళాశాల బ్లడ్ బ్యాంక్‌లను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి.కళావతి బాయి, డిప్యూటీ డిఎంహెచ్ఓ డా సైదులు,ప్రోగ్రాంఆఫీసర్ డా. వెంకటరమణ, డ్రగ్ ఇన్స్పెక్టర్ అనిల్ ఆకస్మికంగా సంధర్శించి తనిఖీలు నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి.కళావతి బాయి నిర్వాహకులకు చెక్ లిస్ట్ ప్రకారం బ్లడ్ బ్యాంక్ నిర్వహణ గురించి తెలిపారు.మౌలిక వసతుల నిర్వహణ,భవనం పరిశుభ్రంగా ఉండి సక్రమంగా వెలుతురు కలిగి ఉండాలని, రక్త సేకరణ, పరీక్షలు, రక్తనిల్వ, దాతల విశ్రాంతి ఏర్పాట్లు, చేతులు కడగడానికి నీటి నిర్వహణ, బయోమెడికల్ వ్యర్థాలను డిస్పోస్ విధానం, లైసెన్స్, చట్టబద్ధమైన డ్రగ్ కంట్రోల్ లైసెన్స్ (ఫారమ్ 28–C లేదా 28–E) కలిగి ఉండాలని, రిసిప్షన్ కౌంటర్లో అందరికి కనపడే విధంగా లైసెన్స్‌ను ఉంచాలని, రక్తదాతల నమోదులు, అంగీకార పత్రాలు తీసుకోవాలని, రక్త సేకరణ, పరీక్ష, రక్తనిల్వ మరియు రక్తం ఎవరికీ జారీ చేశారో వివరాలు జాగ్రత్త పరచాలి. రక్తదాత ఎంపిక, రక్తదాతల స్క్రీనింగ్ సక్రమంగా నిర్వర్తించాలని, రక్తదాతలు విశ్రాంతి తీసుకునేందుకు వసతి కల్పించాలని,రక్త సేకరణ స్టెరైల్ , డిస్పోజబుల్ పరికరాలు వాడాలని,రక్త బ్యాగ్‌లపై ప్రత్యేక ID నంబర్, సేకరణ మరియు గడువు తేదీ స్పష్టంగా ఉండాలని, రక్త సేకరణ శుభ్రమైన పరిసరాల్లో చేయాలనీ, రక్తన్ని సేకరించడానికి ముందు తప్పనిసరి HIV, హెపటైటిస్ B, C, సిఫిలిస్ (VDRL), మలేరియ, బ్లడ్ గ్రూపింగ్ మొదలైన పరీక్షలు చేయాలని, పరీక్షల కోసం సరైన యంత్రాలు, సాంకేతిక నిపుణులు ఉండాలని, రక్తం నిల్వ 2°C - 6°C ఉష్ణోగ్రత వద్ద వుండాలని,ఉష్ణోగ్రత మానిటరింగ్ ,అలారం వ్యవస్థ వుండాలని, ప్లాస్మా,ప్లేట్లెట్స్, పూర్తి రక్తం కోసం వేరుగా నిల్వ చేసే ఏర్పాట్లు వుండాలని, మంచి కండిషన్‌లో వున్న రక్తబ్యాంక్ ఫ్రిజ్, సెంట్రిఫ్యూజ్, హిమో గ్లోబి నోమీటర్ వుండా లని, అవసరమైన స్థాయిలో వైద్యపరికరాలు సిద్ధంగా వుంచుకోవా లని,బ్లడ్‌బ్యాంక్ మాన్యు వల్‌కు అనుగుణంగా శిక్షణ పొందిన వైద్యులు, టెక్నీషియన్లు, సిబ్బందిని నియమించాలని, వ్యర్థాల నిర్వహణ, బయో మెడికల్ వ్యర్థాలు సక్రమంగా వేరు చేసి, నిర్వహించాలని, రిజిస్టర్లు, రికార్డులు 5 సంవత్సరాల వరకు తప్పనిసరిగా భద్రపరచాలని, ప్రజలకు నాన్యమైన సేవలు అందించాలని, ప్రజల నుండి కంప్లైంట్స్ వస్తే ఎంక్వయిరీ చేసి లైసెన్సులను రద్దుచేస్తామని, నిరంతరం మానిటరింగ్ చేస్తామని జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి 'శివ బ్లడ్ బ్యాంక్, సిరి బ్లడ్ బ్యాంక్, విజయశ్రీ బ్లడ్ బ్యాంక్ , మమత మెడికల్ కళాశాల బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులను' హెచ్చరించారు.

అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

-శంకుస్థాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య, రాంరెడ్డిగోపాల్ రెడ్డి, మేకల మల్లిబాబు యాదవ్

ఖమ్మం,జులై 2(నినాదం):అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని, ప్రస్తుతం రానివాళ్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, దశలవారీగా ఇండ్లతోపాటు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన పథకాలు మంజూరు అవుతాయని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రా%శీ% రెడ్డి గోపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లీబాబు యాదవ్, గింజల నర్సిరెడ్డి అన్నారు.బుధవారం కామేపల్లి మండలంలోని రాయగూడెం, బర్లగూడెం, గోవింద్రాల తదితర పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ప్రధాన సంక్షేమ కార్యక్రమా లైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు శంకుస్థాపన జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య శంకుస్థాపన అనంతరం మాట్లాడుతూ గత BRS ప్రభుత్వం చేసిన అవినీతి అక్రమాలు వలన ఎంతో లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజా సంక్షేమం కోసం మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలను అమలు చేస్తూ ఉందని, గత ప్రభుత్వం ఏమి చేయలేక పోయినప్పటికీ, ప్రజలు ఎక్కడ మరిచిపోతారు అని భయంతో తమ ఉనికిని కాపాడుకోవడానికి ప్రతిసారి కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తుందని, దీనికి దీటుగా రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తమ సత్తాచూపాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎండిఓ రవీందర్, గింజల నర్సిరెడ్డి, జగన్నాథ్రెడ్డి, తోటకూరిశివయ్య, ధనియాకుల హనుమంతరావు,మాలోత్ సరిరామ్ నాయక్ , మాజీ ఎంపీపీ జరపల లక్ష్మణ్, మద్దినేని రమేష్, నల్లమోతు లక్ష్మయ్య, దమ్మాలపాటి సత్యం,చింటూ నాయక్ బొడ్డు లక్ష్మీనారాయణ బావ్ సింగ్ ఆలోత్ మోహన్, గుగులోత్ రవి, పర్మిశెట్టి సాంబయ్య లకావత్ రాములు, బానోతు ధాన్య, ఆలెం రవి గోపిరెడ్డి కోల వెంకటేశ్వర్లు, జక్కంపూడి వెంకటేశ్వర్లు చల్ల మల్లయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు అధికారులు అనధికారులు ప్రజాప్రతినిధులు లబ్ధిదారులు పాల్గొన్నారు .

నిషేధిత గంజాయి పట్టివేత - నలుగురు యువకులపై కేసు

.జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం న్యూస్):
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్వర్ణకొంటి వెంచర్, బాంబులగడ్డ శివారులో నిషేధిత గంజాయి అక్రమరవాణా, అమ్మకానికి పాల్పడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని 3కిలోల గంజాయిని పట్టుకున్నట్లు సీఐడి, నరేష్‌కుమార్ తెలిపారు. నిషేదిత గంజాయిని అక్రమ రవాణా, అమ్మకానికి పాల్పడుతున్నట్లు పక్కా సమాచారం మేరకు బాంబులగడ్డలో టాస్క్‌ఫోర్స్, పోలీసులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించగా నలుగురు యువకులు పట్టుబడగా మరొకరు పరారీలో ఉన్నట్లు తెలిపారు. దేవర కిషోర్, కీసర పవన్, తుటి విజయ్, సాయి ప్రకాష్ లను అదుపులోకి తీసుకోగా మోకిడి అజయ్ పరారీలో ఉన్నట్లు తెలిపారు.నిందితుల వద్ద 3 కిలోల 135 గ్రాముల గంజాయి, 4 మొబైల్ ఫోన్లు, 2 మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు , స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ. 1.56 లక్షలు ఉంటుందని తెలిపారు. కాగా నిందితులను విచారించగా ఒరిస్సా నుండి గంజాయి తీసుకువచ్చి భూపాలపల్లి పరిసరాల్లో అమ్మే యత్నం చేస్తున్నట్లు ఒప్పుకున్నారని ఆయన తెలిపారు. ఈ ఘటనపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేసి, పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గంజాయి, ఇతర నిషేదిత పదార్థాలు వాడిన, విక్రయించిన వారి మీద చర్యలు తీసుకుంటామని , ఎవరికైనా గంజాయి సంబందిత సమాచారం తెలిస్తే తమకు తెలియజేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

భారీ వర్షానికి కూలిన పశువుల కొట్టం

.మహాముత్తారం, జూలై 02 (నినాదం న్యూస్):
గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలో పశువుల కొట్టం నేలమట్టమైంది. గ్రామానికి చెందిన రంగు (హరద) రాజయ్యకు చెందిన కొట్టం వర్షానికి కూలిపోయింది. రాత్రి సమయంలో పశువుల పాక కూలిపోవడంతో పాకలో ఉన్న పశువులు, కోళ్లకు గాయాలయ్యాయి. కుటుంబం లో నిలువ ఉంచిన కొంత మేర ధాన్యం వర్షానికి తడిసిపోయింది. ప్రభుత్వం స్పందిం చి తమకు సాయం అందించి ఆదుకోవాలని రాజయ్య కోరుతున్నాడు.

విద్యుత్ షాక్ తో యువకుడు మృతి

.కోదాడ, జూలై 2 (నినాదం న్యూస్):
ప్రమాదవశాత్తు ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్ కు గురై యువకుడు మృతి చెందిన సంఘటన కోదాడ పట్టణంలో ఉత్తం పద్మావతి నగర్‌లో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కోదాడ పట్టణంలోని ఎమ్మెస్ కళాశాల వెనుక నివాసం ఉంటున్న షేక్. సల్మాన్ (23) రోజు మాదిరిగానే బుధవారం ఉదయం సైతం ఉత్తం పద్మావతి నగర్ ఎదురుగా సర్వీస్ రోడ్డు వెంబడి వాకిం గ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి పక్కనే ఉన్న ట్రాన్స్ఫారంకు తగలడంతో విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందిన ట్లుగా తెలిపారు. మృతుడు పట్టణంలోని రెడీమేడ్ వస్త్ర దుకాణంలో గుమస్తాగా పనిచేస్తున్నారు.ఘటన స్థలానికి చేరుకున్న పట్టణ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడు తండ్రి జానీమియా ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్ షాక్‌తో మహిళ మృతి

.హుజూర్ నగర్ , గరిడేపల్లి జూలై 02 (నినాదం న్యూస్):
విద్యుత్ షాక్ తో మహిళ మృతి చెందిన సంఘటన బుధవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని కల్మల్ చెరువు గ్రామంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల గుండెబోయిన అచ్చమ్మ(60) తన కుమారుడు వీరయ్య వద్ద ఉంటూ కుమారుడు, కోడలు పనికి వెళ్తే వారి పిల్లల ఆలనా పాలనా చూసుకుంటుందని, గత రెండు రోజూలుగా వాన ముసురు పెడు తుండడం, అదే విధంగా సర్వీస్ వైర్ డ్యమేజీ నీ గమనించని ఆమె బుధవారం సాయంత్రం ఇంటి ముందు ఉన్న ఇనుప కడ్డీలను ముట్టుకోవడం తో వాటికి షాక్ వచ్చి అక్కడికక్కడే మృతి చెందింది.

ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించడం నా బాధ్యత

-ఎమ్మెల్యే దొంతి

.నర్సంపేట, జులై 2(నినాదం న్యూస్):
నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించడం నా బాధ్యత అని నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాదవరెడ్డి అన్నారు. నెక్కొండ మండలంలో పలు గ్రామాలకు రోడ్డు రవాణా వ్యవస్థ బలోపేతం చేయాలనే దృఢ సంకల్పంతో నేడు నూతన రహదారులను ప్రారంభిస్తూ నూతన రహదారులకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి బుధవారం శంకుస్థాపన చేశారు.నెక్కొండ నుండి సంగెం రోడ్డు (చంద్రగొండ క్రాస్ నుండి గొల్లపల్లి వరకు) రోడ్డు కు,జల్లి నుండి లింగగిరి రోడ్డు రోడ్డు పనులు పూర్తి కావడంతో ప్రారంబొత్సవం ఎమ్మెల్యే దొంతి చేశారు.నెక్కొండ మండలం కేంద్రం బైపాస్ రోడ్డు నుండి సాయిరెడ్డిపల్లి(వయా పత్తిపాక) వరకు 4 కోట్ల 30 లక్షల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణానికి,సూరిపెల్లి నుండి చిన్నకొరుపోలు వరకు 2 కోట్ల వ్యయంతో బీటీ రోడ్డు పునరుద్ధరణ పనుల శంకుస్థాపన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,పెండెం రామానంద్,నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,సూరిపెల్లి సొసైటీ చైర్మన్ గంట దామోదర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు,కొల్లి వెంకట సుబ్బారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, బక్కి నరేష్, ఈదునూరు సాయికృష్ణ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లావుడియా తిరుమల్, సోషల్ మీడియా కన్వినర్ రావుల తిరుపతి రెడ్డి, చల్లా పాపిరెడ్డి,మెరుగు విజయ్,ఇదునూరి దిలీప్, ఇదునూరి ప్రభాకర్,ఎన్ఎస్యుఐ శ్రీకాంత్, పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలందించాలి

-జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే

.భూపాలపల్లి, జూలై 2 (నినాదం న్యూస్):
ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్ అన్నారు. బుధవారం వార్షిక తనిఖీల్లో భాగంగా టేకుమట్ల పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది పని తీరు, వారి సమస్యలుపై ఆరా తీశారు. సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి వృత్తి నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. కేటాయిం చిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు, స్టేషన్‌లోని సిబ్బంది వివరాలు, రికార్డుల నిర్వహణ, స్టేషన్ కేసుల స్థితిగతులు, పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలు జరిగే ప్రాంతాలు, శాంతిభద్రతలు, సంఘ వ్యతిరేక కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, కేసులను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు తగు న్యాయం జరిగేలా పనిచేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో కొత్త సమస్యలు ఉత్పన్నం కాకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. రోడ్డుపై విజిబుల్ పోలీసింగ్, పెట్రో లింగ్ లు నిర్వహించాలని అన్నారు. మండలంలో సీసీ కెమెరాలు అమర్చే విధంగా ప్రజలను చైతన్య పర్చాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిఎస్పి ఏ.సంపత్ రావు, చిట్యాల సీఐ డి.మల్లేష్ , టేకుమట్ల ఎస్సై డి. సుధాకర్, సీసీ ఫసియుద్దిన్ పాల్గొన్నారు.

సైడ్ కాలువ నిర్మాణం చేయాలని ఎమ్మెల్యేకు వినతి

.నర్సంపేట,జూలై 2(నినాదం న్యూస్):
నర్సంపేట మున్సిపాలిటీ లోని 20 వ డివిజన్ లో చుక్క కనుకయ్య ఇంటి వద్ద నుండి గిరగాని మల్లయ్య ఇంటి వరకు సైడ్ కాలువ నిర్మాణం చేయాలని కోరుతూ ఎమ్మెల్యే దొంతి మాదవరెడ్డి గారికి మాజీ ఎంపీటీసీ రామగోని సౌందర్య-సుధాకర్ గౌడ్ బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా సౌందర్య మాట్లాడుతూ సైడ్ కాలువ ధ్వంసం కావడం వల్ల ఇండ్ల లోని మురికి నీరు ప్రవహించడం జరుగుతుంది. దీంతో దుర్గంధం కావడం, దోమలు స్వయ రవిహారం చేస్తున్నాయాన్నారు.ప్రజలు రోగాలబారిన పడుతున్నారన్నారు.ప్రజల బాధ గుర్తించి దయామయులైన ఎమ్మెల్యే గారు సైడ్ కాలువ నిర్మాణం, సీసీ రోడ్డు నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని, అలాగే మిషన్ భగీరథ శాంతి నగర్ వాటర్ ట్యాంక్ నుండి మంచినీటి సరఫరా చేయాలని సౌందర్య-సుధాకర్ గౌడ్ కోరారు. దీనికి స్పందించి ఎమ్మెల్యే మాదవరెడ్డి మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు సౌందర్య -సుధాకర్ గౌడ్ తెలిపారు.

ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి

-వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

.ఎల్కతుర్తి జులై 2 (నినాదం న్యూస్):స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల అధికారులు, సిబ్బంది మార్యాదపూర్వాకంగా వ్యవహారించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎల్కతుర్తి పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్ కు స్టేషన్ ఎస్.ఐ ప్రవీణ్ కుమార్ పుష్పాగుచ్చాలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు సీపీకి గౌరవ వందనం చేశారు. పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బంది నిర్వహించిన పరేడ్ తో పాటు కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ పరిసరాలను, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చివరగా పోలీస్ కమిషనర్ స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు.పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉంది" అని సీపీ పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా,కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, ఎల్కతుర్తి సిఐ పులి రమేష్ వున్నారు.

పాఖాల సరస్సు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే దొంతి

.నర్సంపేట, జులై 2(నినాదం న్యూస్):
నర్సంపేట నియోజకవర్గం లోని ఖానాపూర్ మండలం పాఖాల తూముల గేట్లను ఎత్తి నీటిని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి బుధవారం విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలువలలోని చెత్త,చెదారాన్ని నిధులు కేటాయించి తొలగించడం జరిగిందన్నారు.వచ్చే సీజన్ వరకు మిగిలిపోయిన కాలువల లైనింగ్ కొరకు నిధులు విడుదల చేయించి చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా.జనయ్య మాట్లాడుతూ రబీ సీజన్ పంట కోత దశకు చేరుకొనే నాటికి జూన్ మాసం రావడంతో అకాల వర్షాల కారణంగా రైతులు నష్టపోతున్నారని గ్రహించిన ఎమ్మెల్యే మాధవ రెడ్డి గత నెలలో రైతులు,వ్యవసాయ యూనివర్సిటీ శాస్త్రవేత్తలతో సమావేశం నిర్వహించి రైతుల నుండి అభిప్రాయాలు సేకరించడం జరిగిందన్నారు.రైతుల కోరిక మేరకు ఆగస్టు నెలలో కాకుండా జులై నెలలోనే పాకాల నీటిని అందిస్తే ఈ సమస్య ఉత్పన్నం కాదని తెలపడంతో ఈ రోజు చెప్పిన ప్రకారం దొంతి మాధవ రెడ్డి జూలై లోనే నీటిని విడుదల శుభ పరిణామన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని డా. జానయ్య అన్నారు.ప్రొఫెసర్. వెంకట నారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్,ఇరిగేషన్ ఈఈ సుదర్శన్,ఇతర అధికారులు,నాయకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తిలో భూంరెడ్డి సేవలు ఎనలేనివి

.జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం న్యూస్): ఉపాధ్యాయ వృత్తిలో భూమిరెడ్డి సేవలు ఎనలేనివని ఏటూర్ నాగారం మండల విద్యాధికారి కొయ్యడ మల్లయ్య అన్నారు ఏటూరునాగారం మండలం రామన్న గూడెం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కే భూమిరెడ్డి పదవీ విరమణ అభినందన సన్మాన సభ పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వృత్తుల్లో కెల్లా ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని, ఈ వృత్తిలో ఉన్న గౌరవం మరే వృత్తిలో లేదన్నారు. సుమారు 34ఏళ్ల పాటు సుదీర్ఘ కాలం పాటు వివిధ పాఠశాలల్లో అంకితభావంతో పనిచేసి ఎందరో మంది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన ఘనత వారికి దక్కిందని అన్నారు. రామన్న గూడెంలో తెలుగు టీచర్ గా సమర్థవంతంగా విధులు నిర్వర్తించి విద్యా రంగంలో పాఠశాలను ముందంజలో నిలిపారని కొనియాడారు. ఆత్మీయ అతిథులు యునైటెడ్ టీచర్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పొడెపు సమయ్య రెడ్డి వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ సేవా భావమే లక్ష్యంగా పాఠశాల అభివృద్ధి కోసం విద్యార్థుల భవిష్యత్తు కోసం భూమిరెడ్డి ఎన్నో సేవలు చేశారని వారిని స్ఫూర్తిగా తీసుకొని నేటితరం ఉపాధ్యాయులు పనిచేయల న్నారు. యూ టి ఎఫ్ సంఘంలో అంకితభావం గల కార్యకర్తగా వివిధ పదవుల్లో పనిచేస్తూ సంఘ బలోపేతానికి ఎనలేని కృషి చేశారని తెలిపారు. అనంతరం భూమిరెడ్డిని బంధుమిత్రులు ఉపాధ్యాయ మిత్రులు పెద్ద ఎత్తున హాజరై ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డి టి ఎఫ్ నాయకులు చాప బాబు, హట్కర్ సమ్మయ్య, వివిధ సంఘాల నేతలు చంచయ్య, వెంకట్ స్వామి, రంజిత్, లయన్ కిరణ్ ప్రసాద్, మాజీ మండల విద్యాధికారులు పాశం సంజీవ రెడ్డి, చాగర్ల అయిలయ్య, కామిడి సతీష్ రెడ్డి, పిన్నింటి మధుసూదన్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పిట్ట లక్ష్మి, ఉపాధ్యాయులు సూర్య నారాయణ, నర్సయ్య, రమాదేవి, శ్యామ్ సుందర్ రెడ్డి, కోడి వెంకటేశ్వర్లు, రాంబాబు, జయ లక్ష్మి, వెంకన్న, నాగేశ్వర రావు, మున్వర్ ,బంధువులు మాధవ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కమల, నీలిమ, ప్రియాంక, మల్లా రెడ్డి, యానాల వెంకట్ రెడ్డి, రామ్ రెడ్డి, అంతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సుధా బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

.కోదాడ,జూలై 2(నినాదం న్యూస్):
సుధా బ్యాంక్ అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ అన్నారు. బుధవారం కోదాడ శాఖ ఆవరణలో ఏర్పాటు చేసిన రుణ మేళా కార్యక్రమాన్ని బ్యాంక్ అధికారులతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఖాతాదారుల సంక్షేమం కొరకు తక్కువ వడ్డీకి అనేక రుణ పథకాలు అందిస్తున్నామని ఓపెన్ ప్లాట్లు, అపార్ట్మెంట్లు, ఇంటి విస్తరణకు, విద్యా, వ్యాపార, గృహ బంగారం, వాహన రుణాలు, వర్కింగ్ క్యాపిటల్ రుణాలు, గిడ్డంగి సర్టిఫికెట్ల రుణాలతో పాటు చిన్న తరహా పరిశ్రమలు స్థాపించుకొని ఉపాధి మార్గాలను పొంది ఆర్థికంగా స్థిరపడాలన్నా రు. సుధా బ్యాంక్ తక్కువ వడ్డీకే అందిస్తున్న రుణా లను కోదాడ పట్టణ మరియు పరిసర ప్రాంతా ల ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సుధా బ్యాం కు కోదాడ బ్రాంచ్ మేనేజర్ చెన్నూరు రవికుమార్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేక బిఆర్ఎస్ నాయకుల నిందలు

.మల్హర్ జూలై 2 (నినాదం న్యూస్):
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలం కేంద్ర తాడిచెర్ల పదేళ్ల అధికార పార్టీలో అధికారంలో ఉన్నప్పుడు పుట్ట మధుకు తాడిచెర్ల డేంజర్ జోన్ సమస్య,ఖమ్మంపల్లి నుండి భూపాలపల్లి రోడ్డు గుర్తుకు రాలేదు కానీ అధికారం కోల్పోయాక ప్రజల సమస్యలు గుర్తుకు వస్తున్నాయా..? నువ్వు తెల్లారి లేస్తేనే దుద్దిళ్ల శ్రీధర్ బాబు కుటుంబం పైన అసత్యపు మాటలు చెప్పుకుంటు పుటలు గడుపుతున్న పుట్టమధుకర్ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనుల గురించి మీరు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు.. ఖమ్మంపల్లి నుండి భూపాలపల్లి రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర మంత్రివర్యులు గౌ దుద్దిళ్ల శ్రీధర్ బాబు మొన్న భూమి పూజ చేస్తే జీర్ణించుకోలేక ప్రజలలో మా ఉనికి ఏడ కోల్పోతామో అనే అభద్రతా భావంలో పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారు..ఫారెస్ట్ వాళ్లకు రూ. 4.70 నాలుగు కోట్ల డెబ్బది లక్షల రూపాయలు చెల్లించి ఫారెస్టు నుండి పనులు చేసుకోండి అని ఫారెస్ట్ క్లీయరన్స్ వచ్చాకనే భూమి పూజ చేయడం జరిగిందని, ఖమ్మంపల్లి నుండి భూపాలపల్లి కి రోడ్డు వేసే బాధ్యత మా నాయకులు శ్రీధర్ బాబు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంది.అ విషయం తెలియక పాపం పేరు మార్చుకున్న పార్టీ నాయకుడు పుట్ట మధు వాళ్ళ నాయకులు,కార్యకర్తలు అరిసి పెడబొబ్బలు పెడుతుండ్రు..కానీ అన్ని అనుమతులు వచ్చాకనే రోడ్డుకు భూమిపూజ చేశామని మా నాయకులు చదువుకున్న నాయకులు కాబట్టి ప్రజలకి అన్ని ముందు చూపుతోనే మంథని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారని తెలుసుకోవాలని అన్నారు. ఇదుగోండి అడిగిన ఫారెస్ట్ క్లీయరెన్సు పేపర్స్..

తాడిచెర్ల డేంజర్ జోన్ ప్రజలు మీరు అధికారం కోల్పోయాక గుర్తుకు వస్తున్నారా..?

తాడిచెర్ల డేంజర్ జోన్ ప్రజలకు ఈ కష్టం రావడానికి ముమ్మాటికీ పుట్ట మధు టిఆర్ఎస్ ప్రభుత్వమే కారణం, మీ ప్రభుత్వ హయాంలో తాడిచెర్ల-కాపురం ఉపరితల బొగ్గు గని ప్రారంభించి నిర్వశితుల న్యాయమైన డిమండ్స్ అన్ని పరిష్కరిస్తామని చెప్పి నిర్వశితులకు ఎలాంటి పరిష్కారం చూపకుండా మీరు లాభపడ్డారు తప్ప నిర్వశితులకు ఒరిగింది ఏమి లేదన్నారు, మేము,మా నాయకులు మీకు లాగా అధికారంలో ఉన్నప్పుడు ఒకలాగ అధికారం కోల్పోయాక ఒకలాగ మాట్లాడం అని అధికారం ఉన్నా లేకున్నా ప్రజల పక్షణ ప్రతి క్షణం ఆలోచిస్తామని.. మీకు అభివృద్ధి మీద శిత్త శుద్ధి ప్రజల మీద ప్రేమే ఉంటే మేము చేస్తున్న అభివృద్ధిని చూసి సంతోషించండి కానీ అడ్డుపుల్లలు వేస్తూ ప్రజలను గందరగోళానికి గురిచేసి మీ పబ్బం గడుపుకోకండి. పుట్ట మధు వారి అనుచరులకు హితవు పలుకుతు న్నాము.ఖమ్మంపల్లి నుండి భూపాలపల్లి కి రోడ్డు వేయించేది మానాయకుడే..తాడిచెర్ల డేంజర్ జోన్ లోని నిజమైన నిర్వశితుల నివాస గృహాలను సేకరించేది మానాయకుడే అని ప్రజలకు తెలుసు కాబట్టి మీరు అన్ని మూసుకుని జరిగే అభివృద్ధిని చూస్తూ ఉండండి. అంటు కాంగ్రెస్ పార్టీ ప్యాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య వారి తో పాటూ యుతు కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం క్రాంతి కుమార్ యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు మండల రాహుల్ కాళేశ్వర ముక్తేశ్వర దేవస్థాన డైరెక్టర్ బండారి నర్సింగరావు డైరెక్టర్ ఓన్న తిరుపతి గ్రామ శాఖ అధ్యక్షులు కేసారపు చంద్రయ్య కుంట అవినాష్ సది నర్సింగరావు ప్రభాకర్ వేల్పుల నర్సయ్య తాటికొండ కుమార స్వామి సాత్విక్ తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

మంత్రి ఆదేశాల మేరకు రోడ్డు సరి హద్దులు నిర్వహించిన అధికారులు

.మల్హర్ జూలై 2 (నినాదం న్యూస్):
జయశంకర భూపాలపల్లి మల్హర్ మండలం లో కిషన్ రావు పల్లె టు భూపాల్ పల్లి రోడ్డు గౌరవనీయులు రాష్ట్ర ఐటీ మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కిషన్ రావు పల్లె టు భూపాల్ పల్లి వరకు ఈరోజు ఫారెస్ట్ అధికారులు రోడ్డు కోసం హద్దులు నిర్ణయించడం కోసం రావడం జరిగింది ఈ కార్యక్రమం లో ఫారెస్ట్ అధికారులు ఈ అప్పల కొండయ్య జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేంజ్ అధికారి నరేష్ కొయ్యూరు రేంజి అధికారి రాజేశ్వరరావు ఆర్ ఎన్ బి, ఏఈ అబినాష్ బీట్ ఆఫీసర్లు సెక్షన్ ఆఫీసర్లు మల్హర్ మండల్ మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహలరావు రైతులు పాల్గొన్నారు .

కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

.నర్సంపేట, జులై 2(నినాదం న్యూస్):
2025 జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్ డిమాండ్ చేశారు, సిఐటియు నర్సంపేట నియోజకవర్గ ము ఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా ఉపాధ్యక్షులు బోళ్ల కొమరయ్య అధ్యక్షతన బుధవారం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన సిఐటియు జిల్లా కార్యదర్శి కుమార్ మాట్లాడుతూ వంద సంవత్సరాల కాలంలో ఎంతో పోరాడి ప్రాణ త్యాగాలు చేసి కార్మిక హక్కులను సాధించుకుంటే ఈ పది సంవత్సరాల కాలంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కార్మిక హక్కులను కాలరాస్తూ 29 కార్మిక హక్కులను చట్టాలను రద్దు చేసిందన్నారు.నాలుగు లేబర్ కోడ్స్ గా కొత్త చట్టాలను తీసుకొచ్చి యాజమాన్లకు పెట్టుబడుదా రులకు అనుకూలంగా చట్టాలను తయారు చేస్తూ ఈరోజు కార్మిక వర్గాన్ని బానిసత్వంలోకి నెట్టే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం కొనసాగి స్తుందన్నారు.పని గంటలు ఈఎస్ఐపిఎఫ్ పెన్షన్ సౌకర్యాలు పని భద్రత రకరకాల చట్టాలను తొల గిస్తూ కార్మిక వర్గాన్ని సంఘాలు పెట్టుకోకుండా అక్కులను అడగకుండా పోరాటాలను చేయ కుండా నిర్బంధాన్ని ప్రయోగిస్తుందన్నారు. ఇప్ప టికే నిత్యవసర సరుకుల ధరలు పెరగడం మూలంగా కార్మిక వర్గం ప్రజానీకం కొనలేని స్థితిలో కొట్టుమిట్టాడుతూ ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. దేశంలో ఉన్న ఖనిజ సంపద ప్రభుత్వ రంగ సంస్థలను కుళ్ళు గుత్తగా కార్పొరేట్ శక్తులకు దార దత్తం చేస్తూ ఉన్న పరిస్థితిదాపరించిందన్నారు.అందుకోసమే బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 2025 జూలై 9న న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు జాతీయ కార్మిక సంఘాలు అసోసియేషన్ ఫెడరేషన్లు పిలుపునిచ్చాయన్నారు.అందులో భాగంగా నర్సంపేటలో సంఘటిత,అసంఘటిత రంగ కార్మికులు అన్ని వ్యాపార వాణిజ్య సంస్థలకు జూలై 9న బందును పాటించాలని కుమార్ విజ్ఞప్తి చేశారు. సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అను మకొండ శ్రీధర్, కందికొండ రాజు, నల్లబెల్లి మం డల కార్యదర్శి కడియాల మనోహర్, చెన్నారావు పేట మండల బాధ్యులు జన్ను రమేష్, పట్టణ బాధ్యులు ఇప్ప సతీష్, మున్సిపాలిటీ ఆటో కార్మికులు పాల్గొన్నారు.

డబ్బా కొట్లు

తొలగించవద్దంటూ ఆందోళన

కోదాడ,జూలై 2(నినాదం న్యూస్):
కోదాడ పట్టణ పరిధిలోని మున్సిపల్ కార్యాలయం చుట్టూ ఉన్న డబ్బా కొట్లు, మండపం ఏరియా లో ఉన్న డబ్బా కోట్లను తొలగించి తమను రోడ్డున పడవేయ్యా వద్దు అంటూ చిరు వ్యాపారలు మున్సిపల్ కార్యాలయం ముందు బుధవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు చిరు వ్యాపారస్తులు మాట్లాడుతూ తాము గత 30 సంవత్సరాలుగా చిన్న, చిన్న డబ్బా కోట్లు ఏర్పాటు చేసుకొని కుట్టుమిషన్లు, చిరు వ్యాపారాలు చేసుకుంటూ బ్రతుకుతున్నామని ఇప్పటికిప్పుడు తమన ఖాళీ చేస్తే తాము ఎలా బతకాలని ప్రశ్నిం చారు. మున్సిపల్ కమిషనర్ రాతపూర్వకంగా నూతనంగా నిర్మించే షాపింగ్ కాంప్లెక్స్ లో తమకు షాపులు కేటాయిస్తామని హామీ ఇస్తే సహకరించి ఖాళీ చేస్తామన్నారు. లేని పక్షాన బలవంతంగా ఖాళీ చేయించాలని చూస్తే అందరం కలిసి అడ్డుకుంటామన్నారు.

కోమటికుంటలో ఎమ్మార్పీఎస్ ఎన్నికల కమిటీ

సూర్యాపేట, పాలకీడు జూలై 2 (నినాదం న్యూస్)
: మహా జననేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశానుసారం జూలై 7న జరిగే జెండా పండుగ కార్యక్రమంలో భాగంగా పాలకీడు మండలంలో నూతన గ్రామ కమిటీ ఏర్పాటు భాగంగా ఈరోజు కోమటికుంట గ్రామ నూతన ఎమ్మార్పీఎస్ కమిటీ ఎన్నికలు నిర్వ హించడం జరిగింది.అధ్య క్షులుగా గాదె నాగరాజు మాదిగ వ్యవహరి పాలకీడు మండల ఎంఆర్పిఎస్ ఇంచార్జి ఇంజమూరి మల్లయ్య మాదిగ యువసేన నాయకులు అమరారపు జేమ్స్ మాదిగ మంద నాగయ్య మాదిగల పాల్గొని ఎన్నికలు నిర్వహించగా అధ్యక్షులుగా నెమిలి వినోద్ మాదిగ ఉపాధ్యక్షులుగా గాదె రమేష్ మాదిగ ప్రధాన కార్యదర్శిగా బోరుబోతుల సైదులు మాదిగ కార్యదర్శిగా నెమిలి సంతోష్ కుమార్ మాదిగ అధికార జీవన్ మాదిగ కార్యదర్శిగా కొత్తపల్లి సాయిబాబా మాదిగలు కార్యవర్గ సభ్యులుగా 8 మంది ఎన్నికయ్యారు.

ఘనంగా మారయ్య జన్మదిన వేడుకలు

- ప్రజల మద్దతుతో సమాజ సేవ చేస్తూ ప్రజల మన్ననలు పొందాలి
- ఎమ్మెల్యే కే.పి.వివేకానంద

కుత్బుల్లాపూర్, జూలై 2 (నినాదం న్యూస్): రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షులు, శ్రమశక్తి అవార్డు గ్రహీత ఎత్తరి మారయ్య జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యులు ఆత్మీయులు అభిమానులు పార్టీ ముఖ్య నేతల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ సమక్షంలో మారయ్య చే కేక్ కట్ చేయించి, మిఠాయిలు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీరు అందిస్తున్న ప్రజా సేవ, భగవంతుని ఆశీర్వాదంతో, ప్రజల మద్దతుతో మరింత విస్తరించి, సమాజంలో మరింత గుర్తింపు పొందాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు సుధిమెట్ల సోమేష్ యాదవ్, సూరారం 129 డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, జగద్గిరిగుట్ట 126 డివిజన్ సీనియర్ నాయకులు వేణు యాదవ్, వార్డు సభ్యులు సిద్ధికి, నిజాంపేట సీనియర్ నాయకులు సాంబశివా రెడ్డి, స్వామి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, సంఘ ప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు.

అక్రమ గంధం కలప రవాణా

- పక్కా సమాచారంతో నిఘాపెట్టిన పోలీసులు
- బస్టేపూర్ స్టేజి వద్ద తనిఖీల్లో పట్టుబడిన వాహనం
- రూ. 35 లక్షల విలువగల కలప సీజ్

చేవెళ్ల, జూలై 02(నినాదం న్యూస్): గుట్టుచప్పుడు అక్రమంగా తెల్ల చందనపు (గంధం) చెక్కలను అక్రమ రవాణా చేస్తున్న ముఠాను సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్, మాదాపూర్ ఎస్ఓటి పోలీసులు, చేవెళ్ళ పోలీసులు సంయుక్తంగా రెక్కిచేసి పట్టుకున్నారు. బుధవారం చేవెళ్ల పోలీస్ స్టేషన్లో ఏసీపీ కిషన్,ఎస్ఓటి ఇన్స్పెక్టర్ సంజయ్ కుమార్,ఫారెస్ట్ (రేంజ్) ఎస్ఐ రవి కుమార్, ప్రెస్ మీట్ నిర్వహించారు.వారి 1వివరాల ప్రకారం మంగళవారం జూలై 1వ తేదీ మధ్యాహ్నం, ఎస్ఓటి మాధాపూర్, సైబరాబాద్, చేవెళ్ల పోలీసులు ఇంటర్స్టేట్ తెల్ల చందనపు చెక్కలను (సుమారు ఒక టన్ను) అక్రమ రవాణా జరుగుతున్నట్టు నమ్మదగిన సమాచారం అందుకున్నారు. ఈ మేరకు తనిఖీల్లో భాగంగా చేవెళ్ల మండలంలోని బస్తేపూర్ గ్రామం గేటు వద్ద ఉన్న జాతీయ రహదారిపై ఐచర్ ప్రో వాహనాన్ని తనిఖీ చేశారు. డ్రైవర్తో పాటు ఉన్న ఇద్దరు వ్యక్తులు విరుద్ధమైన, అస్పష్టమైన సమాధానాలు చెప్పటంతో,పోలీసులకు అనుమానం వచ్చి వాహనాన్ని, క్షుణ్ణంగా పరిశీలించగా వాసన ఆధారంగా గంధపు సువాసన వస్తున్నదని, డ్రైవర్ కేబిన్ వెనుక భాగంలో అనుమానం కలిగించే రహస్య విభాగం కనిపించింది. దాన్ని తెరిచి చూడగా నలుపు, తెలుపు, పసుపు నలుపు రంగుల్లో ఉన్న ఫర్టిలైజర్ బ్యాగులను కనిపించాయి.వాటిని తెలిచి చూడగా వాటిలో చిన్న చిన్న తెల్ల చందనపు చెక్క ముక్కలను దాచినట్లు గుర్తించారు. అటవీ శాఖ అధికారులు కూడా అక్కడికి వచ్చి, వాటిని సాంటాలమ్ అల్బమ్ అనే శాస్త్రీయ పేరు కలిగిన తెల్ల చందనంగా నిర్ధారించారు. సుమారు(1000) కేజీలు 1 టన్ను బరువున్న తెల్ల చందనపు చెక్క (రూ.30 లక్షల నుండి రూ.35 లక్షల విలువ ఉంటుందని అన్నారు. వారిని విచారించగా మహారాష్ట్ర మంగ్లీ జిల్లా జాత్ తహసిల్ లోని ఉనహ్వాడి గ్రామంలో నుంచి రైతు విజయ్ హనుమంతు మానే, అనే రైతు వద్ద నుంచి, రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలంలోని నాగర్ గూడ గ్రామంలో ఉన్న ఆంధ్ర పెర్ఫ్యూమ్స్ ఫ్యాక్టరీకి తరలిస్తున్నట్టు తెలిపారు. రైతు విజయ్ హనుమంతు మానే విచారించగా, తమకు కలిగి ఉన్న 6,15 వ్యవసాయ భూమిలో గత 15 సంవత్సరాల క్రితం దానిలో సుమారు 3000 తెల్లచందనం మొక్కలు నాటాలని, గతంలో పరిమళ ద్రవ్యలో కంపెనీలో కలిసి, ఇటీవల,వారితో కలిసి తెల్లచందనం చెక్కలను ఇతర రాష్ట్రాలకు విక్రయిస్తూన్నామని, దీనిలో భాగంగానే షాబాద్ మండలం నాగర్ గూడ గ్రామంలో ఉన్న ఆంధ్ర పెర్ఫ్యూమ్స్ కంపెనీకి తరలిస్తున్నట్లు వివరించారు. తెల్లచందనం ధర కిలోకి మూడు వేల నుంచి 3500 వరకు ఉంటుందని, స్వాధీనం చేసుకున్న ఆస్తి విలువ దాదాపు, 30 లక్షల నుంచి 35 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. ఏ1 గా అబ్దుల్లా కున్హి, ఫ్యాక్టరీ యజమాని,ఏ2 గా సాదిక్ మేనేజర్, ఏ3 గా కేవీపీ షూహైబ్, సూపర్వైజర్, ఏ4 అబ్దుల్ అజీజ్ డ్రైవర్,ఏ5 విజయ్ హనుమంతు మానే రైతుపై కేసులు నమోదు చేసేమని తెలిపారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్, రాజేంద్రనగర్ డిసిపి, ఇంటర్ స్టేట్ అక్రమ తెల్లా చందనం రవాణా చేస్తున్న ముఠాని, ఎంతో చాకచక్యంగా వ్యవహరించి పట్టుకున్న, మాదాపూర్ ఎస్ఓటి పోలీస్ బృందం, చేవెళ్ల పోలీసులను అభినందించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్, ఎస్సై శిరీష, ఎస్ఓటి ఎస్సై సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ రఘునందన్ రావును పరామర్శించిన కార్పొరేటర్

కుత్బుల్లాపూర్, జూలై 2 (నినాదం న్యూస్): మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు కుడి కాలుకు శస్త్రచికిత్స కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రఘునందన్ రావును బుధవారం బీజేపీ నాయకులు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి, జెకె శేఖర్ యాదవ్ తో కలిసి వెళ్లి పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. రఘునందన్ రావును పరామర్శించిన వారిలో పద్మ ప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి, మురళీకృష్ణ, మంజునాథ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

దూలపల్లి పీఏసీఎస్‌కు ఐఎస్ఓ, హెచ్‌వైఎం గుర్తింపు

- అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే వివేకానంద్

కుత్బుల్లాపూర్, జూలై 2 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దూలపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పి ఏ సి ఎస్) కు ఐ ఎస్ ఓ, హెచ్ వై ఎం గుర్తింపు (సర్టిఫికేష న్) అందుకున్న సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానందును వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిఏసిఎస్ పాలకవర్గం సభ్యులను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దూలపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్) 5 ఏళ్లుగా ప్రజాప్రయోజనాలకే కట్టుబడి, ఉత్తమ పాలనతో నిరంతరం సేవలందించడంతో ఐ ఎస్ ఓ 9001:2015, హెచ్ వై ఎం ఇంటర్నేషనల్ గుర్తింపు (సర్టిఫికేషన్) ను అందుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు.1960లో స్థాపితమైన ఈ బ్యాంక్, గత 5 సంవత్సరాల్లో అత్యంత వేగంగా అభివృద్ధి చెందింది. 2019లో రూ.24.85 కోట్ల డిపాజిట్లు ఉండగా, 2024 నాటికి ఇవి రూ.56.82 కోట్లకు పెరిగాయన్నారు. అప్పుల జారీ రూ.21.22 కోట్ల నుంచి రూ.32.26 కోట్లకు చేరుకోగా, ఆస్తుల విలువ రూ.2.9 కోట్ల నుంచి రూ.9.97 కోట్లకు చేరాయన్నారు. బ్యాంకు లాభాలు రూ.53 లక్షల నుంచి రూ.1.25 కోట్లకు పెరిగినట్లు తెలిపారు.ఈ బ్యాంక్‌కు చెందిన రెండు భవనాలు, ఐదు గోదాముల ద్వారా వార్షికంగా రూ.1.53 కోట్ల అద్దె ఆదాయం లభిస్తోంధన్నారు. ఈ భవనాలు నాబార్డ్ నుండి రుణంగా పొందిన నిధులతో నిర్మించబడ్డాయి. ప్రస్తుతం బ్యాంక్ నెలకు రూ.1.19 లక్షల ఈఎంఐ చెల్లిస్తోంది.ప్యాక్స్ నిర్వహణ వ్యవస్థ రైతులకు, ఖాతాదారులకు ప్రయోజనకరంగా ఉండేందుకు వీలుగా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తోందని ఎమ్మెల్యే ప్రశంసించారు. ఈ బ్యాంక్ అభివృద్ధి ఇతర ప్యాక్స్‌కు ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. ఈ సందర్భంగా పి ఎ సి ఎస్ అధ్యక్షుడు నరేంద్ర రాజు, వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, డైరెక్టర్లు సిహెచ్ మధుసూదన్, పి. మల్లేష్, జి. కృష్ణ యాదవ్, డి. నరేందర్, బి. మధుసూదన్, ఎం. మదన్ రావు, ఏ. సత్యనారాయణ, సీఈవో శ్రీ కృష్ణ, మేనేజ్మెంట్ సభ్యులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఆర్థికసాయం

అల్వాల్, జూలై 2 (నినాదం న్యూస్): మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతన్న అడుగు జాడలలో నడుస్తు మరియు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ఆదేశాల మేరకు వినాయక నగర్ డివిజన్ లో నివాసం ఉంటున్న ఒక నిరుపేద వ్యక్తి మోహన్ కు కాళ్ళు విరిగి అవస్థపడుతున్నాడని ఇక ఏపని చేసుకోలేదని కొంత మంది మా కార్యకర్తల ద్వారా తెలుసుకొని వారి కుటుంబానికి 15వేల రూపాయలు రెండు నెలలకు సరిపోయే నిత్యావసర సరుకులు కోనివ్వటం జరిగింది. ప్రతి నిరుపేద కుటుంబాలకు మైనంపల్లి హనుమంతన్న ఆశీర్వాదాలు ఎల్లప్పుడు ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం కావడానికి పిఎన్ఆర్ గ్రూప్ సభ్యుల సహకారం ఉండడం చాలా సంతోషంగా ఉంది అన్నారు.ఈ కార్యక్రమంలో పిఎన్ఆర్ గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

నాచారం, జూలై 2 (నినాదం న్యూస్) : ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని భవాని నగర్ కమాన్ వద్ద 90 లక్షల రూపాయల నిధులతో డ్రైనేజీ పనులకు కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా నెరవేరుస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, డిఈ బాలకృష్ణ, ఏఈ కీర్తి శ్రీ, బీఆర్ఎస్ పార్టీ మాజీ డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి కుమార స్వామి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సిగాచి ఘటన బాధాకరం

- బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి
- ఐఎఫ్టియు జాతీయ కన్వీనర్ షేక్షావలి

జవహర్‌నగర్, జూలై 2 (నినాదం న్యూస్): సిగాచి ఘటన బాధాకరమని ప్రభుత్వం వెంటనే బాధితులను ఆదుకోవాలని సిగాచి ఘటనలో దాచారం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనంగా నిలుస్తుందని ప్రమాద స్థలానికి పరిశీలనకు వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి అర్థరహిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఐఎఫ్టియు జాతీయ కన్వీనర్ షేక్షావలి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. చిగాచిలాంటి ఘటనలు ఎక్కడో ఒకచోట సహజంగా జరుగుతాయని సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడడం గర్హనీయం మనీ యాజమాన్యం చేసిన తప్పులకు తగిన శిక్ష విధించాలని అన్నారు. తెలంగాణలో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా పారిశ్రామిక భద్రత చట్టాలను తేవాలని కార్మికుల పని ప్రదేశాల్లో మెరుగైన సౌకర్యాలు రక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పాషా మైలారంలోని శిగాచి కంపెనీలో ప్రమాదం జరిగి మూడు రోజులైనా ప్రమాద తీవ్రతను నష్టాన్ని అంచనా వేయకపోవడాన్ని సిగ్గుచేటని రెస్క్యూటిమ్ రెవెన్యూ యంత్రాంగం మధ్య సమన్వయం లోపించి మరణాలపై స్పష్టమైన సమాచారం లేదని దుయ్యబట్టారు. మృతుల కుటుంబాలకు మూడు కోట్లు తీవ్రంగా గాయపడిన వారికి ఒక కోటి స్వల్పంగా గాయపడిన వారికి రూ. 50 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు బంధుమిత్రులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

కుత్బుల్లాపూర్, జూలై 2 (నినాదం న్యూస్): ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను ప్రోత్సహించుటకు మానవతావాదులు దాతలు ముందుకు రావాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు బోదాస్ శ్రీనివాస్ తెలిపారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ దేవేంద్ర నగర్ రావినారాయణరెడ్డి నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 150 మంది విద్యార్థులకు బ్యాగులను అందజేశారు. ఈ సందర్భంగా బోదా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే చిన్నారులను విద్యతో పాటు క్రీడల్లో రాణించేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని సూచించారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో చదివే విద్యార్థులతో పాటు అన్ని పోటీ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించేలా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను తీర్చిదిద్దాలని అందుకు ఉపాధ్యాయులు కావలసిన శిక్షణను అందించాలని ఆయన వివరించారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్



నాచారం, జులై 2 (నినాదం న్యూస్) : నాచారం డివిజన్ రవీంద్ర నగర్ సాయిబాబా గుడి కమాన్ నుండి చౌరస్తా వరకు 20 లక్షల రూపాయల వ్యయంతో జరుగుతున్న సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ పరిశీలించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద నాచారం పెద్దనాలపై భవాని నగర్ వెళ్లే దారిలో నిర్మిస్తున్న కొత్త వంతెన పనులను కూడా కార్పొరేటర్ పర్యవేక్షించడం జరిగింది. వంతెన పనులు దాదాపుగా పూర్తి కావచ్చాయి తొందర్లోనే వంతెన పైనుండి రాకపోకలు ప్రారంభిస్తామని కార్పొరేటర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఈ బాలకృష్ణ, ఏఈలు కీర్తి, వినీత్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు సాయిజెన్ శేఖర్, విఠల్ యాదవ్, కట్ట బుచ్చన్న గౌడ్, ఎర్రం శ్రీనివాస్ రెడ్డి, భూపాల్ రెడ్డి, రాంచందర్, యూసుఫ్, నర్సింగ్ రావు, సుగుణాకర్ రావు, హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే తమ ధ్యేయం

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

అల్వాల్, జూలై 2 (నినాదం న్యూస్): మల్కాజ్గిరి నియోజకవర్గంలోని ప్రతి కాలనీ అభివృద్ధి చేయనున్నట్లు ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి అన్నారు.భూదేవి నగర్ లో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వెంకటాపురం డివిజన్ భూదేవి నగర్ లో గల పార్క్ అభివృద్ధి, సీసీ రోడ్లు వేయించాలని స్థానిక కాలనీవాసులు మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డివిన్నవించగా వెంటనే పరిశీలించి సంబంధిత అధికారులకు తెలియజేసి భూదేవి నగర్ రైల్వే స్టేషన్ సమీపంలో గల చిట్టమ్మ నగర్ లో 12 లక్షల వ్యయంతో కూడిన సీసీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ శ్రీమతి సబితా అనిల్ కిషోర్ గౌడ్ మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్ స్థానిక కాలనీ వాసులతో కలిసి ప్రారంభించిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీవాసులు సుదర్శన్, బుడ్డా రెడ్డి,రామ్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, మోసిన్, జమిందార్, విజయ శేఖర్, సదానందం, సురేష్, జనార్ధన్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

సిగాచి పరిశ్రమలోని ఘటన దురదృష్టకరం

- పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్): పాశమైలారంలోని సిగాచి పరిశ్రమలో జరిగిన పేలుడు ఘటన దురదృష్టకరమని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. బుధవారం పాశమైలారం సిగాచి పరిశ్రమలో జరిగిన పేలుడు ఘటనలో తీవ్రంగా గాయపడి హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని మదినగూడాలో గల ప్రణం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి దామోదర రాజానర్సింహ, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, ఎంబీసీ చైర్మన్ జేరిపేటి జైపాల్, డీసీసీ ప్రెసిడెంట్ చల్లా నర్సింహ రెడ్డి, కార్పొరేటర్లు పూజిత జగదీశ్వర్ గౌడ్, రాగం నాగేందర్ యాదవ్, జగదీశ్వర్ గౌడ్, ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డిలతో కలిసిపీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ క్షతగాత్రులను పరామర్శించారు. ప్రణం ఆసుపత్రి ఎండి గౌరవ్ ని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ కలిసి క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాశమైలారం సిగాచి పరిశ్రమలో జరిగిన పేలుడు ఘటన దురదృష్టకరమని, తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వం బాధితులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని, ఈ ఘటనపై సమగ్ర విచారణ జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ సంఘటన అత్యంత దురదృష్టకరమని, దీనిపై ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజానర్సింహ నిమిషం నిమిషం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఘటన స్థలాన్ని సందర్శించి, పూర్తి వివరాలపై ఆరా తీశారని, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్ కూడా సంఘటనా స్థలానికి వెళ్లారని తెలిపారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఆదేశించామని, చికిత్సకు ఎంత ఖర్చయినా ప్రభుత్వమే భరిస్తుందని ఆయన తెలిపారు. ఫ్యాక్టరీ స్థలంలో కూడా ప్రత్యేకంగా ఇంఛార్జీలను నియమించి, ఎప్పటికప్పుడు పరిస్థితులను తెలుసుకుంటున్నామని తెలిపారు. ప్రమాదానికి సంబంధించి ఇప్పటికే విచారణ జరుగుతోందని, ఈ ఘటనలో ఇప్పటివరకు 45 మంది మరణించారని, మరో 8 మంది బుధవారం డిశ్చార్జి అవుతున్నారని తెలిపారు. పూర్తి ఆరోగ్యంతో కోలుకున్నాకే అందరినీ ఇళ్లకు పంపుతామని, ఎటువంటి లోపాలు లేకుండా చూస్తామని అన్నారు. మృతులకు సంతాపం తెలియచేస్తున్నామని, బాధితులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలియచేసారు.

సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు సంజీవని

- జెంఎంసి మాజీ కార్పొరేటర్ సతీష్ కుమార్

జవహర్‌నగర్ జూలై 2 (నినాదం న్యూస్): ముఖ్యమంత్రి సహాయనిది నిరుపేదలకు సంజీవని లాంటిదని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ మునిగాల సతీష్ కుమార్ తెలిపారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 12వ డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీలో గత కొన్ని నెలల క్రితం యాక్సిడెంట్ అయి కాలు ఫ్రాక్చర్ అవడంతో ఇటీవల చికిత్స పొంది కోలుకున్న వేల్పుల టైటాస్ జాన్, వేల్పుల స్వాతి, బి. అన్నపూర్ణమ్మలు వర్కో సర్జరీ చేయించుకొని చికిత్స పొంది ఇటీవలే కోలుకున్నారు. వారి ఆర్థిక పరిస్థితి బాగోలేదని మాజీ డివిజన్ కార్పొరేటర్ మునిగాల సతీష్ కుమార్ దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించిన సతీష్ కుమార్ స్థానిక శాసనసభ్యులు మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా బాధితులకు చెక్కులు మంజూరు చేయించారు. మల్లారెడ్డి చొరవ తో మునిగాల సతీష్ కుమార్ ఆధ్వర్యంలో బాధితులు వేల్పుల స్వాతికి రూ.33000 వేలు, వేల్పుల టైటాస్ జాన్ కు, రూ.30000 వేలు బి. అన్నపూర్ణమ్మకు రూ. 19500 వేల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మునిగాల సతీష్ కుమార్ మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలోని ప్రజల సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే వారికి ఎల్లవేళలా సహాయం చేయడానికి ముందు ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి దాతల సహకారం ఎంతో అవసరం

- అభయాంజనేయ దేవాలయ కమిటీ అధ్యక్షుడు రమేష్



జవహర్‌నగర్, జులై 2 (నినాదం న్యూస్): ఆలయాల అభివృద్ధి కోసం ఆలయాల పునర్నిర్మాణం కోసం దాతల సహకారం ఎంతో అవసరమని అభయాంజనేయ స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షులు సార్ల రమేష్ తెలిపారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మోహన్ రావు కాలనీలో అభయాంజనేయ స్వామి దేవాలయానికి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అంబేద్కర్ నగర్ వాసి కాగిత రాజు యాదవ్ అభయాంజనేయ గుడి అభివృద్ధి పనుల కోసం విరాళంగా రూ.40000 రూపాయలనువిరాళమిచ్చారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గార్ల రమేష్ మాట్లాడుతూ ఆలయాలే సమాజానికి పట్టుకొమ్మలని ఆలయాల వల్ల ఐక్యత, సౌభ్రాతత్వం, సమానత్వం సిద్ధిస్తుందని తెలిపారు. విరాళాలు ఇచ్చే భక్తులకు ఆ అభయాంజనేయ స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జనగామ స్వామి గౌడ్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ చారి, గౌరవ అధ్యక్షులు రాజు యాదవ్, ఎల్లయ్య, బ్రహ్మం, పోలయ్య, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు విడుదల చేయండి

- ఎంపీడీఓతో పంచాయతీ సిబ్బంది



కొడంగల్, జులై 02 (నినాదం న్యూస్): పెండింగులో ఉన్న మూడు నెలల వేతనాలు విడుదల చేయాలని బొంరాస్ పేట్ మండల ఎంపిడిఓ వెంకన్ గౌడ్ తో మండల పరిధిలోని పంచాయతీ కార్మికులు విన్నవించారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్మికులుగా గ్రామ పరిశుభ్రత లో భాగస్వాములై విధులు నిర్వహిస్తున్న తమకు మూడు నెలలు గా వేతనాలు అందడం లేదని వాపోయారు. వేతనాలు రాకపోవడంతో ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నట్లు లేఖలో పేర్కొన్నారు. ప్రతి పంచాయతీ కార్మికుడికి గుర్తింపు కార్డు ఇవ్వాలని, గ్రీన్ ఛాలెంజ్ ద్వారా వేతనాలు తమ వ్యక్తిగత బ్యాంకు ఖాతాలో నెలల జమచేయాలని, జిఓ నం.51ను రద్దుచేయాలని, కారోబార్ లను అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శిగా గుర్తించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్మికులు సుధాకర్, నర్సింలు, శంకర్, రుక్యానాయక్, రాజు, బాబయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

గుమ్లాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని

సందర్శించిన జిల్లా కలెక్టర్

కరీంనగర్, జులై 2(నినాదం న్యూస్): చొప్పదండి మండలం గుమ్లాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బుధవారం సందర్శించారు. ఓపి రికార్డును తనిఖీ చేశారు. ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్లు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందితో మాట్లాడుతూ, ఆరో గ్య కేంద్రానికి వచ్చే రోగుల ఆధార్, ఫోన్ నెంబర్ సేకరించి నూరు శాతం ఆయుష్మాన్ భారత్ లో రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలని అన్నారు. బిపి, షుగర్ వ్యాధి గ్రస్తులకు అవసరమైన మాత్రలు నిరంతరం అందుబాటులో ఉంచాలని అన్నారు. మహిళలకు మల్టీ విటమిన్ టాబ్లెట్లు, క్యాల్షియం ఐరన్ మాత్రలు ఇవ్వాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవాలకు ప్రాధా న్యత ఇవ్వాలని అన్నారు. ఆరోగ్య మహిళ ఉచిత వైద్య పరీక్షల బోర్డును కేంద్రంలో ప్రదర్శిం చాలని సూచించారు. శుక్రవారం సభలో సేకరిస్తున్న గ్రామస్తుల ఆరోగ్య వివరాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రదర్శించాలని అన్నారు. ఆస్పత్రి ఆవరణలో ఖాళీ స్థలం ఎక్కువగా ఉన్నందున వన మహోత్సవంలో విరివిగా మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి సాజిత, కోఆర్డినేటర్ సనా పాల్గొన్నారు.

నిర్దిష్టమైన లక్ష్యంతోనే ఉన్నత శిఖరాలు

- లయన్ కెప్టెన్ డా.బుర్ర మధుసూదన్ రెడ్డి

కరీంనగర్, జులై 2(నినాదం న్యూస్): ప్రతి విద్యార్థి పాఠశాల స్థాయిలోనే ఉన్నత లక్ష్యాలను పెట్టుకొని పట్టుదల, క్రమశిక్షణతో ఇష్టంగా కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు చేరవచ్చని లయన్ కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం రోజున స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో లీడ్ ఇండియా నేషనల్ క్లబ్, శాత వాహన లయన్స్ క్లబ్ సంయుక్తంగా నిర్వహిం చిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, విద్యతో దేశ సమస్యలకు పరిష్కారాలు కనుగొనవచ్చని, చదువును నమ్మితే పేదరికం పారిపోతుందని, సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. మన అలవాట్లు, దినచర్యలను నమ్మిన వారికి విజయం వరిస్తుందని అన్నారు. చదువుతో పాటు సంస్కారం, విద్యతో పాటు వినయం సమాం తరంగా ఎదగాలని సూచించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన బాలికలకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లీడ్ ఇండియా క్లబ్ కార్యదర్శి డా: ఎస్ మనోహరాచారి మాట్లాడుతూ, క్రమశిక్షణ, అంకితభావం, ధైర్యం, నిబద్ధత, ఆత్మ విశ్వాసం లాంటి లక్షణాలు ఎదగడానికి నిచ్చెన మెట్ల వలె పని చేస్తాయని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణ గోపాల్ మాట్లాడుతూ, నేటి స్మార్ట్‌ఫోన్ యుగంలో అనేక ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయని, బాలికలు వాటి పట్ల అతి జాగ్రత్తగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. లయన్ పచ్చునూరి సురేందర్ వందన సమర్పన చేయగా పాఠశాల బోధన సిబ్బందితో పాటు, ఉన్నత పాఠశాల బాలికలు పాల్గొన్నారు.

మున్నూరు కాపు వర్కింగ్ ప్రెసిడెంట్

చల్ల హరిశంకర్‌కు ఘన సన్మానం

జమ్మికుంట, జూలై 2 (నినాదం న్యూస్): మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసి డెంట్ గా రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నిక అయిన చల్ల హరిశంకర్ ను ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వేల్పుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కరీంనగర్ లో బుధవారం మున్నూరు కాపు జర్నలిస్టుల పోరం రాష్ట్ర కార్యదర్శి ఏ బూసి శ్రీనివాస్ శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చల్ల హరిశంకర్ మాట్లాడారు. మున్నూరు కాపులు ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలన్నారు. మున్నూరు కాపుల సంక్షేమం కోసం పాటుపడతానని అన్నారు. రాష్ట్రంలో సంఖ్యాపరంగా మున్నూరు కాపులే ఎక్కువగా ఉన్నారని ఆయన తెలిపారు. రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా విద్యా ఉద్యోగ పరంగా ఇంకా మున్నూరు కాపులు ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని రాజకీయ పార్టీలు మున్నూరు కాపులను గుర్తించి సముచిత స్థానము కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు జర్నలిస్టుల ఫోరం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వేల్పుల శ్రీనివాస్, వెంకటరమణ, సత్తినేని శ్రీనివాస్, మున్నూరు కాపు జర్నలిస్ట్ గౌరవ అధ్యక్షులుబోనాల తిరుమల పటేల్, టి యు డబ్ల్యు జె అధ్యక్షులు శ్రీనివాస్ పటేల్, బోనాల వెంకటేష్ పటేల్ , రఘు పటేల్,సుగుణాకర్ పటేల్, మడిపల్లి శ్రీనివాస్ పటేల్ ,మంద శ్రీనివాస్ పటేల్,హరికృష్ణ పటేల్, చల్ల కృష్ణ పటేల్, సుమ పటేల్,మధు పటేల్ తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సహజమే

- ఇంజనీర్ శంకర్‌ను ఘనంగా సన్మానించిన టీఎన్జీవోల జిల్లాసంఘం
- ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి

కరీంనగర్, జులై 2(నినాదం న్యూస్): ఇంజనీర్ ఇన్ చీఫ్ పరిపాలన విభాగం ఎల్ఎండిలోని నీటిపారుదల శాఖలో పనిచేసి పదవి విరమణ పొందిన శంకర్ పదవి విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమం ఇంజనీర్ ఇన్ చీఫ్ మధుసూదన్ రావు అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి సంఘం లక్ష్మణరావు ఆధ్వర్యంలో వారి పదవి విరమణ సన్మాన మహోత్సవంలో పాల్గొని బొకే శాలువాలతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ అనేది సహజమే అని ఉద్యోగిగా వారు చేసిన సేవలు చిరస్మరణీయంగా గుర్తుంటాయని శంకర్ ఉద్యోగిగా పదవి విరమణ పొందిన ఉద్యోగుల హృదయాల నుంచి విరమణ పొందలేదని విధి నిర్వహణలో అంకితభావంతో పని చేసి వృత్తినే దైవంగా భావించి ఎలాంటి సస్పెన్షన్ అవినీతి ఆరోపణలు లేకుండా పదవి విరమణ పొందడం ఆయన వృత్తికి వారు తీసుకొచ్చిన గౌరవం అని అన్నారు ఈ కార్యక్రమంలో రాగి శ్రీనివాస్, రామచంద్రారెడ్డి, వెంకటేశ్వరరావు, మామిడి రమేష్, ప్రభాకర్, గంగార రమేష్, రవీందర్ రెడ్డి, సందీప్ రావు, అస్గర్, కయ్యం శ్రీనివాస్, హరికృష్ణ, యోగేందర్ తదితరులు పాల్గొన్నారు.

సీఐ, ఎస్ఐను సన్మానించిన

బీసీ ఆజాది జిల్లా నాయకులు శ్రీనివాస్

జమ్మికుంట జూలై 2 (నినాదం న్యూస్) : ఇటీవల హుజురాబాద్ పోలీస్ స్టేషన్ కు బదిలీపై వచ్చిన సిఐ టి కరుణాకర్ ఎస్సై రాధాకృష్ణ లను సన్మానించిన బీసీ ఆజాది జిల్లా అధ్యక్షుడు చిలుక మారి శ్రీనివాస్. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, శాంతిభద్రతల విషయంలో మా బీసీ ఆజాద్ నుండి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు సత్వర న్యాయం అందించాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి ఆజాద్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు చిలకమర్రి శ్రీనివాస్ అధ్యక్షుడు కంచాల తిరుపతి గౌడ్ మరియు బీసీ కులగన మండల కన్వీనర్ మార్త రవీందర్ మంద బిక్షపతి పోతురాజు సంపత్ చనమల్ల ప్రసాద్ బాబు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తగ్గేదేలే.. అందరూ వెనక్కి జరగాల్సిందే

- మున్సిపల్ కమిషనర్
- ఆర్ఓబీ కింద కబ్జా చేసిన దుకాణాల తొలగింపు
- పట్టణ ప్రజల సౌకర్యం కోసమే కఠిన నిర్ణయం
- నిరుపేదలకు అండగా ఉంటాం : కమిషనర్ ఆయాజ్

జమ్మికుంట, జూలై 2 (నినాదం న్యూస్) : జమ్మికుంట పట్టణంలోని రైల్వే ఓవర్ బ్రిడ్జి కింద కబ్జాలు చేసి వేసుకున్న డబ్బాలను మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ పట్టణ ప్లానింగ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ సిబ్బంది తొలగించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ అయాజ్ మాట్లాడుతూ, జమ్మికుంట ఆర్ఓబి క్రింద పేదలు చిరు వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని కానీ కొంత మంది మాత్రం అక్రమంగా స్థలాన్ని కబ్జా చేసి డబ్బాలను నిర్మించి యదేచ్చగా కిరాయిలకు ఇస్తున్నట్లు మున్సిపల్ అధికా రులకు అందిన ఫిర్యాదు మేరకు మున్సిపల్ సిబ్బందితో మొత్తం సర్వే చేసి అర్హులైన వారిని అక్కడ ఉంచి అక్రమంగా కబ్జాలు చేసి డబ్బులు వేసిన వారిని నిర్దాక్షిణ్యంగా తొలగించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. నిరుపేద కుటుంబాలకు చెందిన వారు తమ జీవనోపాధి కోసం చిన్నచిన్న డబ్బాలు వేసుకొని వ్యాపారాలు చేసుకుంటే మాకు ఏమి ఇబ్బంది లేదని కానీ పెద్ద ఎత్తున స్థలాన్ని కబ్జా చేసి వాహనదారులకు ఇబ్బంది కలిగే విధంగా రోడ్ల పైన బోర్డులు ఏర్పాటు చేసుకొని వాహనాలు పార్కింగ్ చేయడానికి స్థలం లేకుండా చేయడం తో పట్టణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారి ఇబ్బందులను తొలగించడానికి అక్రమంగా వేసిన డబ్బాలను తొలగించడం జరిగిందని కమిషనర్ అన్నారు. ఇందులో వ్యక్తిగత కక్షలు గాని ఎవరిని ఇబ్బంది పెట్టే ఆలోచన గాని మాకు లేదని పట్టణ ప్రజల సౌకర్యం కోసం కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవడం తప్పటం లేదని ఆయన అన్నారు. నిజాయితీగా వ్యాపారం చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్న వారిని ఇబ్బందులకు గురి చేయడం లేదని వారిని కొంచెం వెనక్కి జరిగి వ్యాపారం నిర్వహించుకోవాలని సూచించినట్లు తెలిపారు. అంతేకాకుండా ఆర్ఓబి కింద ఉన్న బిల్డింగ్ యజమానులకు కూడా ఆయన పలు సూచనలు చేసి కచ్చితంగా వెలికి జరగాలని లేకపోతే నిర్దాక్షిణ్యంగా తొలగిస్తామని హెచ్చరించారు. బుధవారం ఉదయం నుండి సాయంత్రం వరకు మున్సిపల్ సిబ్బంది దుకాణాల తొలగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎవరు ఎలాంటి పైరవీలు చేసిన వినేది లేదని మాకు అందరూ సమానమే అని కమిషనర్ తేల్చి చెప్పారు. పట్టణ అభివృద్ధి విషయంలో ఎవరు అడ్డుపడ్డ సహించే ప్రసక్తే లేదని ఇందులో ఎవరి ఒత్తిడి కానీ ప్రమేయం కానీ లేదని ప్రజల సంక్షేమం కోసమే ఈ కఠిన నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఆయన మరోసారి తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీధర్ సానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్ ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ శ్రీకాంత్ బోల్ల సదానందం తో పాటు ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

తాళం వేసి ఉన్న ఇంట్లో

పట్టపగలే దొంగతనం

- 26 వేల నగదు రెండు తులాల బంగారం అపహరణ
- సైదాబాద్‌లో ఘటన విచారణ చేస్తున్న పోలీసులు

జమ్మికుంట, జులై 2 (నినాదం న్యూస్): జమ్మికుంట మండలం సైదాబాద్ గ్రామంలో బుధవారం పట్టపగలే తాళం వేసి ఉన్న ఇంట్లో తెలియని వ్యక్తులు చొరబడి బంగారం నగదును ఎత్తుకెళ్లినట్లు ఇంటి యజమాని వేముల సత్యనారాయణ తెలిపారు. బాధితుడు తెలిపిన వివరాల మండలంలోని సైదాబాద్ గ్రామానికి చెందిన వేముల సత్యనారాయణ అనే వ్యక్తి ఇంట్లో పట్టపగలే దొంగలు చొరబడి రెండు తులాల బంగారం 26 వేల రూపాయల నగదు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. ఉదయం కుటుంబ సభ్యులు ఎవరు లేని సమయంలో దొంగలు తాళాలు పగలగొట్టి బీరువాలోని రెండు తులాల బంగారం 26వేల నగదు 12 వేల వెండి ఎత్తుకెళ్లినట్లు బాధితులు సత్యనారాయణ సుజాత తెలిపారు సంఘటన స్థలాన్ని జమ్మికుంట పోలీసులు పరిశీలిస్తున్నారు. అదేవిధంగా కరీంనగర్ క్లూస్ టీం సీఐ స్వర్ణ జ్యోతి సిబ్బంది వివరాలు సేకరిస్తున్నారు. కాగా జమ్మికుంట మండలంలో ఎన్ని దొంగతనాలు జరిగిన కూడా పోలీసులు పట్టించుకోకపోవడం గమనార్హం. గతంలో గండ్రపల్లి సైదాబాద్ జమ్మికుంటలో చోరీలు జరిగినప్పటికీ నేటి వరకు కూడా పోలీసులు దొంగలను పట్టుకునే విషయంలో పురోగతి లేకుండా పోయింది.

రెవెన్యూ శాఖలో సర్వేయర్ల పాత్ర కీలకం

- జమ్మికుంట తహసీల్దార్ నల్ల వెంకట్ రెడ్డి
- ఎమ్మార్వోను మర్యాదపూర్వకంగా కలిసిన ట్రైని సర్వేయర్లు

జమ్మికుంట, జూలై 2 (నినాదం న్యూస్) : రెవెన్యూ శాఖలో సర్వేయర్ల పాత్ర కీలకమని నిరంతరం వారి సేవలను ప్రజలకు అందించి వారి మన్ననలను పొందాలని విధి నిర్వహణలో పారదర్శకంగా పనిచేయాలని జమ్మికుంట తహసిల్దార్ నల్ల వెంకట్ రెడ్డి తెలిపారు. భూభారతి చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం లైసెన్సుడ్ సర్వేయర్లను నియమించిందని వారంతా జమ్మికుంట ఇల్లంతకుంట మండలాలలో సీనియర్ సర్వేయర్ మనోజ్ రావు ఆధ్వర్యంలో శిక్షణ పొందుతూ బుధవారం జమ్మికుంట తహసిల్దార్ నల్ల వెంకట్ రెడ్డిని మర్యాదపూర్వకంగా తాసిల్దార్ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ, రెవెన్యూ శాఖలో సర్వేయర్ల ది కీలక పాత్ర అని వారు వారి సేవలను నిష్పక్షపాతంగా నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలను అందించాలని వారికి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భూభారతి చట్టంపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించుకుని ఫీల్డ్ వర్క్ లో మెలుకువలు నేర్చుకొని మీ విధులు సక్రమంగా నిర్వర్తించుకోవాలని వారికి సూచించారు. ఎంతో అనుభవం కలిగిన సీనియర్ సర్వేయర్ మనోజ్ రావు ఆధ్వర్యంలో మీరు శిక్షణ పొందడం సంతోషకరమని భవిష్యత్తులో మీరు విధులు నిర్వహించే చోట రెవెన్యూ శాఖకు మచ్చ రాకుండా విధులు నిర్వహించి ప్రభుత్వానికి ప్రజలకు సేవ అందించాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం సర్వేయర్ మనోజ్ రావు మాట్లాడుతూ, శిక్షణలో 40 మంది పాల్గొన్నారు 20 మంది చొప్పున రెండు టీము లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు. భూభారతి చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం లైసెన్సుడ్ సర్వేయర్లను నియమించిందని వారికి భూ సమస్యలపై అవగాహన కల్పించడంతోపాటు క్షేత్ర పరిశీలన కూడా నేర్పించడం జరిగిందని ఆయన క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యల గురించి వారికి వివరంగా తెలుపుతూ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 40 మంది లైసెన్సుడ్ ట్రైనింగ్ సర్వేయర్లు సీనియర్ సర్వేయర్ మనోజ్ రావు తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘం మండల

నూతన కార్యవర్గం ఎన్నిక

వెల్గటూర్, జూలై2(నినాదం న్యూస్): వెల్గటూర్ మండల కేంద్రంలో ముదిరాజు కులస్థుల మండల శాఖ నూతన కార్యవర్గంను బుధవారం మండల కేంద్రంలో సంఘం సభ్యులు ఎన్నుకున్నారు. వెల్గటూర్ మండల శాఖ ముదిరాజ్ ల సంఘం అధ్యక్షునిగా జగదేవ్ పేట గ్రామానికి చెందిన రేగుల శంకరయ్య ను సంగ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులు గా కోలకాని శంకరయ్య,ప్రధాన కార్యదర్శి గా అన్నవేని తిరుపతి, కోశాధికారి గా మిర్యాల మల్లేశం లు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గంను సంగ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు..నూతన అధ్యక్షుడు,ఇతర సభ్యులు సంఘం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పలు గ్రామాల సంగ అధ్యక్షులు,సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడి కుటుంబానికి ఎంపీ పరామర్శ

వెల్గటూర్, జూలై2 (నినాదం న్యూస్): మండల కాంగ్రెస్ యువ నాయకుడు, హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ మేరుగు నరేష్ తల్లి, మాజీ వార్డు సభ్యులు మేరుగు రామక్క ఇటీవలే మృతి చెందగా వారి కుటుంబాన్ని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా మేరుగు నరేష్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలెందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక – జితేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, నాయకులు గండ్ర శ్రీకాంత్ రావ్,బందెల ఉదయ్,సందీప్ రెడ్డి, వెంకటేష్, డైరెక్టర్లు జూపాక ప్రవీణ్, బీసకోని హరీష్, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన యూత్ కాంగ్రెస్ నేత

జమ్మికుంట, జూలై 2 (నినాదం న్యూస్): జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ గ్రామానికి చెందిన రాచపల్లి (ఎడ్ల) సమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బుధవారం రోజున యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు బిజిగిరి షరీఫ్ గ్రామంలోని మృతుడు సమ్మయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి మృతుని కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం అందజేసి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆయన కుమారులు రాచపల్లి, అంబేద్కర్ రాచపల్లి జగ్జీవన్ లను మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. సమ్మయ్య మృతి వారి కుటుంబానికి తీరని లోటని ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతుని ఆశీర్వాదం ఎల్లవేళలా వారి కుటుం బానికి ఉండాలని కోరారు. ఆయన వెంట జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాచపల్లి రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సింగిరెడ్డి రంజిత్ రెడ్డి, రాచపల్లి రాజు ఉన్నారు.

వైద్య వృత్తిని దైవంగా భావించి సేవలు అందిద్దాం

- నిస్వార్థ సేవతో రోగులను కాపాడుదాం : ఐఎంఏ డాక్టర్లు
- ఐఎంఏ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

జమ్మికుంట, జూలై 2 (నినాదం న్యూస్): జాతీయ డాక్టర్ల దినోత్సవం సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని బిఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హుజురాబాద్ జమ్మికుంట బ్రాంచ్ అధ్యక్షుడు డాక్టర్ అంకం సుధాకర్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రతిరోజు తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి రోగులకు వైద్య సేవలు అందిస్తూ నిరంతరం బిజీగా ఉండే డాక్టర్లు డాక్టర్స్ డే సంబురాలను కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఐఎంఏ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ అంకం సుధాకర్ డాక్టర్ ఊడుగుల సురేష్ మాట్లాడుతూ, వైద్య వృత్తిని దైవంగా భావిస్తూ మన దగ్గరకు వచ్చే రోగులను ప్రేమతో వారికి సేవలను అందించి వారి ప్రాణాలను కాపాడాలని అన్నారు. కనిపించని దేవుడిని చేతులెత్తి మొక్కే ప్రజలు డాక్టర్లను మాత్రమే దైవాలుగా భావించి చేతులెత్తి నమస్కరిస్తున్నారని వారి సంస్కారానికి మనం సరైన వైద్యం అందించి వారి నమ్మకాన్ని నిజం చేయాలని అన్నారు. సమస్యలు వచ్చినప్పుడు అందరం కలిసికట్టుగా ఉండి ఐకమత్యంతో సమస్యను పరిష్కరించుకోవాలని అన్నారు. ఎంతోమంది డాక్టర్లు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి వైద్యరంగంలో చరిత్ర సృష్టించారని మనకు ఉన్న వనరులను వినియోగించుకొని మన వద్దకు వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యాన్ని అందించి వారి నమ్మకాన్నినిలబెట్టాలని అన్నారు. అనంతరం డాక్టర్ కందికొండ రాజేష్ ప్రముఖ న్యూరాలజిస్ట్ నరాల బలహీనత పక్షవాతంపై డాక్టర్లకు సెమినార్ నిర్వహించారు. వైద్య వృత్తిలో విశిష్ట సేవలందిస్తున్న డాక్టర్లను ఘనంగా సత్కరించి సన్మానించారు. సీనియర్ వైద్యుల సలహాలతో రాబోయే రోజుల్లో మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని ఈ సందర్భంగా వారు నిర్ణయించుకున్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యులతో కలిసి డాక్టర్లందరూ కూడా డాక్టర్స్ డే సెలబ్రేషన్స్ అట్టహాసంగా నిర్వహించుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైద్యులు డాక్టర్ ముక్క రాజేశ్వరయ్య డాక్టర్ జి లక్ష్మీనారాయణ డాక్టర్ జగదీశ్వర్ డాక్టర్ ఎన్ సుధాకర్ రావు తోపాటు మహిళా డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పరిశీలించిన కలెక్టర్

కరీంనగర్, జులై 2(నినాదం న్యూస్) : చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. లబ్ధిదారు సామల విజయ నిర్మించుకుంటున్న ఇంటిని పరిశీలించి ఆమెతో మాట్లాడారు. ఇంటి నిర్మాణంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. నిర్మాణం వేగవంతం చేయాలని, దశలవారీగా ప్రభుత్వం తరపున సొమ్ము జమ చేస్తామని తెలిపారు. లబ్ధిదారు సామల విజయ స్వయం సహాయక సంఘం సభ్యురాలు అయి ఉండి 5వ తరగతి వరకు చదువుకున్నందున ఓపెన్ స్కూల్లో పదవ తరగతికి అడ్మిషన్ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామంలో మంజూరైన ఇండ్లకు సంబంధించి 100% బేస్మెంట్ లెవల్ కు చేరాలని హౌసింగ్ అధికారులను, ఎంపీడీవోను ఆదేశించారు. ఎంపీడీవో వేణుగోపాల్, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్, హౌసింగ్ ఏఈ సుప్రియ పాల్గొన్నారు.

తిరుమలలో అలరించిన చిన్నారుల నృత్యాలు

జమ్మికుంట, జూలై 2 (నినాదం న్యూస్) : తిరుమల తిరుపతి దేవస్థానం తిరుమల కొండపై శ్రీవారి ఆస్థాన మండపంలో బుధవారం రోజున జరిగిన సాంస్కృతి కార్యక్రమంలో జమ్మికుంటకు చెందిన జోష్విక నాట్య కళా క్షేత్రం తరపున గురువు శ్రీమతి బాదెల స్వప్న లత ఆధ్వర్యంలో 26 మంది కూచిపూడి నాట్య కళాకారులు నాట్య ప్రదర్శన చేసి తిరుమల భక్తులను అలరించారు. తిరుమల శ్రీవారి సేవలో ఈ ప్రదర్శన చేసినందుకు గాను చిన్నారుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ అవకాశం ఇచ్చిన టిటిడి అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా గురువు స్వప్న లత మాట్లాడుతూ అంతరించిపోతున్న పురాతన కళలకు జీవం పోస్తున్న చిన్నారుల కృషి అభినందనీయమని వారిని ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను ఈ సందర్భంగా ఆమె ప్రశంసించారు. చిన్నారుల అభిరుచిని అర్థం చేసుకొని వారికి పురాతన కలలపై ఆసక్తి పెంచే విధంగా వారిని ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

మీ జ్ఞాపకశక్తిని పెంచే
సూపర్ ఫుడ్స్..
వృద్ధాప్యంలో కూడా..

మన శరీరంలోని అతి ముఖ్యమైన అవయవాలలో మెదడు ఒకటి. ఆరోగ్యంగా, చురుగ్గా ఉండటానికి దీనికి చాలా శక్తి అవసరం. మెడికల్ న్యూస్ టుడే ప్రకారం.. మెదడు శరీరంలోని కేలరీలలో దాదాపు 20 శాతం ఉపయోగిస్తుంది.అందుకే రోజంతా ఏకాగ్రతను కాపాడుకోవడానికి దానికి పుష్కలంగా శక్తిని పెంచే ఆహారాలు అవసరం

ఈ శక్తి మెదడుకు అనేక పోషకాలతో కూడిన ఆహారాన్ని అందిస్తుంది. వాటిలో ఒకటి ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు. ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు మెదడు కణాల నిర్మాణం, ఇతర సమస్యల పరిష్కారం కోసం సహాయపడతాయి. దీనితో పాటు మీ మెదడుకు సెల్యులార్ ఒత్తిడి, వాపును తగ్గించే అనేక యాంటీఆక్సిడెంట్లు కూడా అవసరం. ఇది వయస్సు సంబంధిత వ్యాధులు, అల్జీమర్స్ వంటి న్యూరోడిజెనరేటివ్ రుగ్మతల ప్రమా దాన్ని తగ్గించడంలో సహాయపడు తుంది. ఈ పరిస్థితులను నివారించడానికి మెదడును ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడే కొన్ని ఆహారాలను మీరు తీసుకోవాలి.

కొవ్వు చేప

కొవ్వు చేపలు ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలకు మంచి మూలం. ఒమేగా-3లు మెదడు కణాలతో సహా శరీరంలోని ప్రతి కణం చుట్టూ పొరలను ఏర్పరచడంలో సహాయపడతాయి. ఈ పొరలు కణాలకు రక్షణ పొరగా పనిచేస్తాయి. 2017 అధ్యయనంలో ఒమేగా-3 ఎక్కువగా తీసుకునేవారిలో మెదడుకు వేగవంతమైన రక్త ప్రవాహం కనిపిస్తుందని తేలింది. ఇది మాత్రమే కాదు, పరిశోధకులు ఒమేగా-3 స్థాయిలు, ఆలోచనా సామర్థ్యాల మధ్య సంబంధాన్ని కూడా కనుగొన్నారు. అంటే ఒమేగా-3 అధికంగా ఉండే ఆహారాలు మీ మెదడు ఆలోచనా సామర్థ్యాన్ని మెరుగుపరుస్తాయి.

గింజలు, విత్తనాలు:

వాల్‌నట్స్, బాదం వంటి గింజలు, అవిసె గింజలు, గుమ్మడికాయ, పొద్దుతిరుగుడు విత్తనాలు వంటి గింజలు మెదడుకు శక్తివంతమైన ఆహారాలు ఎందుకంటే ఈ ఆహారాలలో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. 2014 అధ్యయనంలో గింజలను ఎక్కువగా తీసుకోవడం వృద్ధాప్యంలో మెరుగైన మెదడు పనితీరుతో ముడిపడి ఉందని కనుగొన్నారు. గింజలు, గింజలు కూడా యాంటీఆక్సిడెంట్ విటమిన్ E గొప్ప వనరులు, ఇది ఫ్రీ రాడికల్స్, ఆక్సీకరణ ఒత్తిడి వల్ల కలిగే నష్టం నుండి కణాలను రక్షిస్తుంది.

కూరగాయలు

ముఖ్యంగా బ్రోకలీ, బ్రస్సెల్స్ మొలకలు, బోక్ చోయ్, క్యాబేజీ, కాలీఫ్లవర్, టర్నిప్స్, కాలే వంటి క్రూసిఫెరస్ కూరగాయలు ఆహార ఫైబర్ గొప్ప వనరులు. వాటిలో కేలరీలు తక్కువగా ఉంటాయి. కానీ యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. బ్రోకలీలో గ్లూకోసినోలేట్స్ అనే సమ్మేళనాలు పుష్కలంగా ఉన్నందున మెదడుకు చాలా మంచిదని భావిస్తారు.

శరీరం వాటిని విచ్ఛిన్నం చేసినప్పుడు అవి ఐసోథియోసైనేట్‌లను ఉత్పత్తి చేస్తాయి. ఐసోథియోసైనేట్‌లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడం ద్వారా న్యూరోడీజెనరేటివ్ వ్యాధుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయి.

అందుకే ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా ఆకుపచ్చ కూరగాయలను తినాలని సూచిస్తుంటారు వైద్యులు.

ఒమేగా 3 ఉండే చేపలు

సాల్మన్
మాకేరెల్
ట్యూనా
హెర్రింగ్
సార్డినెస్

ఈ మొక్కలు మీ ఇంట్లో ఉంటే..
చక్కటి ఆరోగ్యం..మెరిసే అందం మీ వెంటే..!

ప్రకృతిలో లభించే అనేక రకాల మొక్కలు, చెట్లు ఆయుర్వేద ఔషధాలుగా పనిచేస్తాయి. శతాబ్దాల కాలం నుంచి మన ఆయుర్వేదంలో ఎన్నో రకాల మొక్కలను పలు రకాల చికిత్సలకు మెడిసిన్‌గా వాడుతున్నారు.ఇవన్నీ మన శరీర ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడతాయి. అటువంటి వాటిలో కొన్నింటిని మనం ఇంట్లో కూడా పెంచుకోవచ్చు. అలాంటి ఆయుర్వేద ఔషధ మొక్కలు వాటితో కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో కొన్నింటి గురించి ఇక్కడ తెలుసుకుందాం..

పుదీనా:

పుదీనా ఆకులు.. వీటి వాసన చూస్తేనే మూడ్ అంతా రిఫ్రెష్ అయిన ఫీలింగ్ కలుగుతుంది. వంటల్లోనూ మంచి రుచి, వాసన అందించడానికి పుదీనాను వాడుతుంటారు. పుదీనా వంటల టేస్ట్ పెంచడానికే కాదు.. మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. రోజూ కొన్ని పుదీనా ఆకులు మన ఆహారంలో భాగంగా తీసుకుంటే..అనేక ఆరోగ్య ప్రయోజనాలు సొంతం చేసుకోవచ్చని నిపుణులు అంటున్నారు. ముఖ్యంగా టీ, సాస్, స్వీట్లు మొదలైన వాటికి రుచి, సువాసన కోసం దీన్ని కలుపుతారు. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, ఉబ్బరం తగ్గిస్తుంది.

కరివేపాకు:

పప్పు, సాంబారు వంటి అన్ని వంటకాల్లో కరివేపాకు వాడతారు. కరివేపాకు ఆకులలో క్యాల్షియం, మెగ్నీషియం, ఐరన్, ఫాస్ఫరస్, జింక్, పీచు పోషకాలతోపాటు విటమిన్-సి, విటమిన్-బి, విటమిన్-ఇలు అధికం. రోజూ దీన్ని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల బోలెడన్ని ప్రయోజనాలు పొందుతారు. మధుమేహులకు ఇది సరైన ఆహారం. నాడీ సంబంధిత వ్యాధుల్నీ, క్యాన్సర్లనీ అడ్డుకుం టుందట. ఇందులో ఐరన్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి.

లెమన్ గ్రాస్:

సువాసనతో కూడిన మొక్క లెమన్ గ్రాస్. దీన్ని టీ, సూప్, థాయ్ వంటకాల్లో వాడతారు. ఈ మొక్క ఔషధ గుణాలతో నిండి ఉంది. యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఫంగల్. ఇన్ఫెక్షన్, బ్యాక్టీరియా నుండి శరీరాన్ని రక్షిస్తుంది. లెమన్ గ్రాస్‌లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా లభిస్తాయి. రక్తంలో బ్యాడ్ కొలెస్ట్రాల్ లెవల్స్ ను కూడా తగ్గిస్తుంది. ఈ లెమన్ గ్రాస్‌లో అనేక పోషకాలు లభిస్తాయి. ఇవి శరీరంలోని ఇమ్యూనిటీ వ్యవస్థను పటిష్ఠ పరుస్తుంది. వ్యాధులు, రోగాలతో పోరాడే శక్తిని ఇస్తాయి.

గిలోయ్:

రోగనిరోధక శక్తిని పెంచే గుణాలకు ప్రసిద్ధి చెందినది గిలోయ్. ఇది శరీర ఉష్ణోగ్రతను తగ్గించి, రోగనిరోధక శక్తిని పెంచుతుంది. తిప్పతీగలో యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. వీటిని మెడిసిన్స్ తయారీలో కూడా ఉపయోగిస్తారు. తిప్పతీగ ఆకులను రోజుకు రెండు తినడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తిని బాగా పెంచి ఎక్కువ వ్యాధుల బారిన పడకుండా కాపాడుతుంది. డయాబెటిక్ సమస్యలు ఉన్నవారు తిప్పతీగ చూర్ణం ప్రతి రోజు ఉదయం, సాయంత్రం తీసుకుంటే షుగర్ లెవెల్స్‌ను కంట్రోల్‌లో ఉంచుకోవచ్చు.

తులసి:

హిందూ మతంలో తులసికి ప్రత్యేక ప్రముఖ్యత ఉంటుంది. వారిలో దాదాపు ప్రతి ఒక్కరి ఇంటి ముంగిట తులసి చెట్టు కనిపిస్తుంది. ఎందుకంటే తులసి చెట్టును లక్ష్మీదేవి స్వరూపంగా భావిస్తారు. అందుకే ప్రతిరోజూ తులసి చెట్టుకు నీరు పోసి ఉదయం, సాయంత్రం దీపాలు వెలిగిస్తారు. ఇలా చేయడం వల్ల లక్ష్మీదేవి అనుగ్రహం లభిస్తుందని చాలా మంది నమ్ముతారు. అయితే, తులసి మొక్క కేవలం మతపరమైన ప్రాముఖ్యతలకు మాత్రమే కాదు..పుష్కలమైన ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తుందని ఆయుర్వేదం చెబుతుంది. తులసికి అనేక ఔషధ గుణాలున్నాయి. ఇది మీ శరీర రోగనిరోధక శక్తిని పెంచుతుంది, దగ్గును తగ్గిస్తుంది, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.

రాత్రిపూట తాగాల్సిన
మ్యాజిక్ డ్రింక్..
మానసిక ఒత్తిడి, నిద్రలేమికి ఇక టాటా చెప్పండి..!

ప్రస్తుత వేగవంతమైన జీవనశైలిలో చాలా మంది తరచూ నిద్రలేమి, చిన్నచిన్న జబ్బుల వంటి సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ తరహా ఆరోగ్య సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ఇంట్లో సులభంగా దొరికే పదార్థాలు వాడటం మంచిది. రాత్రి పడుకునే ముందు దాల్చిన చెక్క, పసుపు కలిపిన పాలు తాగడం ఆరోగ్యాన్ని మెరుగుపరిచే మంచి అలవాటు.

రోగనిరోధక శక్తి

పసుపులో ఉండే కర్కుమిన్ అనే పదార్థం శరీరాన్ని వ్యాధుల నుంచి రక్షించే శక్తిని పెంచుతుంది. దాల్చినచెక్కలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ లక్షణాలు ఉంటాయి. ఇది శరీరాన్ని వైరల్ ఇన్ఫెక్షన్లు, జలుబు, దగ్గు వంటి సమస్యల నుండి కాపాడుతుంది. వీటిని పాలలో కలిపి తాగితే చలికాలపు వ్యాధుల నుంచి రక్షణ కలుగుతుంది.

మానసిక ఒత్తిడి

రాత్రి నిద్ర రాక ఇబ్బంది పడేవారు ఈ పాలను తాగితే శరీరం రిలాక్స్ అవుతుంది. ఇందులోని సహజ గుణాలు మనసును ప్రశాంతంగా ఉంచి.. మానసిక ఒత్తిడిని తగ్గించి నిద్రను మెరుగుపరుస్తాయి. ఇది రసాయన నిద్ర మందులకు మంచి ప్రత్యామ్నాయం.

శరీర నొప్పులు

పసుపు పాలు శరీరంలోని వాపులను, ముఖ్యంగా మోకాళ్ళ

నొప్పులు, కండరాల నొప్పులను తగ్గించడంలో ఉపశమనం ఇస్తాయి. దాల్చినచెక్క రక్తప్రసరణను మెరుగుపరిచి ఇతర నొప్పుల నుండి ఉపశమనం కలిగించగలదు. ఇది వృద్ధులు వాడితే ఎంతో ఉపయోగకరం.

జీర్ణవ్యవస్థ

ఈ పాలను తాగడం వల్ల అజీర్ణం, గ్యాస్, ఎసిడిటీ వంటి సమస్యలు తగ్గిపోతాయి. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మేటబాలిజంను వేగవంతం చేసి బరువు తగ్గే ప్రక్రియకు సహాయపడుతుంది.

తయారు చేయడం ఎలా..?

ఒక గ్లాసు పాలు తీసుకుని బాగా వేడి చేయండి. అందులో అర టీస్పూన్ పసుపు పొడి, ఒక చిటికెడు దాల్చినచెక్క పొడి వేసి బాగా కలపండి. కావాలనుకుంటే రుచి కోసం ఒక స్పూన్ తేనె కలుపుకోవచ్చు. బాగా కలిపి కాస్త వేడిగా ఉండగానే తాగండి.

తాగే ముందు జాగ్రత్త

ఇది సాధారణ ఆరోగ్య పరిరక్షణకు ఉపయోగపడుతుంది. అయితే ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నా డాక్టర్ సలహా తీసుకోవడం మంచిది. కొన్ని సందర్భాల్లో దాల్చినచెక్క లేదా పసుపు పాలు శరీరానికి అనుకూలంగా ఉండకపోవచ్చు. ముఖ్యంగా గర్భిణీలు, రోగనిరోధక మందులు వాడేవారు ముందుగా వైద్యులను సంప్రదించాలి.



నష్టాల్లో ముగిసిన సూచీలు..
25,500 దిగువకు నిఫ్టీ

నినాదం మార్కెట్

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. అమెరికా విధించిన టారిఫ్ డెడ్‌లైన్ జులై 9 సమీపిస్తున్న వేళ మదుపర్లు అప్రమత్తత పాటించారు. దీంతో లాభాల స్వీకరణకు మొగ్గు చూపారు. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎల్‌అండ్‌టీ, రిలయన్స్, బజాజ్ ఫైనాన్స్ షేర్లలో అమ్మకాలు ఒత్తిడి సూచీలపై కనిపించింది. దీంతో సూచీలు ఆరంభ లాభాలను కోల్పోగా.. నిఫ్టీ 25,500 దిగువకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 83,790.72 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,697.29) లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 83,935.01 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. తర్వాత లాభాల స్వీకరణతో నష్టాల్లోకి



జారుకుంది. చివరికి 287 పాయింట్ల నష్టంతో 83,409.69 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 88.40 పాయింట్ల నష్టంతో 25,453.40 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.68గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో బజాజ్ ఫిన్‌సర్వ్, ఎల్‌అండ్‌టీ, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, బీఈఎల్ షేర్లు ప్రధానంగా నష్టపోయిన వాటి జాబితాలో ఉన్నాయి. టాటా స్టీల్, ఏషియన్ పెయింట్స్, అల్ట్రాటెక్ సిమెంట్, ట్రెంట్, మారుతీ సుజుకీ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 67.70 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3352 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

కొత్త ఐక్యూబ్ ఎలక్ట్రిక్ స్కూటర్ లాంచ్ చేసిన టీవీఎస్

ప్రముఖ ద్విచక్ర, త్రిచక్ర వాహన తయారీ సంస్థ టీవీఎస్ మోటార్ కంపెనీ రూ.1.03 లక్షల ధరకు (ఎక్స్-షోరూమ్, దిల్లీ) మెరుగైన ఫీచర్లతో కూడిన ఎలక్ట్రిక్ స్కూటర్ ఐక్యూబ్‌ను ప్రవేశపెట్టిందని కంపెనీ బుధవారం తెలిపింది. ఈ కొత్త వేరియంట్..హిల్ హోల్డ్ అసిస్ట్, 3.1 kWh బ్యాటరీ వంటి ఫీచర్లను కలిగి ఉంటుంది. ఇది ఒకే ఛార్జ్‌పై 123 కి.మీ మైలేజ్‌ను అందిస్తుంది. టీవీఎస్ మోటార్..6 లక్షలకు పైగా ఐక్యూబ్ యూనిట్ల అమ్మకాలను ఇప్పటికే నమోదు చేసింది. టీవీఎస్, ఈ కొత్త వేరియంట్ ఐక్యూబ్‌ను ప్రతిరోజు ప్రయాణించడానికి అనుకూలంగా రూపొందించింది. ఒకే ఛార్జ్‌పై IDCసర్టిఫైడ్ 123 కి.మీ. రేంజ్ అందిస్తుంది. డ్యూయల్ టోన్ కలర్స్, బ్యాక్‌రెస్ట్ వంటి డిజైన్ అప్‌గ్రేడ్‌లతో వాహనాన్ని ఆధునీకరించామని కంపెనీ తెలిపింది.

మిడిల్‌క్లాస్‌కు త్వరలో మరో ఊరట..
ఈ వస్తువులపై జీఎస్టీ తగ్గింపు?

ఆదాయపు పన్ను పరిమితిని రూ.12 లక్షలకు అమాంతం పెంచి మధ్యతరగతికి ఊరట కల్పించిన కేంద్రం మరో గుడ్‌న్యూస్ చెప్పేందుకు సిద్ధమవుతోంది. మధ్య తరగతి, తక్కువ ఆదాయం కలిగిన కుటుంబాలు ఎక్కువగా వినియోగించే వస్తువులపై జీఎస్టీ తగ్గించాలని చూస్తోంది. ప్రస్తుతం 12 శాతంగా ఉన్న జీఎస్టీ శ్లాబును పూర్తిగా తొలగించడం లేదా 12 శాతంలో ఉన్న చాలావరకు వస్తువులను 5 శాతం ట్యాక్స్ శ్లాబ్ పరిధిలోకి తీసుకురావడమో చేయాలని కేంద్రం చూస్తోంది. తద్వారా వారిపై భారం తగ్గించాలని భావిస్తోందని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులను ఉటంకిస్తూ ఆంగ్ల మీడియాలో కథనాలు వస్తున్నాయి.

పేద, మధ్యతరగతి ఎక్కువగా వినియోగించే టూత్‌పేస్టు, టూత్ పౌడర్, గొడుగులు, కుట్టుమిషన్లు, ప్రెజర్ కుక్కర్లు, వంటగదిలో వినియోగించే పాత్రలు, గీజర్లు, తక్కువ సామర్థ్యం కలిగిన వాషింగ్ మెషిన్లు, సైకిళ్లు, రూ.1000 పైబడిన రెడీమేడ్ దుస్తులు, ఫుట్‌వేర్, స్టేషనరీ వస్తువులు, వ్యాక్సిన్లు, సిరామిక్ టైల్స్, వ్యవసాయ ఉపకరణాలు వంటివి జీఎస్టీ తగ్గించాలని భావిస్తున్న వస్తువుల జాబితాలో ఉన్నాయి. ప్రతిపాదిత వస్తువులపై జీఎస్టీ తగ్గిస్తే అవి తక్కువ ధరకే పేద, మధ్యతరగతి వర్గాలకు లభిస్తాయి.

కేంద్రం తీసుకోబోయే ఈ నిర్ణయం వల్ల ఖజానాపై రూ.40వేల నుంచి రూ.50వేల కోట్ల వరకు భారం పడుతుందని అంచనా. అయితే, ఆయా ఉత్పత్తులపై జీఎస్టీ తగ్గించడం ద్వారా వినియోగం పెరిగి, ఆర్థిక వ్యవస్థకు ఊతం లభిస్తుంది. పన్ను పరిధి పెరగడంతో పాటు దీర్ఘకాలంలో జీఎస్టీ వసూళ్లు కూడా పెరుగుతాయని ప్రభుత్వం భావిస్తోంది. దిగువ, మధ్య తరగతికి ఊరట కల్పించే దిశగా జీఎస్టీ రేట్లు హేతుబద్ధీకరించాలని భావిస్తున్నట్లు ఇటీవల ఓ ఇంటర్వ్యూలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొనడం గమనార్హం. ఈ నిర్ణయాలు తీసుకోవాలంటే జీఎస్టీ కౌన్సిల్‌లో ఏకాభిప్రాయం సాధించాల్సి ఉంటుంది. ఈ నెలాఖరులో జీఎస్టీ మండలి సమావేశం జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది.

రద్దీ ఉంటే రేట్లు పెంచుకోవచ్చు..
క్యాబ్ సంస్థలకు కేంద్రం పచ్చజెండా

యాప్ ఆధారంగా క్యాబ్ సర్వీసులు అందిస్తున్న ఉబర్ , ఓలా వంటి సంస్థలకు కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పింది. రద్దీ ఉంటే రేట్లు పెంచుకునేలా వెసులుబాటు కల్పించింది. ఈమేరకు మోటార్ వెహికిల్ అగ్రిగేటర్ గైడ్‌లైన్స్‌ను కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ జారీ చేసింది.కొత్త నిబంధనల ప్రకారం నామమాత్రంగా రద్దీ ఉన్న సమయాల్లో బేస్ ఛార్జీల్లో సగం సర్‌ఛార్జీ కింద పెంచుకునేందుకు వీలు కల్పించింది. అలాగే ఒకవేళ రద్దీ విపరీతంగా ఉంటే 200 శాతం పెంచుకునేందుకు అనుమతిచ్చింది. అంతకుముందు ఈ వెలుసుబాటు 150 శాతంగా ఉండేది. ఇక, మూడు కిలోమీటర్ల లోపు ప్రయాణానికి ఎలాంటి అదనపు ఛార్జీలు విధించకూడదన్న షరతు విధించింది. యాప్ ద్వారా రైడ్‌ను అంగీకరించిన తర్వాత సరైన కారణం చెప్పకుండా డ్రైవర్ క్యాన్సిల్ చేస్తే.. ఛార్జీలో 10 శాతం పెనాల్టీ (రూ.100 మించకుండా) పడుతుంది. దానిని డ్రైవర్, అగ్రిగేటర్ ప్లాట్‌ఫామ్ (ఓలా, ఉబర్, ర్యాపిడో వంటి సంస్థలు) చెరి సమానంగా చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ, సరైన కారణం చెప్పకుండా ప్రయాణికులు రైడ్ క్యాన్సిల్ చేసినా ఇదే పెనాల్టీ వర్తిస్తుంది. అలాగే కేంద్రం డ్రైవర్ల సంక్షేమంపై ప్రధానంగా దృష్టిసారించింది. ఈ అగ్రిగేటర్ ప్లాట్‌ఫామ్‌లతో అనుబంధంగా ఉన్న ప్రతి డ్రైవర్‌కు కనీసం రూ.5లక్షల ఆరోగ్య బీమా, రూ.10 లక్షల మేర టర్మ్ ఇన్సూరెన్స్ కవరేజ్‌ను ఆ క్యాబ్ సంస్థలు తప్పనిసరిగా అందించాలని పేర్కొంది. అలాగే ఈ వేదికల ద్వారా ప్యాసింజర్ రైడ్స్ కోసం ప్రైవేట్ మోటార్ సైకిళ్లను ఉపయోగించడానికి అనుమతించింది. ఇటీవల కర్ణాటక వ్యాప్తంగా బైక్ ట్యాక్సీలు నిలిచిపోయిన సంగతి తెలిసిందే. మోటార్ వెహికల్ చట్టంలో బైక్ ట్యాక్సీల ప్రస్తావన లేకపోవడంతో ఈ సేవలను నిలిపివేయాలంటూ కర్ణాటక హైకోర్టు సింగిల్ బెంచ్ గతంలో ఉత్తర్వులు జారీ చేసింది. జూన్ 15 వరకు గడువు ఇచ్చింది. ఈ అంశంపై క్యాబ్ సర్వీసు సంస్థలు సవాలు చేయగా.. డివిజన్ బెంచ్ కూడా సింగిల్ బెంచ్ ఆదేశాలను సమర్థించింది. దాంతో వాటి సేవలు నిలిచిపోయాయి. బైక్ ట్యాక్సీలపై నిషేధం వల్ల గిగ్‌వర్కర్ల జీవితాలు రోడ్డునపడతాయంటూ తీవ్ర ఆందోళన వ్యక్తమైంది. ఈ నేపథ్యంలోనే ప్రైవేట్ మోటార్ సైకిళ్లను ఉపయోగించడానికి కేంద్రం అనుమతి ఇచ్చింది. ఈ కొత్త నిబంధనల ప్రకారం.. ఆటోలు, బైక్ ట్యాక్సీలు, సహా ఇతర వాహనాలకు బేస్ ఛార్జీలను నిర్ణయించే

అధికారాన్ని కేంద్రం రాష్ట్రాలకు అందించింది. ఒకవేళ రాష్ట్రాలు బేస్ ఛార్జీలను అధికారికంగా నోటిఫై చేయకపోతే.. ఆ ధరలను ప్రకటించే బాధ్యత అగ్రిగేటర్లదేనని వెల్లడించింది. అలాగే ఆ వివరాలను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు అందించాలని చెప్పింది.ఇక డ్రైవర్ పికప్‌పాయింట్‌కు చేరుకోవడానికి ప్రయాణించే దూరం అంటే డెడ్ మైలేజ్‌కు ఛార్జీ విధించకూడదని మార్గదర్శకాల్లో పేర్కొంది. అయితే పికప్ పాయింట్ మూడు కిలోమీటర్ల కంటే తక్కువ దూరం ఉన్నప్పుడే ఈ మినహాయింపు వర్తిస్తుంది. అలాగే ప్రయాణికుల భద్రతను నిర్ధరించేందుకు ఈ క్యాబ్ సంస్థల కింద సేవలు అందించే వాహనాలకు వెహికిల్ లొకేషన్, ట్రాకింగ్ పరికరాలు అమర్చడాన్ని తప్పనిసరి చేసింది. ఈ డేటా ఫీడ్.. ఆ సంస్థలతో పాటు, ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లకు అందుబాటులో ఉండాలి. దాంతో అత్యవసర పరిస్థితుల్లో సత్వర స్పందనకు వీలు కలుగుతుందని పేర్కొంది.

స్వచ్ఛ మున్సిపల్‌గా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలి

.సుల్తానాబాద్, జులై 02 (నినాదం న్యూస్): స్వచ్ఛమున్సిపల్ గా తీర్చిదిద్దేందుకు ప్రజల సహ కరించాలి అని మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం సు ల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని 2,13,14 వా ర్డుల్లో కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశాల మేర కు ఒక మార్పు అ భివృద్ధికి మలుపు స్వచ్ఛతపై తొలి అడుగు అనే నినాదంతో 100రోజుల ప్రణాళిక లో భాగంగా సా నిటేషన్, మిషన్ భగీరథ ట్యాంకును ఆయన పరి శీలించారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ, స్వ చ్ఛత పై తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్ర జలందరూ కాలనీ లను పరిశుభ్రంగా చూసుకుం టే ఎలాంటి రుగ్మతలు దరి చేరవని తద్వారా ప్ర జలు ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. నిత్యం కాలనీ లకు వచ్చే మున్సిపల్ చెత్త సేకరణ వాహ నాలకు విధిగా తడి, పొడి చెత్తను అందించాలని రోడ్లపై మురుగు కాలువలలో వేయ వద్దని తెలిపా రు. అలాగే వర్షాకాలం దృశ్య డెంగ్యూ

మలేరియా వంటి రోగాలు ప్రబలకుండా చర్యలు తీసుకోవాల ని కోరారు. అనంతరం మున్సిపల్ కార్మిక సిబ్బంది చేస్తున్న శానిటేషన్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమం లో శానిటేషన్ ఇన్స్పెక్టర్ నాగరాజు, శ్రావణ్ కుమార్,రాజ్ కుమార్, సతీష్ కుమార్ తో పాటు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

- అదనపు కలెక్టర్ దీపక్ తివారి

.ఆసిఫాబాద్ ,జులై 2(నినాదం న్యూస్): ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన నిరుపేదలకు అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి తెలిపారు. జిల్లాలోని కెరమెరి మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాల యాన్ని సందర్శించి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ స్థితిగతుల వివరాలను తెలుసు కున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మండలంలో సమస్యా త్మక ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీ లించి తగ్గు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇంటిని నిర్మించుకునే విధంగా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని, బేస్మెంట్ స్థాయి వరకు పూర్తయిన నిర్మాణాలకు సంబంధించి బిల్లులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల న సందర్శించి కళాశాలలో కల్పిస్తున్న మౌలిక వసతులు,

త్రాగునీరు, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించాలని, ప్రయోగశాల లు పరికరాల సహాయంతో ఆచరణాత్మక పద్ధతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్యాబోధన చేయాలని సూచించారు. మండలంలోని హట్టి గ్రామంలోని ఆశ్రమ పాఠశాలలో వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించి మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించడం బాధ్యతగా తీసుకోవాలని, మొక్కలు నాటేందుకు శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాలను సాధించే విధంగా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. మండలంలోని ఝరిలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు సంబంధించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం మెనూ, వంట సామాగ్రి లను పరిశీలించారు. నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. తరగతి గదిలో విద్యార్థులకు విద్యాబోధన చేశారు. మండలంలోని రింగన్ ఘాట్, కొఠారి గ్రామపంచాయతీలలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వర్షాకాలం ప్రారంభం కాకముందే పనులు పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు సత్కారం

- హాజరైన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

.మంథని జూలై 2 (నినాదం న్యూస్): మంథనిలో మోడల్ గ్రంథాలయ భవన నిర్మాణం జరిగే వరకు గ్రంథాలయంలో తాత్కాలిక వసతులు కల్పించేందుకు ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు పరిశీలనకు వచ్చిన జిల్లా

గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ ను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ బుధవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అంతటి అన్నయ్య గౌడ్ గ్రంథాలయంలో షెడ్ నిర్మాణం, బోర్వెల్ ఏర్పాటు, టాయిలెట్లు నిర్మించేందుకు పరిశీలన జరిపారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, టీజీఈఆర్సీ మెంబర్ శశిభూషన్ కాచే, ఆర్టీఐ మెంబర్ మంథని సురేష్, ఏఎంసి మాజీ చైర్మన్ అజీమ్ ఖాన్, మండల కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ బూడిద శంకర్, యూత్ మండల అధ్యక్షుడు సాధుల శ్రీకాంత్, సోషల్ మీడియా జిల్లా ఇంచార్జ్ ఆరెల్లి కిరణ్ గౌడ్, నాయకులు కుడుదుల వెంకన్న, డిగంబర్, మారుతి పాల్గొన్నారు.

ఉద్యోగ జీవితంలో బదిలీలు సర్వసాధారణం

.మంథని జూలై 2 (నినాదం న్యూస్): ఉద్యోగ జీవితంలో బదిలీలు సర్వసాధారణమని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ మంథని బ్రాంచ్ లో డెవలప్ మెంట్ ఎగ్జిక్యూటివ్ గా విధులు నిర్వహిస్తున్న దిలీప్ కుమార్ బేగంపేట బ్రాంచ్ కు బదిలీపై వెళు తున్న సందర్భంగా బుధవారం సాయంత్రం సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మేనేజర్ ఉదయశ్రీ, సంఘ పాలకవర్గ సభ్యులు, బ్యాంకు, సంఘ ఉద్యోగులు శాలువాతో ఘనంగా సత్కరించారు. సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మేనేజర్ ఉదయశ్రీ మాట్లాడుతూ

దిలీప్ గత నాలుగేళ్లలో బ్యాంకు ఖాతాదారులకు, సంఘ సభ్యులకు ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. దిలీప్ కుమార్ సంఘ సభ్యులకు, రైతులకు రుణాల బట్వాడాలో తక్షణం స్పందించి త్వరిత గతిన రుణాలు ఇచ్చేవారని అతని సేవలను గుర్తు చేశారు. ఉద్యోగ జీవితంలో ఎక్కడ పనిచేసినా ఆ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. దిలీప్ కుమార్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్ కొత్త శ్రీనివాస్,బ్యాంక్ డిఈ శ్రీనివాస్, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్లు పోతరాజు సతీష్ కుమార్, వసంత, బ్యాంక్, సహకార సంఘ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పౌష్టికాహారం అందించడమే లక్ష్యం

-ప్రిన్సిపల్ గోల్డి బల్బీర్ కౌర్

.సుల్తానాబాద్, జులై 02(నినాదం న్యూస్): ప్రతి యొక్క విద్యార్థిని విద్యార్థులకు పౌష్టిక ఆ హారం అందించేందుకు ప్రభుత్వ సహకారంతో పటిష్ట చర్యలు చేపడు తున్నట్లు పాఠశాల ప్రిన్సి పల్ గోల్డి బల్బీర్ కౌర్ అన్నారు. బుధవారం మోడల్ స్కూల్ పాఠశాల ఆవరణలో దాతల సహకారంతో పాటు తాను స్వయంగా కొంత డ బ్బులు వెచ్చించి నిర్మించిన వంటగదిని ప్రారం భించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించ చేందుకు నూతనంగా పాఠశాలలో ఆవరణలో వంటగదిని దాతల సహకారంతో నిర్మించుకోవడం జరిగిందని అన్నారు. వంటగది నిర్మాణానికి సహా య సహకారాలు అందించిన ప్రతి ఒక్కదాతకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందంతోపాటు విద్యార్థి ని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల పై కేజ్ వీల్స్‌తో ట్రాక్టర్లు తిప్పితే కఠిన చర్యలు

.సుల్తానాబాద్, జులై 02(నినాదం న్యూస్): రోడ్లపై కేజీ వీల్స్ ట్రాక్టర్లను తిప్పినట్టయితే కఠిన తప్పవని సుల్తానాబాద్ తాసిల్దార్ బషీరుద్దీన్ అ న్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రోడ్ల పై తి రిగే కేజీ వీల్స్ ట్రాక్టర్ వాడకం నిషేధం పై ఎం.పి. డి.ఓ దివ్య దర్శన్ రావుతో కలిసి సంబంధిత అధి కారులు, కేజ్ వీల్స్ ట్రాక్టర్ ఓనర్స్ తో సమావేశం నిర్వహించారు. తహసిల్దార్ బషీరుద్దీన్ మాట్లా డుతూ ఎవరు కూడా కేజ్ వీల్స్ తో ట్రాక్టర్ల ను రో డ్లపై నడపరాదనీ సూచించారు.కేజ్ వీల్స్ ట్రాక్టర్ల తో రోడ్డు పై నడపడం వల్ల రోడ్లు శాశ్వతంగా పాడ వుతున్నాయని, గుంతలు అధికంగా ఏర్పడటం

వల్ల ప్రమాదాలు సైతం జరుగుతున్నాయని, అం దు వలన రోడ్ల పై కేజీ వీల్స్ వాడకాన్ని పూర్తి స్థా యిలో నిషేధించడం జరిగిందని తెలిపారు. ఈ విషయం లో కేజ్ వీల్స్ యజమానులందరికీ సం బంధిత గ్రామ కార్యదర్శుల ద్వారా నోటీస్ కూడా జారీ చేయడం జరుగుతుంది అన్నారు. గ్రామ రో డ్ల పై కేజీ వీల్స్ ట్రాక్టర్ వాడుతూ దొరికితే మొద టిసారి 5000 రూపాయలు, రెండవసారి 10,000 రూపాయలు జరిమానా విధించడం జరుగుతుం దని, మూడవసారి దొరికిన వారికి 20 వేల రూపా యల జరిమానా విధించడంతో పాటు సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేయడం జరు గుతుందన్నారు. ఈ సమావేశం లో సుల్తానాబాద్ ఎంపీడీవో దివ్యదర్శనం రావు, ఏ ఎస్ఐ కరుణా కర్, పలువురు అధికారులు పాల్గొన్నా రు.

మహిళలకు అండగా షీ టీం

.మంచిర్యాల ప్రతినిధి, జులై 2(నినాదం న్యూస్): మహిళలకు అండగా షీ టీం లు పనిచేస్తున్నాయని జిల్లా ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ నరేష్ పేర్కొన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లా షి టీమ్ మంచిర్యాల జిల్లలోని నస్పూర్ నందు గల సింగరేణి పాలిటెక్నిక్ కళాశాల నందు విద్యార్థులకు డ్రగ్స్, షి టీమ్ మీద అవగాహన కార్యక్రమం నిర్వహించిండం జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..డ్రగ్స్ వలన కలిగే అనర్థాలు, జిల్లాలో ఉన్న షీ టీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, మానవ అక్రమ రవాణా,ఫోక్సో చట్టాల గురించి, బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఈవ్ టీజింగ్, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ క్రైమ్స్ మరియు సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 గురించి, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజ రుగ్మతల గురించి సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి ,మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి అవగాహన కల్పించారు.ఎవరైనా డ్రగ్స్ సేవించిన, మహిళలను వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా రామగుండం షీ టీమ్ నెంబర్ 6303923700 కు ఫిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమం లో మంచిర్యాల జిల్లా షి టీమ్ ఎస్ ఐ హైమ, ఉషారాణి, కానిస్టేబుల్స్ జ్యోతి, శ్రీలత,భరోసా సెంటర్ కో ఆర్డినటర్ విజయ, భరోసా సిబ్బంది, జిల్లా న్యాయ సేవ సమితి సభ్యులు, కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీ పార్టీకి పోతరవేని క్రాంతికుమార్ రాజీనామా

.మంథని టౌన్ జూలై 02 (నినాదం న్యూస్) : భారతీయ జనతా పార్టీ సభ్యత్వానికి, పెద్దపల్లి జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి పదవికి, మంథని మండల ఇన్చార్జి పదవికి బుధవారం రాజీనామా చేసినట్లు మంథని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు పోతర వేని క్రాంతికుమార్ తెలిపారు. తన రాజీనామా పత్రాన్ని పెద్దపల్లి జిల్లా బీజేపీ అధ్యక్షుడు సంజీవరెడ్డికి సమర్పించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా క్రాంతికుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక భూమిక పోషించిన తెలంగాణ ఉద్యమ కారుడు, పార్టీలకు అతీతంగా అందరి మన్నలను పొందిన ప్రజానాయకుడు మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ని భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షు లుగా నియమించక పోవడం శోచనీయం అని అన్నారు. అన్ని వర్గాల మద్దతున్న రాజకీయ నాయకుడు ఈటెలరాజేందర్ అని ఆయన కు రాష్ట్ర అధ్యక్ష పదవి ఇస్తే తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందనే నమ్మకం ఉండేది.కానీ నిరంతర ప్రజా సేవకుడైన ఈటెల రాజేందర్ కు రాష్ట్ర అధ్యక్ష పదవి ఇవ్వక పోవడం తో మనస్తాపానికి గురైన నేను భారతీయ జనతా పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి,పార్టీ పదవులకు రాజీనామా చేస్తున్నానని అన్నారు.బీజేపీ పార్టీలో ఎన్నో బాధ్యతలు అప్పగించిన పెద్దపల్లి మాజీ జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డికి,మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి కి,నాకు అన్ని విధాలుగా సహకరించిన బీజేపీ కార్యకర్తలకు, నాయకులకు ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.

ఘనంగా వంద అడుగుల జాతీయ పతాక వార్షికోత్సవ వేడుకలు

.కోదాడ, జూలై 2(నినాదం న్యూస్): కోదాడలో 100 అడు గుల జాతీయ జెండా ఏ ర్పాటు చేయడం అభినం దనీయమని ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ జాతీ య అధ్యక్షుడు జే. ఎస్. సెంగార్, రాష్ట్ర అధ్య క్షుడు ఉజ్జిని రవీందర్, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గుండా మధుసూదన్ రావు అన్నారు. కోదాడ పట్టణంలో 100 అడుగుల జాతీయ జెండా ఏర్పాటు చేసి ఏడాది పూర్తయిన సందర్భంగా బుధవారం నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ సైనికులతో ఏర్పడిన మొట్టమొదటి జాతీయ జెండా రాష్ట్రంలో ఇదేనని వారు తెలిపారు. దేశభక్తి పెంపొందించేలా జాతీయ జెండా ఏర్పాటుకు కోదాడ వాసులు ఆర్థిక సాయం చేయడం వారి దేశభక్తికి నిదర్శనం అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రం నుంచి ఎన్ సీ సీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని దేశభక్తి నృత్యాలతో కవాతులు చేస్తూ అలరించారు. అంతకు ముందు కార్గిల్ యుద్ధ వీరుడు గోపయ్య వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలు వేసి నివాళి అర్పించారు. ర్యాలీ నిర్వహించారు.

మృతదేహం లభ్యం

-హత్యగా అనుమానిస్తున్న పోలీసులు.. !?

.కోదాడ (నడిగూడెం),జూలై 2(నినాదం న్యూస్): అనుమానాస్పద స్థితిలో గుర్తు తెలియని వ్యక్తి (30) మృతదేహం లభ్యమైన ఘటన బుధవారం మండలంలోని కాగిత రామచం ద్రాపురం శివారులో చోటు చేసుకుంది. సూర్యాపేట -ఖమ్మం జిల్లా సరిహద్దు ప్రాంతమైన కేఆర్సీపురం శివారులోని అచ్చమ్మ మడుగు (కుంట) లో కుళ్లిన స్థితిలో వ్యక్తి మృతదేహం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. స్థానిక ఎస్సై జి అజయ్ కుమార్ తన సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకుని నీటి కుంటలో వున్న మృతదేహాన్ని పరిశీలించారు. గ్రామస్థుల సాయంతో మృతదేహాన్ని బయటకు తీయించగా తల నుంచి నడుము భాగం వరకు ప్లాస్టిక్ బస్తాలో కుక్కి తాడుతో కట్టేసినట్లు గుర్తించారు. అనంతరం ఘటనా స్థలానికి చేరుకున్న మునగాల సీఐ రామకృష్ణారెడ్డి ప్లాస్టిక్ బస్తాలో కుక్కిన మృతదేహాన్ని తొలగింపజేసి చూడగా మృతుని మెడ, చేతులకు తాడుతో కట్టి ఉండటంతో గుర్తుతెలియని కొందరు దుండగులు వ్యక్తిని హత్య చేసి పడేసినట్లు అనుమానిస్తున్నారు. మృతుడి శరీరంపై గులాబీ రంగు చొక్కా, బ్లాక్ పాయింట్, కుడి చేతికి స్టీల్ కడెం ఉన్నాయి. మృతుని జేబులో బీడీల ప్యాకెట్, అగ్గిపెట్టె, రెండు చిన్న చాకులను గుర్తిం చారు. పై ఆధారాలున్న వ్యక్తి ఆచూకి తెలిసినట్లైతే 87126860 11నంబరుకు సమాచారం అందించాలని పోలీసులు కోరారు. సంఘటన స్థలాన్ని కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించి అనుమాస్పద మృతి కింద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మోతేలో దారుణం... తండ్రిని చంపిన కొడుకు

- హత్యకు భూ తగాదాలే కారణం
- ఘటనతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ మండలం

కోదాడ(మోతె), జూలై 2(నినాదం న్యూస్): .కన్న తండ్రిని కసాయిగా మారి కొడుకే గొడ్డలితో నరికి చంపిన ఘటన సూర్యాపేట జిల్లా మోతే మండలంలో బుధవారం చోటుచే సుకుంది. ఈ ఘటనతో మండలం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. గ్రామస్తులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం...మోతె మండల పరిధిలోని నాగయ్యగూడెం గ్రామానికి చెందిన నిమ్మర బోయిన వెంకన్న (58)కు ఇద్దరు కుమారులు, ఒక కూతురు. వెంకన్నకు నాలుగు ఎకరాల భూమి ఉంది. ఒక ఎకరం బిడ్డకు పసుపు కుంకుమ కింద ఇవ్వగా మరో మూడు ఎకరాలుంది. భూమిని ఇద్దరు కొడుకులకు పట్టా చేయాలని పలుమార్లు తండ్రి ని అడుగగా మేము బతికున్న కాలం వరకు ఎవరి పేరు మీద చేయమని చెప్పడంతో పలుమారు ఘర్షణ జరిగింది. ఈ విష యమై పలుమార్లు పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు కూడా చేసినట్లు తెలిసింది.ఈ విషయంలో మళ్లీ పెద్ద కొడుకు గంగయ్య , తండ్రితో ఘర్షణకు దిగినట్లు తెలిసింది. ఈ క్రమంలో గంగయ్య తండ్రిని గొడ్డలితో తలపై కొట్టగా తీవ్ర గాయాలైనాయి. కొన ఊపిరితో ఉన్న వెంకన్నను సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స అందిస్తుండగా ఆసుపత్రి లోనే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జన్మదిన వేడుకలు

.చెన్నూర్ జూలై 2 (నినాదం న్యూస్) : చెన్నూరు పట్టణంలోని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జన్మదిన సందర్భంగా పట్టణం లోని కొత్త బస్టాండ్ లో ఇర్ఫాన్ మంది హౌస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పట్టణ యూత్ సోదరులు కాంగ్రెస్ నాయకులు వ్యాపార వేతలు తదితరులు పాల్గొన్నారు...

ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

.ఆసిఫాబాద్ ,జూలై 2 (నినాదం న్యూస్) : రైతులకు ఎరువులు, విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లాలోని వాంకిడి మండల కేంద్రంలో గల రాయల్ ట్రేడర్ ఫర్టిలైజర్ దుకాణాన్ని ఆకస్మికంగా సందర్శించి స్టాకు రిజిస్టర్, నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతుల వ్యవసాయ సాగుకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దుకాణంలో ధరల పట్టిక, స్టాకు నిలువల పట్టికను షాపు ముందు ప్రదర్శించాలని తెలిపారు. యూరియా, డి. ఎ. పి., ఇతర మందులను అధిక ధరలకు విక్రయించినట్లుగా, ఇతర మార్గాల ద్వారా తరలించినట్లుగా, యూరియా కృత్రిమ కొరతను సృష్టించినట్లుగా ఫిర్యాదులు అందినట్లయితే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు మండలంలోని ప్రతి ఫర్టిలైజర్ దుకాణాన్ని తనిఖీలు చేయాలని, స్టాకు నిల్వల వివరాలను ప్రతి రోజు సమర్పించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా

చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన వన మహోత్సవం- 2025 కార్యక్రమంలో భాగంగా అధికారులు, విద్యా ర్థులతో కలిసి మొక్కలు నాటారు. ఆయా శాఖల అధికారులు వారికి కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని, మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. వర్షాలు విస్తారం గా కురుస్తున్నందున మొక్కలు నాటేందుకు అనువైన వాతావరణం ఉందని, పెద్ద ఎత్తున మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని తెలిపారు. పండ్లు, మునగ వంటి మొక్కలకు నాటాలని తెలిపారు.తహసిల్దార్ కవిత, వ్యవసాయ శాఖ అధికారి, కళాశాల లాస్ట్ ప్రిన్సిపాల్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సంగీత నృత్య పాఠశాల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

.మంథని జూలై 2 (నినాదం న్యూస్): స్థానిక ప్రభుత్వ సంగీత నృత్య పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శారద బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాఠశాలలో కర్ణాటక గాత్రం, కూచిపూడి నృత్యం, పేరిణి నృత్యం, మృదంగం, వీణ, వయోలిన్ కోర్సులలో ప్రవేశం కొరకు ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకోగలరని ఆమె తెలిపారు. ప్రవేశాలకు దరఖాస్తు చేసుకునే విద్యార్థులు ఈనెల 31 లోపు దరఖాస్తు చేసుకోగలరని ఆమె ఈ సందర్భంగా వారికి సూచించారు.

రోడ్ రోలర్‌తో మద్యం సీసాలు ధ్వంసం

.కాగజ్ నగర్ డివిజన్ నినాదం : కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతల మానేపల్లి మండలం పోలీస్ స్టేషన్ లోని ఎమ్మెల్సీ ఎన్ని కల సమయంలో పట్టుబడ్డ మద్యాన్ని బుధవారం రోజున మద్యం బాటిళ్లను రోడ్ రోలర్ తో తొక్కించినా కొమురం భీం జిల్లా ఎస్పీ కాంతి లాల్ పాటిల్ జిల్లా ఎక్సైజ్ అధికారి జ్యోతి కిరణ్ ఆధ్వర్యంలో 21 లక్షల 50000, రూపాయల విలువగల మద్యంన్ని రోడ్ రోలర్ తో ధ్వంసం చేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పట్టు బడిన మద్యం అమ్మరాదు చట్టం ప్రకారం ధ్వంసం చేశాం జిల్లా ఎక్సైజ్ అధికారి జ్యోతి కిరణ్ మాట్లాడుతూ పట్టుబడిన మద్యం నిర్ణిత గడువు ముగిసింది జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో మద్యం బాటిల్లను రోడ్డు రోలర్ తో ధ్వంసం చేశామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ డిఎస్పి రామానుజం కౌటాల సిఐ ముత్యం రమేష్ ఎస్సై ఇస్లావత్ నరేష్ ఎక్సైజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు



కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలి

.మంచిర్యాల ప్రతినిధి, జులై 2(నినాదం న్యూస్): కేంద్ర ప్రభుత్వం ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని ఏఐటీ యూసీ అధ్యక్షుడు సీతారామయ్య, టీబీజీకేఎస్ అధ్యక్షు డు రాజిరెడ్డి, సిఐటియు అధ్యక్షుడు రాజారెడ్డి, ఐఎఫ్టియు అధ్యక్షుడు విశ్వనాథం ఐఎన్టియూసీ ప్రధాన కార్యదర్శి రవీందర్ లు పేర్కొన్నారు. బుధవారం శ్రీరాంపూర్ ఉపరితల గనిలో గేట్ మీటింగ్ లో కార్మికులతో మాట్లాడారు.జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతంతో కేంద్రానికి గుణపాఠం చెప్పాలని దేశవ్యా ప్తంగా అన్ని కార్మిక సంఘాల పిలుపులో భాగంగా జరగబోయే దేశవ్యాప్త సమ్మెను సింగరేణి కార్మికులు సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, స్వాతంత్రం పూర్వం నుండి కార్మికులు అనేక పోరాటాలు ప్రాణ త్యాగాల ద్వారా కార్మికుల హక్కులకై సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్ లుగా విభజించి కార్మికులను కేవలం పని యంత్రాలుగా మార్చి కట్టు బానిసలుగా చేసే ప్రయత్నాలను కేంద్ర ప్రభుత్వం చేస్తుందని 8 గంటల పని దినాలను 12 గంటల పని దినంగా మార్చడానికి, దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి ప్రైవేట్ పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉండే విధంగా దేశంలోని చట్టాలను మార్చాలని ప్రయత్నాలు చేస్తుందన్నారు. ఈ చట్టాల ద్వారా

జాతీయ సంపద అయిన బొగ్గు గనులను కూడా ప్రైవేటీకరణ చేయడానికి, బ్యాంకింగ్, ఎల్ఐసి, రవాణా, తదితర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసేలా ఈ చట్టాలు ఉన్నా యన్నారు. భవిష్యత్తులో కార్మికుల మనుగడ కొనసాగాలంటే, కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకు వస్తున్న 4 లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని కార్మిక వర్గమంతా కేంద్ర ప్రభుత్వం అలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో సింగరేణి కార్మి క వర్గమంతా స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొని సమ్మెను విజ యవంతం చేయలన్నారు. ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యద ర్శి కందికట్ల వీరభద్రయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్ కె బాజీ సైదా, ఉపాధ్యక్షులు జట్టి శంకర్రావు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ జగన్నాథ్ స్వామివారి రథయాత్ర

.చింతపల్లి, జూలై 2(నినాదం న్యూస్) : మం డల కేంద్రంలో శ్రీ జగన్నాథ్ స్వామి వారి రథయా త్రను బుధవారం అత్యంత వైభవంగా నిర్వహిం చారు. మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయి ఆలయ కమిటీ మంచికంటి ధనంజయ్య పర్యవేక్షణలో హైదరాబాదులోని కూకట్పల్లి ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో మండల కేంద్రం లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయ ప్రాం గణంలో శ్రీ కృష్ణ భగవానుడు శ్రీ బలరాముడు శ్రీ సుభద్ర దేవిలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనం తరం మహిళల కోలాటం, పురుషుల నృత్యా లు, హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే అంటూ భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో భజనలు చేస్తూ రథాన్ని లాగారు.

గురువారం, తెలంగాణ
03 జులై 2025
www.ninadam.co.in

నల్గొండ జిల్లా అభివృద్ధికి కృషి చేస్తా..

• జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్

నల్లగొండ ప్రతినిధి, జూన్ 2 (నినాదం న్యూస్): నల్గొండ జిల్లా మంత్రులు, ఎంపీలు ,ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో నల్గొండ జిల్లాను ముందుకు తీసుకు వెళ్లేందుకు తనవంతు కృషి చేస్తానని జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ తెలిపారు. బుధవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఉదయాదిత్య భవన్ లో నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడుతూ అధికారులు క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. వ్యవసాయ సమీక్ష సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్ని రకాలుగా అండగా ఉంటుందని, ప్రతిరోజు రైతులకు సంబంధించిన అంశాలపై మండల స్థాయి అధికారులతో జిల్లా అధికారి పర్యవేక్షణ చేయాలన్నారు. రైతు భరోసా, రైతు బీమా, ఎరువులు, విత్తనాల విషయంలో ప్రత్యేక దృష్టి నిలపాలని చెప్పారు. గత ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేసిందని, అలాకాకుండా తమ ప్రభుత్వం రైతులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి రైతు భరోసా వంటి ప్రతిష్టాత్మక పథకాలను అమలు చేస్తున్నదని అన్నారు. జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టులన్నింటిని పూర్తిచేసేందుకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని, ఇరిగేషన్ ప్రాజెక్టులు, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు సంబంధించి విద్యుత్ శాఖ అధికారులు శాసనసభ్యుల విజ్ఞప్తుల మేరకు సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు.

అనంతరం రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 14న రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా తుంగతుర్తి నియోజకవర్గం, తిరుమలగిరిలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అప్పటివరకు రేషన్ కార్డుల కై వచ్చిన దరఖాస్తులన్నింటిని ఈనెల 13 లోగా పరిశీలించి అర్హులైన వారందరినీ ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు గొప్ప చరిత్ర ఉందని,జిల్లా ప్రజాప్రతినిధులు ,అధికారులు అందరూ కలిసి ఒక స్థాయికి తీసుకు వెళ్తామని చెప్పారు. ప్రాజక్టు లన్నింటిని పూర్తి చేసేందుకు కృషి చేస్తామని, ప్రాజెక్టుల భూసేకరణ పై శాసనసభ్యులు ప్రత్యేక దృష్టి నిలపాలని కోరారు. ఎస్ఎల్బీసీ పనుల పునః ప్రారంభానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తున్నామని, భారత సైన్యం లో పనిచేసిన అధికారులను డిప్యూటేషన్ పై తీసుకొని ఎలక్ట్రో మాగ్నెటిక్ లీడర్ సర్వే నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. డిండి, హెచ్ ఎల్ సి లైనింగ్ , నెల్లికల్ లిఫ్ట్ ఇరిగేషన్ బునియాధిగాని కాలువ, పిల్లాయిపల్లి కాలువ, ధర్మారెడ్డి కాలువలను పూర్తి చేస్తామని అయితే వీటి భూసేకరణను పూర్తి చేసే విషయంపై శాసనసభ్యులు దృష్టి నిలపాలని కోరారు. రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఆర్ అండ్ బి ద్వారా నల్గొండ జిల్లాకు ఎక్కువ నిధులు తేవడం జరిగిందని, భవిష్యత్తులో మరిన్ని నిధులు ఇచ్చేందుకు కృషి చేస్తానని 45 కోట్లతో సంగెం బ్రిడ్జికి మంజూరు ఇవ్వడం జరిగిందని, నల్గొండ -మల్లేపల్లి - దేవరకొండ రహదారులను హామ్ రోడ్ కింద మంజూరు చేశామని, రాష్ట్రవ్యాప్తంగా 1200 కోట్ల రూపాయలతో అన్ని మండల కేంద్రాల నుండి జిల్లా కేంద్రాలకు హాం పథకం కింద డబుల్ రోడ్ల నిర్మాణానికి మంజూరు చేయడం జరిగిందని, పంచాయతీరాజ్ రోడ్లను సైతం హామ్ కింద కు తీసుకొస్తున్నట్లు తెలిపారు. నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి,ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ కాలేశ్వరం 15వ ప్యాకేజీ 8 కిలోమీటర్ల కాలువ తవ్వితే 20 చెరువులకు నీరు వస్తుందని, అందువల్ల కొత్త డి పి ఆర్ కు అనుమతి ఇవ్వాలని కోరారు. బస్వాపూర్ పునరావస కేంద్రానికి నిధులు ఇవ్వాలని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కోరగా, నిధులు విడుదల చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు .సమావేశం ప్రారంభమైన వెంటనే నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, నీటిపారుదల ,విద్య, వ్యవసాయం, వైద్యం ,ఆరోగ్యం, భూభారతి, మహిళా శక్తి, సంక్షేమం తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమావేశానికి వివరించారు. ఉమ్మడి జిల్లా వ్యవసాయ అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వారి శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ,రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ,మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ,నల్గొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాల అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు, తదితరులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

నిరుపేదలకు మొదటి విడతలో

ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

• రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి తుమ్మల

ఖమ్మం, జూలై 02(నినాదం): నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. బుధవారం రఘునాధపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో పర్యటించి ఎస్సీ కాలని నందు 80 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు, 4 కోట్ల 95 లక్షలతో చిమ్మపూడి నుండి పండితాపురం సంత వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, కోటి 50 లక్షలతో చిమ్మపూడి నుండి మంచుకొండ వరకు నిర్మించనున్న రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ గ్రామంలో గుడిసెల్లో ఉండే నిరుపేదలను మొదటి విడత క్రింద ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు పౌష్టికాహారం అందించాలని, ఎదుగుదలను నిరంతరం మానిటరింగ్ చేయాలని, పెండింగ్ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. దశల వారీగా ఊరిలో పూరి గుడిసే లేకుండా అర్హులందరికీ ఇండ్లు అందించాలని, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందాలని అన్నారు. 12 వేల కోట్ల రూపాయలతో సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, 25 వేల కోట్లతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, 9 వేల కోట్ల రైతు భరోసా, 33 కోట్లతో చేనేత రుణమాఫీ చేశామని అన్నారు. చిమ్మపూడి గ్రామానికి రోడ్డు లేదని, ప్రస్తుతం అటువంటి మౌళిక వసతుల కల్పన పనులు పూర్తి చేశానని అన్నారు. ప్రజల పిల్లలు చదువుకునేందుకు రఘునాధపాలెం మండలంలో స్వామి నారాయణ స్కూల్, సమీకృత గురుకుల పాఠశాలలు ఏర్పాటు అవుతున్నాయని, విద్య ద్వారానే పేదరికం దూరం అవుతుందని, పిల్లలకు తప్పనిసరిగా చదువు చెప్పించాలని అన్నారు. బుగ్గ వాగు ప్రాజెక్టు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించేలా కార్యాచరణ చేపట్టామని అన్నారు. గ్రామాలు పచ్చగా, పరిశుభ్రంగా ఉండాలని, అందరూ సంతోషంగా, ఆనందంగా వుండాలని మంత్రి అన్నారు. సమస్యలు ఒక్కొక్కటిగా అన్నిటినీ పూర్తి చేస్తామన్నారు. పేదలకు, రైతులకు, భవిష్యత్తులో పిల్లలకు ఏం కావాలి ఆలోచించుకొని మంచి కార్యక్రమాలు చేపట్టి, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలన్నారు. కుల, మత, రాజకీయలకతీతంగా అందరూ సామరస్యంగా వుండాలన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, జెడ్పి సిఈఓ దీక్షా రైనా, ఆర్డీఓ నరసింహా రావు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఇఇ పవార్, రఘునాధపాలెం మండల తహసీల్దార్ శ్వేత, ఎంపిడివో అశోక్ కుమార్, మాజీ ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ కిషోర్, దీప్లా నాయక్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అల్లుకున్న తీగలు.. పొంచిఉన్న ప్రమాదం

మల్లాపూర్, జూలై 02 (నినాదం న్యూస్) : వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాల బారిన అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేసే అధికారుల పనితీరు ఈ చిత్రం చూస్తే తెలుస్తుంది. మల్లాపూర్ మండలం వాల్గొండ గ్రామంలోని అతి పురాతనమైన దేవస్థానం సమీపంలో గల విద్యుత్ తీగలు ఉన్న స్తంభానికి కొమ్మలు అల్లుకొని పొదలు మాదిరిగా ఏర్పడటంతో ప్రమాదకరంగా మారింది. వర్షాలు కురుస్తుండటంతో వర్షపు నీరు ప్రవాహానికి ప్రమాదం జరిగే అవకాశం ఉందని ప్రజలు, దేవాలయానికి వచ్చే భక్తులు వాపోతున్నారు. పొదలు అల్లుకోవడంతో పాములు స్థావరం ఏర్పాటు చేసుకొని ప్రమాదం జరిగితే ఇలా అటుగా వెళ్లే ప్రజలందరి మదిలో అనేక భయాందోళనలు కలుగుతున్నాయి.

మరి విద్యుత్ శాఖ అధికారులకు ఆలోచన రావడం లేదో! లేక ఫిర్యాదు రాలేదు కదా అని నిర్లక్ష్యమో కాని విద్యుత్ స్తంభాలను అల్లుకున్న పొదలను తొలగించడం లేదు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి స్తంభానికి అల్లుకున్న తీగలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

NINADAM CINEMA

వార్-2ను తెలుగులో రిలీజ్ చేయనున్న నాగవంశీ

యంగ్ టైగర్ ఎన్టీఆర్ భారీ యాక్షన్ మూవీ వార్ 2. బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్‌తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నాడుఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్స్, గ్లిమ్స్ సినిమాపై అంచనాలు భారీగా పెంచేశాయి. ఎన్టీఆర్, హృతిక్ మధ్య వచ్చే యాక్షన్ ఎపిసోడ్స్ ఫ్యాన్స్ కు విజువల్ ఫీస్ట్ ఇస్తాయని యూనిట్ కూడా బలంగా నమ్ముతోంది. యష్ రాజ్ ఫిల్మ్ నిర్మిస్తున్న ఈ భారీ చిత్రం ఏడాది ఆగస్టు 14 న ఈ సినిమా వరల్డ్ వైడ్ రిలీజ్ కానుంది. ఈ సినిమా తెలుగు రైట్స్ ను సితార ఎంటర్టయిన్‌మెంట్స్ నాగవంశి సుమారు రూ. 90 కోట్లకు కొనుగులు చేసారు. తెలుగు సినిమా చరిత్రలో ఒక నాన్ తెలుగు సినిమాకు ఈ ధర పలకడం హిస్టరీ. కేవలం ఎన్టీఆర్ నటిస్తుండడంతోనే ఆ రేట్ పలికిందనేది వాస్తవం. అనుగుణంగానే వార్ 2 తెలుగు స్టేట్స్ రిలీజ్ ను అదే స్థాయిలో రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నాడు నాగవంశీ. ఆగస్టు 14న తెల్లవారు జామున షోస్ వేసేలా ఎ÷-లాన్ చేస్తున్నాడట. ఇప్పటికే అందుకు అందుకోసం థియేటర్స్ తో చర్చలు కూడా చేస్తున్నారట. భారీ యాక్షన్ ఎంటె÷-టంల్గ÷నర్ గా వస్తున్న వార్ 2 ను తెలుగు రాష్ట్రాల్లో మొదటి రోజు బిగ్గెస్ట్ నంబర్స్ ఉండబోతున్నాయి. అలాగే తమిళ సుపర్ స్టార్ రజనీకాంత్, లోకేష్ కనకరాజ్ కాంబోలో వస్తున్న పాన్ ఇండియా బి÷-గగెస్ట్ మల్టీస్టారర్ కూలీతో పోటీగా రిలీజ్ అవుతుంది వార్ 2.

విశ్వంభర గ్రాఫిక్స్ హాలీవుడ్‌కు అప్పగింత



తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ నుంచి వస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియన్ మూవీలలో 'విశ్వంభర' ఒకటి. అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంలో త్రిష కథానాయికగా నటిస్తుండగా.. వశిష్ఠ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం వీఎఫ్ఎక్స్ పనుల్లో బిజీగా గడుపుతుంది. సినిమా టీజర్‌పై విపరీతంగా ట్రోల్స్ రావడంతో గ్రాఫిక్స్‌పై మరింత కష్టపడుతున్నారు మేకర్స్. అయితే ఈ సినిమా గ్రాఫిక్స్‌కి సంబంధించి తాజాగా ఒక వార్త వైరల్‌గా మారింది. ఈ సినిమా గ్రాఫిక్స్ పనులను హాలీవుడ్‌కి చెందిన వీఎఫ్ఎక్స్ స్టూడియోకి అప్పగించినట్లు తెలుస్తుంది. ఈ హాలీవుడ్ స్టూడియో విశ్వంభర సినిమాకు సాలిడ్ అవుట్ పుట్‌ని అందించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ పనులు కంప్లీట్ అయిన అనంతరం సినిమా విడుదల తేదీని మేకర్స్ అనౌన్స్ చేయబోతున్నట్లు సమాచారం. మరోవైపు అనిల్ రావిపూడి దర్శకత్వంలో చిరు ఒక సినిమా చేస్తున్నాడు. కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం తెరకెక్కుతుంది. సోషియో ఫాంటసీ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తున్నారు.

నెగెటివ్ ప్రచారానికి చెక్

మంచు విష్ణును ఫాలో అవుతానన్న దిల్ రాజు

నెగెటివ్ ట్రోలింగ్‌ని, ఫేక్ రివ్యూస్‌ని అరికట్టడంలో మంచు విష్ణుని ఫాలో అవుతాం అని ప్రముఖ నిర్మాత దిల్ రాజు అన్నారు.. 'కన్నప్ప' మూవీ విషయంలో ఆయన తీసుకున్న నిర్ణయం చాలా ఉపయోగపడేదని అభినందించాడు. ఇకపై మేము కూడా అదే ఫాలో అవుతామని చెప్పారు. మంచు విష్ణు నటించిన 'కన్నప్ప' జూన్ 27న ప్రేక్షకుల ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమా రిలీజ్‌కి రెండు రోజుల ముందే మంచు విష్ణు ఓ హెచ్చరికను జారీ చేశారు. 'కన్నప్ప' సినిమాని టా÷-గ్గ÷ట్‌గా చేసుకొని కావాలని ఎవరైన నెగెటివ్‌గా పోస్టులు పెట్టిన, వ్యక్తిగత టార్గెట్ చేసిన.. ఉద్దేశ్యపూర్వకంగా విమర్శలు చేస్తూ పరువుకు భంగం కలిగిస్తే కోర్టు ద్వారా చర్యలు తీసుకుంటాం' అని హెచ్చరిస్తూ పబ్లిక్ కాషన్ నోటీస్‌ని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఇది మంచి ఫలితాన్ని ఇచ్చింది. రిలీజ్ తర్వాత ఫేక్ రివ్యూస్, నెగెటివ్ ట్రోలింగ్ పెద్దగా జరగలేదు. ట్వీటర్‌లో సినిమాపై, మంచు ఫ్యామిలీపై నెగెటివ్ పోస్ట్‌లు పెట్టలేదు. సినిమాకు విమర్శల కంటే ప్రశంసలే ఎక్కువగా వచ్చాయి. అయితే ఈ విషయంలో దిల్ రాజు విష్ణు పద్దతికి ఫిదా అయ్యారు..ఆయన నిర్మించిన తాజా చిత్రం 'తమ్ముడు' జులై 4న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఆయన మీడియాతో ముచ్చటిస్తూ.. నెగెటిట్ ట్రోలింగ్‌పై స్పందించారు.. ' 'కన్నప్ప చిత్రబృందం మంచి నిర్ణయం తీసుకుంది. రిలీజ్‌కు ముందే అలా ఒక హెచ్చరిక జారీచేసింది.. దీంతో ఫేక్ రివ్యూస్, నెగెటివ్ ట్రోలింగ్, పైరసీ తగ్గిపోతుంది. అలా అని రివ్యూస్‌ని ఆపడం మా ఉద్దేశం కాదు. రివ్యూస్ రాయండి. కానీ రాసే ముందు ఒక్కసారి ఆలోచించండి. సినిమాపై కావాలని నెగెటివ్‌గా రాస్తే.. ఎక్కువగా నష్టపోయేది నిర్మాత మాత్రమే. హీరోలు, దర్శకులు ఈ సినిమా కాకపోతే మరో సినిమాతో హిట్ కొడతారు. కానీ నిర్మాత అయితే ఆ సినిమాకు డబ్బులు పోగొట్టుకోవాల్సిందే కదా? అది దృష్టిలో పెట్టుకొని జన్యూన్‌గా రివ్యూస్ ఇవ్వండి. దయచేసి హెల్ప్ చేయకపోయినా పర్లేదు ..డ్యామేజ్ మాత్రం చేయద్దు' అని దిల్ రాజు విజ్ఞప్తి చేశాడు.

నటనను వదిలేశానంటూ రూమర్లు

అలాంటిదేమీ లేదన్న నటి కోమలి ప్రసాద్

తెలుగు చిత్రసీమలో తనదైన ముద్ర వేసుకుని నటిగా మంచి గుర్తింపు తెచ్చుకుంది కోమలి ప్రసాద్. ఇటీవల నాని 'హిట్ 3' మూవీలో ముఖ్యపాత్ర పోషించిన ఈ ముద్దుగుమ్మ, త్వరలో 'శశివదనే' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. అయితే ఈ నేపథ్యంలో సోషల్ మీడియా వేదికగా ఆమె గురించి కొన్ని అబద్దపు పుకార్లు చక్కర్లు కొడుతున్నాయి. నటనకు గుడ్ బై చెబుతూ డాక్టర్ వృత్తిలోకి మారిపోయింది అని పుకార్లు వినిపించడంతో, కోమలి తానే స్వయంగా స్పందించారు.. 'అందరికీ నమస్కారం. ఇటీవల నా గురించి డాక్టర్‌గా మారిపోయానని, నటనను పూర్తిగా వదిలేశానని కొన్ని అసత్య వార్తలు ప్రచారంలో ఉన్నాయి. కొందరు ప్రముఖ మీడియా సంస్థలు కూడా దీనిని నిజమైందన్నట్లుగా ప్రచారం చేయడం బాధాకరం. ఇది పూర్తిగా అసత్యం. నిజానికి ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ సినిమాల్లో నా స్థానం సంపాదించుకున్నాను. ఆ శివుని ఆశీస్సులతో నా నటనా ప్రస్థానం కొనసాగుతోంది. ఈ రకమైన రూమర్లు నాలోను, నా శ్రేయోభిలాషుల్లోను అనవసరంగా ఆందోళన కలిగిస్తున్నాయి. ఇలాంటి తప్పుడు వార్తలు వ్యాప్తి చెందకూడదని మనస్ఫూర్తి వేడుకుంటున్నాను. అందుకే ఈ పోస్ట్ ద్వారా నిజాన్ని మీ అందరితో పంచుకోవాలనుకున్నాను. నటన నాకు ఒక్క ఉద్యోగం మాత్రమే కాదు.. అది నా జీవన విధానం. చివరి శ్వాస వరకు నేను నటనతోనే జీవించాలనుకుంటున్నాను. ప్రస్తుతం కొత్త స్క్రిప్ట్‌లను ఎంతో జాగ్రత్తగా ఎంపిక చేసుకుంటున్నాను. త్వరలోనే మీ అందరినీ గర్వపడేలా చేసే కొత్త ప్రాజెక్ట్‌ల వివరాలతో మీ ముందుకు వస్తాను. నా ప్రయాణంలో వెన్నెముకలా నిలిచిన నా శ్రేయోభిలాషులకు, నన్ను నమ్మిన ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక ధన్యవాదాలు' అని కోమలి ప్రసాద్ తేల్చిచెప్పింది.

రామాయణం ఫస్ట్ పార్ట్ షూట్ పూర్తి

నేడు గ్లింప్స్ విడుదల అంటూ ప్రచారం

బాలీవుడ్‌లోని ప్రముఖ దర్శకుల్లో ఒకరైన నితేష్ తివారీ దర్శకత్వంలో రూపొందుతోన్న పాన్-ఇండియా మైథలాజికల్ మూవీ 'రామాయణ' .తొలి భాగం షూటింగ్ పూర్తి చేసుకున్నట్లు సమాచారం. భారీ స్థాయిలో రూపొందుతోన్న ఈ సినిమా దేశవ్యాప్తంగా ఉన్న సినీ అభిమానుల్లో భారీ అంచనాలు పెంచుతుంది. ఇందులో రణబీర్ కపూర్ శ్రీరాముడిగా, సాయి పల్లవి సీతగా కనిపించనుండగా, కన్నడ రాక్‌స్టార్ యష్ రావణుడి పాత్రలో నటిస్తున్నారు. అలాగే కాజల్ అగర్వాల్ మండోదరి పాత్రలో నటించనుందన్న వార్తలు వెలువడుతున్నాయి. తాజాగా షూటింగ్ పూర్తి చేసుకున్న సందర్భంగా సినిమా యూనిట్ కేక్ కట్ చేస్తూ జరుపుకున్న సంబరాలు సోషల్ మీడియాను హీటెక్కిస్తున్నాయి. ఫోటోలు, వీడియోలు ఇంటర్నెట్‌లో వైరల్ అవుతున్నాయి. ఈ చిత్రం రెండు భాగాలుగా తెరకెక్కుతోంది. తొలి భాగాన్ని 2026 దీపావళికి, రెండో

భాగాన్ని 2027 దీపావళికి విడుదల చేయాలని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. షూటింగ్ పూర్తయినందున, సినిమాకు సంబంధించిన గ్లింప్స్ వీడియోను జూలై 3న విడుదల చేయనున్నట్లు సమాచారం. ఈ ఈవెంట్‌కు టీమ్ మొత్తం హాజరుకానున్నారు. బెంగళూర్‌లో జరగనున్న ఈ కార్యక్రమం కోసం తారలంతా అక్కడికి బయల్దేరుతున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. చిత్రంలో లక్ష్మణుడిగా రవి దూబే కనిపించనుండగా, కైకేయిగా లారా దత్తా, శూర్పణఖగా రకుల్ ప్రీత్ సింగ్, హనుమాన్‌గా సన్నీ డియోల్, దశరథుడిగా అరుణ్ గోవిల్ కనిపించి అలరించనున్నారు. ఇక యష్ ఈ చిత్రంలో నటించడమే కాకుండా, సినిమాని నిర్మిస్తున్నారు. ఈ సినిమా తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషలతో పాటు పలు ఇతర భారతీయ భాషల్లో విడుదల కానుంది. భారీ స్థాయిలో నిర్మితమవుతున్న ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి మరిన్ని అప్‌డేట్స్ త్వరలో వెల్లడించనున్నట్టు చిత్ర బృందం తెలిపింది. రామాయణం రూపంలో భారతీయ సినీ చరిత్రలో మరో విజువల్ వండర్ రాబోతుందన్న ఊహలు జోరుగా వినిపిస్తున్నాయి.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741